
ఆంధ్రసచిత్రవార

# పత్రిక



4-11-66

35 పైసలు



తప్పక చూడండి!
గౌరి ప్రొడక్షన్స్ సమర్పించు
భూలోకంలో యమలోకం
దర్శకత్వం: G. విశ్వనాథం
NAVRANG

## ముఖచిత్రం

నవరాత్రులంటే బొమ్మల కొలువు గుర్తుకు వస్తుంది. అదంటే నాకెంతో ఇష్టం. ఈ వారం, ముఖచిత్రం చూడగానే, మా యింట్లో జరిగే బొమ్మల కొలువు యని భ్రాంతి చెందాను. చిత్రకారులు శేషగిరిరావుగారు చిత్రాన్ని చక్కగా చిత్రించి నందుకు వారికి నా అభినందనలు. ఈమధ్య పత్రికలో కూడ అడపాతడపా చిత్రములు ప్రచురిస్తున్నందుకు సంతోషం.

కనకాంబరరాజుగారు భానుమతి గారితో జరిపిన ఇంటర్వ్యూ వ్యాసం చాల బాగుంది.

కె. సాయికుమారి (మద్రాసు)

* * *

దసరా సంచిక ముఖచిత్రం చూచి చాలా సంతోషించినాను కాని లోపల మాత్రం వనితలకు ప్రాముఖ్యత యిచ్చినట్లు వనితల వ్యాసాలు, కథలు ప్రచురించినారు దీనిలో పురుషులకు యేమి ప్రత్యేకత లేనట్లువున్నది అయినా దసరా పండుగ ప్రత్యేకముగా ఆడ వారికే కాదు మగవారికి కూడా! యింకా సీరియల్ యేమి ప్రారంభించనందులకు చింతించు చున్నాము. కాని యీ పత్రిక అందరిని నిరుత్సాహపరచినది.

చిట్టూరి జగన్నాధరావు (జూలూరుపాడు)

## వనితాలోకం

'హరిజన స్త్రీగా నా అనుభవాలు' చదివిన పిదప చాల విచారం వేసింది. ముఖ్యంగా నేను కూడా ఓ సంఘటన చూశాను. ఒక ఉపాధ్యాయుడు ఒక వూళ్లో నివసించటానికి యిల్లు కూడా దొరకలేదు. చదువుకున్న వాళ్లు ఎందుకున్నారా అనిపిస్తున్నది!, సమాజంలో యింతవరకు హరిజనులకు తగినంత చోటులేదు. పల్లెటూళ్లో సంగతి యిక చెప్పనలవికాదు! నాయకులకు వేదికలంటే సన్మానాలంటే ఆరగింపులంటే యిష్టం! యింతవరకు హరిజనులను తమ కులాల వారిగా చూశారా? దేశంలో యింకా యీ పట్టింపులు, కుళ్లు వుంటు వ్వందుకు సిగ్గు జనిస్తున్నది! హరిజనులను తాకితే మడికట్టుకునే వాళ్లను వింటుంటే రోషం వస్తున్నది! మానవులంతా వేరు వేరని తలచేవాళ్లకు జ్ఞానం ఏముంటుంది? యిక వూహించ నవసరంలేదు!

జక్కిరెడ్డి శశిధర్‌రెడ్డి (హైద్రాబాద్)

* * *

హరిజన స్త్రీగా నా అనుభవాలు అని వ్యాసం మీ పత్రికలో చదివాం. రచయిత్రి

# ఉత్తరాలు

తన బాధను ధైర్యంగా వ్రాసినందుకు ఎంతో సంతోషంగా వున్నా, వారు పడుతున్న వేదనను ప్రతివారు అర్థం చేసికోవాలి. వారి వ్యాసంలోని విషయాలన్ని నూటికి నూరుపాళ్లు నిజాలు. సమాజంలో వారికి యింకా అన్యాయాలు జరుగుచున్నవి. యీ వ్యాసం అగ్రకులాల వారి హృదయాలలో తగినంత సంచలనాన్ని తీసి కొస్తుందనే విషయం నిజం. కాని నాకు కావలసింది సంచలనం కాదు. వారి బాధలను అర్థం చేసికునే సంస్కారం కావాలి. ఏది ఏమైనా యినాటికైనా యిటువంటి వ్యాసం పత్రికలో రావడం పాఠకుల ముందు నిలవడం ఎంతైనా కొనియాడదగిన విషయం.

ఎస్. వై. రామారావు (సికింద్రాబాద్)

## కథలు

అశ్రుధార కథ బాగుంది. సృష్టిలోని అందాన్నంతా ఆడదానిలోనే చూడాలనుకున్న ఈ లోకానికి అందవిహీనురాలైన ఆడది అక్కర్లేని ఆటబొమ్మ. అక్కర్లేక పోయినా అసహ్యించుకోకుండ ఉంటే అదే చాలనుకుంటుంది ఆ అభాగ్యజీవి. కాని ఈ పాడులోకానికి వినిపించవా మాటలు. విరిగిపోయే వరకు విసిరి పారేస్తూనే ఉంటుంది. విసిగి వేసారిన మనసుకి, ఊరడించే హృదయంతో కలసి కరిగిపోవాలని పిస్తుంది. అంతటి అదృష్టమే లభిస్తే అప్పటి ఆ ఆనందం వర్ణనాతీతం!

నందివాడ కనకదుర్గ (నరసరావుపేట)

* * *

మన పత్రికలో "యుగధార"ను వ్రాసిన సుమన్ గారు మంచి రచయితనే.

కాని సంఘం అంటూ ఉన్నప్పుడు పతితలకు ఏమాత్రం కీర్తి ఉండదు. ముఖ్యంగా శీలవతి కాని స్త్రీకి అసలే ఉండదు. అయితే వివాహమునకు ముందు ఒకసారి, వివాహం అయి వైధవ్యం ప్రాప్తించి వృద్ధాప్యపు రోజులలో మరొకసారి పర పురుషునితో కామించడం ఒక బలహీనతకు లొంగడమే. అది ఒక "ఆరాధన" అంటూ గొప్పగా వ్రాయటం శోచనీయం!

"యుగధార"లోని శాంతాదేవి పాత్ర ఒక చరిత్ర హీనురాలుగా మాత్రమే ఉంది. ఆ పాత్రలో ఏమాత్రం గొప్పతనం లేదు. భాష, మంచి శైలిలో సాగిన సంభాషణలు ఆకర్షణీయములు.

జి. శ్రీనివాసరావు (పేరువవాండ్లసంకీస)

* * *

"బరి తెగించిన ఆడది" రచయితగారు గిరిని కాస్త గీచి చర్రున అనసూయకంటె స్త్రీలేమోననుకున్నా. పాపం! స్త్రీ ప్రపంచం విమర్శ వాక్యాలకు గురికావలసి వస్తుందనేమో! చెప్ప తలచింది కాస్త సవాటిగా జెప్పకున్నప్పటికీ చక్కా జెప్పేసి ఆడవారితో అంతర్యుద్ధం చేశారనక తప్పదు. మనలో మనమాట: అనసూయనేమో సినిమాకొంపారు, పాపం గిరిని బాగా వుడికించారు. మనల్నేమో "సభ్యతా సభ్యత, సమంజసామంజసం మధ్యనుంచి మన దృక్పథాలకు పోటీ పెట్టారు.

భాస్కర్ (ఎర్రగొండపాలెం)

* * *


మా అభిమాన ఆంధ్రసచిత్ర వారపత్రిక 23—9—66వ తేదీ సంచికలో ప్రచురించిన "చీకట్లో పారిజాతం" చదివిన తరువాత, నాకో సందేహం కలిగింది. శేఖర్, అనూరాధలు మునుపు ఐశ్వర్యవంతులుగా వుండి ఇప్పుడు ఆర్థికంగా దిగజారి పోయారా? లేక, వారు మధ్యతరగతి సంసారులేనా? ఒకరోజు మాత్రం కథలో చెప్పినట్లుగా నటించారా? కథ మొదటినుండి చివరి పేరా (అంటే శేఖర్ రాధపై మల్లె పూలు పోసేవరకు) చదివినప్పుడు వారు మధ్యతరగతి వారేననుకున్నాను కాని, రాధ శేఖర్ పరిష్వంగంలో దుఃఖించిందనగానే వారు మునుపు ఐశ్వర్యవంతులేమో, అందుకే కాబోలు ఇప్పుడవి తలచుకుంటే దుఃఖించారని ఆలోచించాను. నా సందేహాన్ని వారు దయచేసి తీర్చగలరని కోరుచున్నాను.

మిగిలిన కథలు ఓ మాదిరిగా నున్నాయి. మా లాంటి ఇంజనీరింగ్ విద్యార్థులకు, "వైజ్ఞానిక గాథాశతి" చాల ఆసక్తికరముగా నున్నది.

పి. శ్రీనివాసమూర్తి (అనంతపురం)

* * *

డి. కామేశ్వరి గారి 'దేశంకోసం' కథానిక చదివాను. కథ ప్రబోధాత్మకంగా వుండి, హృదయాలను హత్తుకునేలా వుంది. యువకులను మేల్కొలిపి, ఉత్తేజపరిచి, జన్మభూమి కోసరం వారిలో 'కర్తవ్యస్మృతి'ని కలిగించి వారిచే ముందడుగు వేయించే యిలాటి వీరోచిత గాథలు ప్రస్తుతం మన


తప్పక చూడండి!
ఆటలతో వేటలతో
కులాసాగా కాలక్షేపం
చేసే ఓ యువకుడు,
అపనిందలు, అవమానాల
పాలయి, వాటికి
కృంగిపోక నిలదొక్కుకుని
జీవిత గమనాన్ని
మార్చుకొని, అందరిచేత
శభాష్ అనిపించుకొన్న
డాక్టర్ విజయ్ గాథ॥
నవజ్యోతి ఫిలిమ్స్
అడుగుజాడలు
VIJAYA

# ఉత్తరాలు

దేశం కోసం ఏంతైనా అవసరం అనుకుంటాను.

రచయిత్రి కథ వ్రాసేముందు 'ఎయిర్ ఫోర్స్'ను గురించి, యింకా కొంచెం వివరాలు సేకరించి వుండినట్లయితే బాగుండేది అనిపిస్తోంది. ఉదాహరణకు, "పర్మనెంట్ రిక్రూట్‌మెంట్" కోసరం పేపర్లో "ఎడ్వర్‌టైజ్‌మెంట్" అని వ్రాశారు. ఇదో చిన్న లోపం.

"పర్మనెంట్ కమిషన్ కోసం రిక్రూట్‌మెంట్" అని వుండాలి. అలాగే, 'గోపి' 'రిటన్ టెస్ట్'లో మంచి ర్యాంక్‌తో పాసయినట్లు వ్రాయడం జరిగింది. ప్రవేశమందు జరిగే వ్రాత పరీక్షలలో 'ర్యాంక్' (Rank) నిర్ణయించబడదు. పైలట్స్ అందరూ, మొదట పైలట్ ఆఫీసరుగానే 'రిక్రూట్' చేయబడతారు.

తర్వాత గోపి "జెట్ హంటర్" విమానాల ట్రయినింగ్ కోసరం ఇంగ్లాండ్ వెళ్ళినట్లు వ్రాశారు.

'జెట్' అనేది విమానంకాదు.

'జెట్ ప్రొపల్షన్' అనే విధానం మీద ఆధారపడి కొన్ని విమానాలు శబ్దవేగానికి సమంగాను, అంతకు రెండుమూడు రెట్లు అధికవేగంతోనూ పోగా వుంటాయి. అలాటి వాటిలో "హంటర్" ఒకటి. దానిని నడపడానికి శిక్షణ కోసం ఇంగ్లాండ్ వెళ్లవలసిన పనిలేదు.

మొత్తానికి కథానిక బాగుంది. రచయిత్రి డి. కామేశ్వరి గారి ప్రయత్నం సఫలమయింది. వారికి నా అభినందనలు.

గంధం బాలగంగాధర్మశర్మ (చండీఘర్)

* * *

ఈ వారం 23—9—66 కథలు మూడు మూడుముత్యాల వంటివని తెలుపడానికి సంతోషిస్తున్నాను. అన్యోన్య అనురాగపు దంపతులకు సిరిసంపదలు అనవసరమని చెప్పే 'చీకట్లో పారిజాతం' రచయిత జగన్నాథరావుగారికి నా హృదయపూర్వక నమస్కారములు. వారి సజీవ శైలికి నా జోహార్లు.

ప్రకృతి వర్ణన, భావగర్భితమైన భాషతో నడచి ఆధునిక యుగపు లోటుపాటులను తరచి [illegible] సుమన్ గారి మనమోహకమైన [illegible] ఎక్కడో నాటికి ఒక్కటి కనిపిస్తుంది. జరుగుచున్న కథను ప్రకృతితో పోల్చడం యెంతో సమంజసంగా వుంది. రచయితకు నా కోటి ధన్యవాదాలు. ముందుముందు వారి ప్రత్యేకమైన కథలు పత్రికల పేజీలపై వీరు (వీర) విహారం చేస్తాయని తలుస్తాను.

హాస్యపు టంచులతో జీవితపు విలువైన సూత్రాల్ని సుమధురంగా సృష్టించిన 'వదినమ్మ' రచయిత శాలినిగారికి నా అపూర్వ అభినందనలు అందజేయుమని కోరుతున్నాను, కథ అంతా స్వాభావికంగా, చివర కొంచెం హృదయాన్ని కదిలించే విధంగా వుంది. కాని చంద్రం బాబాయి సుబ్బారావుతో మాట్లాడేతీరు అంత బాగాలేదు. ముప్పైఐదు సంవత్సరాలు గల బాబాయి సుబ్బారావుని 'ఏరా నాన్నా, గురో, రా' అనడం యేమీ బాగాలేదు. ఈ ఒక్క లోపం తప్ప కథంతా వాస్తవిక జీవితాలను ప్రతిబింబించేదిలా వుంది.

ఎస్. ఎల్. పి. మురళీధరరావు (విశాఖపట్నం)

* * *

ఈ మధ్య అనగా 14—10—66 పత్రికలో ప్రచురించిన "నా ప్రణయ పత్రాలు" కథ చదవగానే, మీ పత్రిక స్థాయికి తగదనిపించింది. దయచేసి ఇక మీదట అటువంటి కథలు ప్రచురించవద్దని నా మనవి. బుచ్చిబాబు (విశాఖపట్నం)

## వ్యాసాలు

ఈవారము 30—9—66 ఆంధ్రసచిత్ర వారపత్రికలో "ప్రతి కార్యానికి కారణముండాలా" అనే వ్యాసము చదివిన తరువాత ఒక సందేహము కలిగినది. అందులో "మనమందరి సెకనుకు 186,000 మైళ్ళ కంటెను వేగముతో పరిగెత్తే గతం వెల్తురు మనకు వెల్తురుగా అందదు" అని వ్రాసిరి. కాని ఐన్‌స్టీన్ సిద్ధాంతము ప్రకారము, సృష్టిలో ఏ ఒక్కటి సెకనుకు 186,000 మైళ్ళు వేగము కన్న ఎక్కువ వేగముతో పోలేదు. కావున మనమంచి సరిగా సెకనుకు 186.000 మైళ్ళ వేగముతో పరిపోయే భాగము యొక్క వెల్తురు మనకు అందదంటే సరిగా వుండును. కాని ఈ వ్యాసము వ్రాసిన డాక్టరుగారు ఆ పై విధముగా ఏ ఆధారము ఒక్క వ్రాసివారో తప్పక తెలుపవలసినది.

శాంతిభాస్కర్ (కుర్నూలోడ్డు)

* * *

ఆంధ్రసచిత్రవారపత్రిక నిరంతర పాఠకులలో నేనొకడిని. ఈ వారం 14—10—66 పత్రిక చూడగానే చాలా ఆనందంపొందాను కారణం "డామ్ మొరేస్" గారు వ్రాసిన "భారత భాగ్యవిధాత బాపూజీ" అన్న శీర్షికా వ్యాసము.

'మనలో మాట' లో మీరు పేర్కొన్నట్లు ఈ వ్యాసము నిజంగా వివాదాస్పదమే. ఈ వ్యాసము చదివిన మీదట వ్యాసకర్త గాంధీని సరిగా అర్థం చేసుకోలేదేమో ననిపిస్తుంది. ప్రతి మాటా ప్రతి వాక్యము సందిగ్ధముగానే యున్నది. ఒక్కొక్కసారి సమర్థించుచున్నట్లు కనబడినను ఎక్కువగా గాంధీగారి అభిప్రాయాలతో ఏకీభవించనట్లుగనే కన్పట్టుచున్నది. ఏది యెట్లున్నను, డామ్ మొరేస్ గారు మరీ అంత 'ఫ్రాంక్'గా వ్రాయుట బాగాలేదు.

ఘంటసాల సత్యకామశమూర్తి (మచిలీపట్టణము)

## సీరియల్స్

శ్రీ "ఉన్నవ విజయలక్ష్మి" గారి నవల "అర్ధాంగి" మొదటి నుండి ముందు జరుగబోవునది తెలుసుకోవాలనే తహతహలో ముంచి చివరికి అందరికి సంతృప్తి చేకూర్చటంలో ఎంత మాత్రము సందేహము లేదు. ఈ నవల యింత త్వరగా ముగిసినందుకు బాధగా వుంది. రచయిత్రిగారికి నా ధన్యవాదాలు.

చాంద్‌బాషా (జామ్‌నగర్)

## పాఠకుల ఉత్తరానికి సమాధానం

16—9—66 సంచికలో ప్రచురితమైన 'ఆలోచించండి' నాల్గవ ప్రశ్నకు వేసిచ్చిన సమాధానం పొరపాటు. పాఠకుల దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరాలలో శ్రీ టి. రామచంద్రరావు (మద్రాసు—24), శ్రీ ఎస్. వి. కృష్ణారావు విశాఖపట్నం వ్రాసిన ఉత్తరాలతో ఏకీభవిస్తున్నాను. పొరపాటుకు చింతిస్తున్నాను.

సరైన సమాధానం ఇది. చిన్న త్రిభుజాలు 32, అంతకంటె పెద్ద త్రిభుజాలు 24, ఇంకా పెద్ద త్రిభుజాలు 20, మరికొంచెం పెద్ద త్రిభుజాలు 8, ఇంకొంచెం పెద్ద త్రిభుజాలు 8, పెద్దత్రిభుజాలు 4, మొత్తం 32+24+20+8+8+4=96.

—రవి.

# ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం 4—11—66
పరాభవనామ సం॥ ఆశ్వయుజ బ॥ ...
సంపుటము : 59 సంచిక . 8
స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1


క్రొత్త రేట్లు ననుసరించి 14—1—1966 మొదలు ఆంధ్రసచిత్ర వారపత్రిక చందా వివరాలు.

**భారతదేశం**

| | పోస్టుఛార్జీలతో రూ. పై. |
|---|---|
| సంవత్సర చందా | 19.25 |
| 6 మాసముల చందా | 9.62 |
| 3 మాసముల చందా | 4.80 |
| **ఇతరదేశాలకు** | |
| **ఓడమీద (Sea Mail)** | |
| సంవత్సర చందా | 32.00 |
| అర్ధసంవత్సర చందా | 16.00 |

## పైవారమే ప్రారంభం

## 'కమ్యూనిస్టు చైనాలో నా అనుభవాలు'

సచిత్ర వ్యాసశీర్షిక

రచన

గ్లోరియా స్టువార్ట్

# మన లోమాట

కొత్త సీరియల్ నవల 'సుప్రభాతం' ఈ సంచికలో ప్రారంభం అవుతున్నది. రచయిత శ్రీ రంగధామ్ పాఠకులకు సుపరిచితులే. ఆయన తాడేపల్లిగూడెంలోని ఒక పేరుపొందిన సంస్థలో ఛీఫ్ కెమిస్ట్‌గా పని చేస్తున్నారు...

* * *

వనితల ప్రత్యేక సంచికలో వేసిన 'హరిజన స్త్రీగా నా అనుభవాలు' వ్యాసంపై చాలా మంది పాఠకులు తమతమ అభిప్రాయాలను రాశారు. అందులో ఒకరు వ్యక్తం చేసిందాన్ని ఈ సంచికలోని 36వ పేజీలో వేశాము.

విచిత్రంగా మారుతున్న స్త్రీల పేర్ల ఉచితానుచితాలకు సంబంధించిన వ్యాసాన్ని కూడా యిదే సంచికలో చూడవచ్చు...

* * *

ఈ సంచికలో ప్రచురించిన 'విద్యార్థుల అల్లర్లు—ప్రభుత్వ బాధ్యత' అన్న వ్యాసంలో ప్రస్తుత పరిస్థితిని సంగ్రహంగా చర్చించటం జరిగింది...

* * *

పైవారం ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి సంచికగా వెలువడుతుంది. కథల పోటీలో బహుమతి పొందిన మూడు కథలు, ఇద్దరు అగ్రతారల రచనలు, ఒక అగ్రనటునితో ఇంటర్‌వ్యూ, కార్టూన్‌లు, ఒక సరికొత్త సచిత్ర వ్యాస శీర్షిక ప్రారంభం, యింకా యితర ఆకర్షణలు ఎన్నో ఉంటాయి...

# విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'లేతమనసులు' లో గీతాంజలి.


మమ్మల్నికొన్ని ఆరోగ్యసూత్రాల్ని సూచించమంటారా?
కమ్యూనిస్టులు కమ్యూనిస్టేతరుల్ని ఆదరించే విధం!
అనవస్థత గావున్న ప్రపంచ పరిస్థితి
వామపక్ష కమ్యూనిస్టులు
కేరళలోని కమ్యూనిస్టేతరులు
మేమూ ఈ పెంపుదలను ఆశిస్తున్నాం
కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం పెంపుదల
పార్లమెంటు స్థానం
బి.పి.సి.సి.

శ్రీకృ

# మన ప్రణాళికలు - ప్లానింగ్ కమిషన్

ప్లానింగ్ కమిషన్, నాల్గవ ప్రణాళిక చిత్తు ప్రతిని తయారు చేస్తూ పెన్నులో ఇంకంతా ఖరాబు చేస్తోంది. ఇప్పుడా పెన్ను అతిముఖ్యమైన ప్రధాన భాగాని కొచ్చేసరికి గిబగిబ లాడుతోంది. దీనికి 'కొరకరాని కొయ్య' అని వ్యాజ్య అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నామకరణం చేసివున్నారు. ఆర్థికశక్తిని దృష్టిలో వుంచుకున్నప్పుడు వూహిరాడని సమస్యలు తలెత్తుతున్నాయి. ఉండే అవకాశాన్ని బట్టి లభించే సహాయాన్ని బట్టి ప్రణాళికను సిద్ధం చేయడానికి ప్లానింగ్ కమిషన్ సర్వ విధాలా ప్రయత్నం చేస్తూవుంది. ఇదో సాహసమైన పని. పదహారు కోట్ల రూపాయలు ప్రభుత్వరంగానికి కేటాయించడం మీద ఆర్థికమంత్రిత్వశాఖకు ప్లానింగ్ కమిషన్‌కు పేకులాట మొదలైంది. ఆర్థిక శాఖ అంటోంది, ఇప్పుడు మనకు లభించే సహాయాన్ని మనసులోవుంచుకుని 13,500 కోట్లకు మించకూడదూ అని. 4700 కోట్లు రాబోయే సహాయం మీద ఆధారపడి కలుపుకుని, చేతులు దులుపు కుందామంటే సరికాదు. మూడవప్రణాళిక చందంగా ఈసారి కూడా అంతగా విదేశీ సహాయం లభించే పక్షంలో మనం ఎన్ని గంతులేసినా ఫరవాలేదు. మాస్కో చేసిన సహాయం క్రింద ఇండియాకు 25 మిలియన్ డాలర్ల లెక్కతేలి వుంది. ప్రపంచ బ్యాంకు మనం కోరిన డబ్బును సద్వినియోగం చేసుకోడానికి పెట్టిన షరతుల్ని సడలించడం కోసం, ఇంకా మనం కోరవలసి వుంది. ఒకవిధంగా చూస్తే మనకందిన సహాయానికి దాన్ని ఉపయోగించుకునే పద్ధతికి చాలా విరామం వుంది. ఇదీ మన మిప్పుడు పరిశీలించవలసిన విషయమే.

ప్రణాళికలో యిమిడ్చని 335 కోట్ల రూపాయిలు వ్యయం క్రింద పన్నుల క్రింద తేల్చి వున్నది. కేంద్రము, రాష్ట్రాలు కలిసి 1800 కోట్ల రూపాయిలు తేల్చాయి. పైగా దేశీయాంగశాఖ మంత్రిగారు ఢిల్లీలో నెలకొల్పిన 'మెట్రోపాలిటన్ కౌన్సిల్' ఒకటి వుండనే వున్నది. ఇవన్నీ ప్రణాళికేతరాలైన ఖర్చులుగా తేలివున్నాయి. పంజాబును విడదీయడం ద్వారా అక్కడ మరికొంత ఖర్చు. ఇతరమైన పన్నుల గురించి ఆర్థికశాఖ వ్యామోహము పట్టి వుంది.

విషాదం ఎక్కడా అంటే, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండీ మూడుప్రణాళికలు తయారు చేసినా ఎగుడుదిగుడు వ్యవహారం సరిదిద్దుకోలేకపోతున్నాము. ఆర్థికపరమైన నిలకడ మన కండ్లకు కట్టినట్టు కనిపిస్తూనే వుంది. ఏళ్లతరబడి మన అనుభవంలో వున్నదే. అయినా సత్యాన్ని గ్రహించి, లోతుగా ఆలోచించి, ఒక దృఢమైన అభిప్రాయంతో, ముందు చూపుతో ప్రణాళికను వేయడంలోని సమస్యల్ని పరిష్కరించుకోలేకపోతున్నాము. 'బెల్ రిపోర్టు' గాని, డా. జాన్ లూయిస్ గారి 'ఇండియా సందిగ్ధ పరిస్థితి' గాని ఏ న్యాయమూ చేయలేక పోతున్నాయి.

సరే, ఇదంతా ఒక్క చేతి మీద అయే పని ఎలాగూ కాదు. అందుకే ఈ నాల్గవ ప్రణాళికను నలభై అయిదు ముఖ్యశాఖలుగా విభజించి మళ్లీ దాన్ని మరో వంద చిల్లర మల్లర భాగాలుగా చేసి మన ఆర్థిక శక్తిని జీర్ణించుకున్నవారందరి చేతుల్లో న్యాపెట్టారు. అదేవిధంగా ప్లానింగ్ కమిషన్ లోని 'ప్రధానశాఖ' 1964 ఏప్రిల్ నాటికి ఒక రిపోర్టును తయారు చేసి పెట్టింది. వచ్చే దశాబ్దంలో 7.5 శాతం అభివృద్ధి రేటును ఈ శాఖ సూచించింది. ఈ అభివృద్ధి రేటును దృష్టిలో వుంచుకుని 1960—61 ధరవరల ప్రకారం ప్ర రంగానికి రు. 16,415 కోట్ల ప్ర కను మనం తయారు చేసుకున్నాము. ప్రణాళికను పరిశీలించిన సంఘం మరి ఆలోచించి రు. 21,500 కోట్ల ష సంఖ్యగా తేల్చింది.

ప్లానింగ్ కమిషన్ అంచనా వేయ మొత్తాన్ని కనీసం ఐదు శాతమన్నా జరపడానికి వీలౌతుందేమో చూడమని సహాయశాఖను వినియోగించింది. సహాయశాఖ శిరసావహించి చేసిన బాట్లను 1964 నవంబర్‌లో అంగీక మొత్తాన్ని సవరించారు. 16.4 కోట్లు మొదటి సంఘం సిఫార్సులు ( నికరమైంది. తర్వాతి పరిశీలనా సం ద్వారా ఆమొత్తం 22.8 వేల కోట్లయి సహాయశాఖ దాన్ని 14.4 వేల కోట కుదించింది. ఈ పద్ధతిని సమగ్ర పరిశీలించి చూసినట్టయితే బుజా శూన్యంగా చేసిన సవరణలుగా అగ తున్నాయి. కొంచెంకూడా పరిస్థితి అర్థం చేసుకున్నట్టు కనిపించదు. ఏ సం దారిన ఆ సంఘం తోచినట్టు సవర చేసుకున్నట్టు కనిపిస్తూ వున్నది.

రు. 21,500 కోట్లకు పరిమిత వున్న ఈ ప్రణాళికలో, సమయం చా కారణంగా కొన్ని పథకాలని విస్తృత చూపలేకపోయామని, ప్లానింగ్ కమి ఒప్పేసుకుంది.

# [illegible]

ప్రణాళికను సిద్ధం చేయడానికి అంది వచ్చే అవకాశాలన్నిటినీ పూర్తిగా ప్లానింగ్ కమిషన్ పరీక్షించలేకపోయింది అని ఇందు వల్ల మనకు తేలిపోయింది. అస్తవ్యస్తంగా తయారైన ఈ ప్రణాళికా రూపాన్ని కూడ దీయాలంటే తలప్రాణం తోకకు వస్తున్నది. పరంజపేగారు చెప్పినట్లుగా, ప్రణాళికలో కలగజేసుకున్న వాళ్ళందరి అభిప్రాయాలు అద్దంలాగా ప్రతిబింబింప జేసుకోవాలనీ, వాటికి జనాదరణ లభించాలనీ కోరుకుంటూ వున్నారు. నిజానికి ఇటువంటి విధానమంత సుముఖమైందికాదు. ప్రణాళికలో మార్పులూ కూర్పులూ సమస్యను సులభతరం చేయడానికి సహకరించవు. పైగా మరింత దుర్లభంగా తయారవు తుంది. ప్రణాళికలోని యోజనాలు దేశం ఆర్థిక శక్తి మీద కన్నా ప్రభుత్వ రాజకీయాల ప్రభావానికి ఎక్కువ గురవు తున్నాయి. ఉక్కును ఉత్పత్తి చేయడానికి ఒక కర్మాగారం కావాలనే ఆలోచన వచ్చింది. కాని, దానికి ఎంత కేటాయించాలి, ఎక్కడ నిర్మించాలి అనే విషయం ఒక రూపాన్ని దాల్చలేదు. రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఈ యోజనాలు నెరవేర్చబడుతూ వుంటాయి. కొచ్చిన్ షిప్‌యార్డ్ ఈ విషయానికి ప్రత్యక్ష నిదర్శనం. మాజీ 'షిప్పింగ్' మంత్రిగారు చేసిన కొన్ని పొరపాట్లు దీనికి కారణం. ఈలోపులో రు. 10 కోట్లనుంచి 80 కోట్లదాకా, ఎనిమిదిరెట్లు ధర పెరిగిపోయింది. 'సంపాయించుకొంటూ జమ కట్టండి' అనే పద్ధతిలో దేశంలోకి ఓడలు దిగుమతి కావడం చేత ఈ పరిశ్రమ పూర్తిగా దెబ్బతిన్నది. కేరళకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఒక నౌకాపరిశ్రమ స్థాపనాన్ని నెలకొల్పవలసి వున్నది.

ఈ వారం పారిశ్రామిక సంస్థల సలహాదార్ల సంఘాన్ని దృష్టిలో వుంచుకున్నట్లయితే ఒక విషయం బోధపడుతూ వుంది. శ్రీ జె. ఆర్. డి. టాటా చెప్పినట్లుగా ప్రభుత్వానికి ఇప్పుడున్న అనుభవాన్ని బట్టి, అక్కడది వుండాలి యిక్కడిది వుండాలి అని అనుకునే దానికన్నా, ఒక కార్యరూపంలోకి తీసుకువస్తే మేలు జరుగుతుంది. ఇప్పుడున్న ప్రణాళికలో యోజనాలు తక్కువ అంచనా వేయబడ్డాయనడం కూడా నిజమే.

ఈ విధమైన పద్ధతి గత ద్వితీయ ప్రణాళిక నుంచీ అవలంబించబడుతూనే వున్నది. ప్రతీ ప్రాజెక్టూ చక్కని రంగులలో చిత్రించబడి, మంచి ఫలితాల్నిచ్చేదానిలా వర్ణించబడి వుంది. దుస్తరమైన పరిస్థితులలో నడుస్తున్న ప్రభుత్వేతరరంగాలు ఎక్కడనుంచి ఎలా సహాయం పొందాలో అర్థం కావడంలేదని శ్రీ టాటా అన్నారు.

ప్రణాళికలోని ఈ ముఖ్యాంశాన్ని ఎలా పరిష్కరించాలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిగారికైనా తెలుసునో లేదో? ఆమె ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో, ఇప్పటికి తేలబడిన ప్రణాళికారూపం ఆర్థికశాఖ అంచనాల ప్రకారం చేయబడిందనీ, అది కూడా మనకు లభించే సహాయం మీద పూర్తిగా ఆధారపడి వుందనీ ఆమె స్పష్టంగా చెప్పారు. ఇప్పుడున్న కేంద్ర ఖజానాను, రక్షణ వ్యయానికి, కరువుభత్యాల పంపిణీకి ఎక్కువగా వినియోగించవలసి వస్తుందని ఆమె చెప్పారు. మనకు ఇవ్వబోయే విదేశీ సహాయం మీద పెద్దగా ఆశలు పెంచుకునే పరిస్థితి ఇప్పుడు మనకు కనిపించడం లేదన్నారు.

వెనక్కు తిరిగి చూస్తే, మన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ చిన్న ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు, ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్‌మెహతా చెప్పిన చొప్పున్న రు. 21,500 కోట్లకు మించని ప్రణాళికను వేయవలసిందిగా ప్రధానమంత్రి గారి దగ్గర నుంచి ఆయనకు ఉత్తర్వు వచ్చింది. ఈ పెద్ద ప్రణాళిక, ముఖ్యంగా విస్తృత పథకాలకు సంబంధించిన మేరకు ఇదొక సాహసకృత్యమని ప్రధానమంత్రి అన్నారు.

విదేశీ సహాయం మన రూపాయి విలువ తగ్గింపు ద్వారా అనుకున్న మేరకు లభించి వుండాల్సింది. రెండవ 'బెల్ కమిషన్' తర్వాత సహాయం చేయగల దేశాలు ఆలోచిస్తాయి! రష్యాకూడా సహాయానికి ధైర్యంగా ముందంజ వేయలేకపోతుంది. వర్షాలు వచ్చాయి. కాని అకాల వర్షాలు. అదీ దేశంలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే. దేశంలో అల్లకల్లోలాలు, నేటి విద్యార్థుల అల్లర్లతో సహా కలవర పెడుతున్నాయి. అందే సహాయం వెనక్కుపోతోంది. 1967 మార్చి లోపులో మనకు విదేశీ సహాయం, లేదా పెట్టుబడి లభించదన్నది నిజం. ప్రధానమంత్రి ప్రణాళికలో 'తీవ్రతర పరిస్థితిని' ఎదుర్కోవాలి!

1959 నుండి వున్న న్యూస్‌ప్రింటు కొరత ఇప్పటికి తీరలేదు. అప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జపాన్ సహాయంతో ఈ ఉత్పత్తికై ఒక యూనిట్‌ను నిర్మించాలని ప్రభుత్వం యోచించింది. ఇక్కడినుండి కొన్ని 'బేగస్సీ'శాంపుల్సుని జపాన్‌కి పంపడం కూడా జరిగింది. అలానే మరో మూడు యూనిట్ల స్థాపనకు లైసెన్సులు ఇవ్వడం జరిగింది. బిర్లా కంపెనీ చేత ఉత్తరప్రదేశ్‌లో 200 టన్నుల యూనిట్, రాహ్తస్ ఇండస్ట్రీస్‌వారిచేత మహారాష్ట్రలో 100 టన్నుల యూనిట్, మరొకటి హిమాచల్‌ప్రదేశ్‌లో కరంచంద్ థాపార్ వారి ద్వారా నిర్మించడానికి. ఇవి ఎలా పని చేస్తున్నాయనే విషయం దాచుకోనక్కరలేదు!

1965 లో న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిని గురించి పరిశీలించి ఒక రిపోర్టు తయారు చేయమని 'నేషనల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' వారిని ప్రభుత్వం వినియోగించింది. ఈ రిపోర్టు తయారయింది. ఇప్పుడు యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన డా. కుపి, సైమన్ హిండ్‌లీగార్లు మరో వివరమైన రిపోర్టు తయారు చేస్తున్నారు.

ఈ ప్రణాళికలో ఎంత మేలు జరుగనుందో వేచి చూడాలి! ●

# తేజోవంతమైన భవిష్యత్తుకోసం

ఆంధ్రప్రదేశ్ అవతరించి ఒక దశాబ్దం పూర్తి అయింది. ఈ శుభావసరాన నాలుగుకోట్ల తెలుగు ప్రజలు ఒక్కటై హర్షానందాలను వ్యక్తీకరిస్తున్నారు. 1956 నవంబరు ఒకటి ఆంధ్రుల చరిత్రలో అత్యంత ఉజ్జ్వలమైన సంఘటన. అకుంఠితమైన విశ్వాసంతో, అచంచలమైన ప్రయత్నంతో, అపూర్వమైన సంచలనంతో, అవధులు దాటిన సంరంభంతో గడచిన ఒక దశాబ్దిలో ఆంధ్రప్రదేశ్ ఆశాపూరితమైన భవిష్యత్తుకు అనేకమైన బాటలు వేసింది. ఆంధ్రావనిలో నూతనోత్సాహాల దీప కళికల్ని వెలిగించి మన ఆర్థిక ప్రణాళికలు మనలో ఆశావహమైన అతివికాసమైన ఆలోచనల్ని రేకెత్తించాయి.

ఒకవంక వ్యవసాయిక ఉత్పత్తుల అభివృద్ధికి, మరొక వంక పారిశ్రామిక రంగపు ప్రాతిపదిక వ్యవస్థకు మన ప్రణాళికలలో ప్రాధాన్యం లభించింది. ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి దృష్ట్యేగాక మన జాతీయ అవసరాల కారణంగాను మనం వ్యవసాయానికి విశేషమైన ప్రాముఖ్యం ఇవ్వక తప్పదు.

సంఖ్యలు చాటుతున్న సత్యాలను గమనించితే మొదటి ప్రణాళికలో 101 వ శాతం, రెండవ ప్రణాళికలో 105 వ శాతం, మూడవ ప్రణాళికలో 115 వ శాతం పెట్టుబడుల రూపంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన అభివృద్ధి మనకందరికీ గర్వహేతువుగా ప్రస్ఫుటమవుతుంది.

వ్యవసాయిక, పారిశ్రామిక రంగాల అభ్యుదయానికి ఆధారభూతమైన విద్యుచ్ఛక్తి విస్తృతి కొరకు గడచిన దశాబ్దంలో, అంటే రెండవ—మూడవ పంచవర్ష ప్రణాళికల పరిధిలో 126.01 కోట్ల రూపాయలను వెచ్చించటం జరిగింది. ఇదేకాలంలో వ్యవసాయం, నీటిపారుదల రంగాల అభివృద్ధి కొరకు వెచ్చించిన ధనం 266.14 కోట్ల రూపాయలు.

ఉరవళ్లతో, పరవళ్లతో, ఉధృతరూపంతో ఆంధ్రప్రదేశ్‌లో ఆవిర్భవిస్తున్న ఒక నవ్యమైన చైతన్య స్వరూపానికి సజీవ చిహ్నంగా 63 కోట్ల రూపాయల పెట్టుబడితో మనరాష్ట్రం నాలుగవ పంచవర్ష ప్రణాళికను రూపొందించుకొన్నది. ఇందులో ఇంతకు ముందువలెనే వ్యవసాయానికి, నీటిపారుదలకు ప్రత్యేకమైన ప్రాధాన్యం లభ్యమయింది. వేయి రేకులతో వికసిస్తున్న 'రేపు' నిత్యనూతనమైన పరిమళాలను పంచి పెడుతుంది. అందుకొరకు మనం యీ రోజు జరిపిన అంకురార్పణ సుదృఢమనీ, సుఫలసూచకమనీ అయినదనటంలో ఎంతమాత్రం సందేహం లేదు.

సడలని సత్తువతో, విడువని పట్టుదలతో మనం రెండవ దశాబ్దపు మంగళకరమైన రంగవల్లికల మధ్య అడుగు పెడుతున్నాం. మాతృభూమి సేవకు మన మనస్సుల్ని పునరంకితం చేస్తున్నాం.

నిన్నటి చైతన్యవంతమైన దశాబ్దం రేపటి తేజోవంతమైన భవిష్యత్తుకు భ్రమరగీతాలను పాడుతున్నది. వైతాళిక గీతాలను వినిపిస్తున్నది.

టి. రామచంద్రరావు,

డైరెక్టర్,

సమాచార పౌర సంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

# విద్యార్థుల అల్లర్లు - ప్రభుత్వ బాధ్యత

ఆందోళనలు, అలజడులు లేచేవరకు విస్మరించడం, కొంత కీడు జరిగింతర్వాత హఠాత్తుగా లేచి సమస్యల్ని పరిష్కరింప బూనుకోవడం మన ప్రభుత్వానికి అలవాటై పోయింది. అంచేత గోటితో పోయేదాన్ని గొడ్డలితో ఎదుర్కొన వలసి వస్తోంది.

జీవన వ్యయం ఉవ్వెత్తున లేచిపోతోంది. నిరుద్యోగ సమస్య తీరలేదు. జనసంఖ్య పెరిగి పోతోంది. ఆహార ధాన్యాలకొరత తీరేదే కాదు. ప్రజలు నిత్యావసరాలను తీర్చుకోలేక కటు కటులాడుతున్నారు. రూపాయి విలువ తగ్గింపు ఎటువంటి సాయమూ చేయలేక పోయింది. ప్రజల అవసరాలను తీర్చలేని ప్రభుత్వం అసహాయత కొట్టొచ్చి నట్టు కనబడుతోంది. జనం ప్రభుత్వం మీద విరుచుకు పడుతున్నారు అంటే పడరూ మరి.

యువతరం ఆశలు, ఆశయాలు అందరికీ తెలుసు. అనాదినుంచి వాటికి తగిన గుర్తింపు లేకుండా పోయింది. కొన్ని అట్టడుగు భావాలతోను, పరిమిత మైవున్న ప్రాచీన సంస్కారంతోను, పురాతన నమ్మకాలతోను యువతరం పూర్తిగా ఒకప్రక్కకు నెట్టివేయ బడింది. కాలం దొర్లుతున్న కొద్దీ మనుషులు ఎదుగు తున్నారు. వారిమనస్సులు ఎదుగుతున్నాయి. వికాసానికి తగిన స్వాతంత్ర్యాన్ని అభిల షించడం సహజమే.

యువతరాన్ని సరిగ్గా అర్థంచేసు కున్నప్పుడు ఏ చిక్కూ రాదు. విద్యార్థులు, లేదా యువకులలో ఒక సమస్య ఉద్భవిం చిందీ అంటే దాన్ని ఆట్టేకాలం వాళ్ళు తట్టుకోలేరు. వెంటనే పరిష్కారం కోసం పథకాలు వేసేసుకుంటూంటారు. ఆరక్తంతో, అదిఎంతవరకు సాధ్యమవు తుందీ అనే ఆలోచనా శక్తి వుండదు. సమస్యమీద వురుకుతారు. విద్యార్థులు తేనెటీగల్లాంటి వాళ్ళు. కదిపితే చాలు ఒక్కపెట్టున లేచిపోతారు. మందలు తయారవుతాయి. అక్కడ నుంచి రభస ప్రారంభ మవుతుంది.


విద్యార్థులు అల్లరి చేస్తారు. అల్లరి విద్యార్థులు చేయకపోతే యింకెవరు చేస్తారు? అల్లరి చేయకపోతే వాళ్ళు విద్యార్థులే కారు. పాశ్చాత్య దేశాల ప్రభావం మన వాళ్ళమీద ప్రసరించిన కారణంగా జూని యర్లను భయపెట్టడం, ఏడ్పించడం వేధించడం లాంటి వున్నాయి. కాని, వాటికి అదుపు పరిమితి లేనపుడు విషమ పరిస్థితులకు దారితీసే ప్రమాదం వుంది. ఈ దుష్పరిణామాలకి గురవుతున్న విద్యార్థులు, ఇప్పుడూ వున్నారు. ఇక విద్యార్థినుల పైన విద్యార్థుల దురాగతాలు చెప్పనలవి కాదు. సహవిద్యలో లోపాన్ని కనిపెట్టి లోప రహితంగా దిద్ది ఆవిద్యను ప్రోత్స హించినా; వేర్వేరు విద్యాలయాలుగా విద్యాబోధన గరపినా ప్రకృతి సిద్ధమైన ఈ సమస్య ఎప్పుడూ వుండేదే. ప్రయో గాత్మకమైన పరిశీలన తర్వాత కొంత మేలు జరగటానికి అవకాశం లేకపోలేదు.

విద్యార్థులు దుష్ప్రవర్తనగా వ్యవహరి స్తున్నారు. క్రమశిక్షణా రహితులై పోతు న్నారు. వారి దురాగ్రహం దౌర్జన్యాలుగా రూపుదాలుస్తూ వుంది. తద్వారా అపార మైన నష్టం వాటిల్లుతూవుంది. దీని కంతకూ మూలకారణం ఎక్కడా అనేది ఒక్కసారి పరిశీలిస్తే ఇప్పటి తీవ్రతర పరి స్థితికి ఆదిమూలం కరతలామలకమవుతుంది.

వ్యక్తిగత సమస్యలతోపాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ వత్తిడులు విద్యార్థుల అల్లర్లకు దోహదిస్తున్నాయనా అనడానికి నిదర్శనాలున్నాయి. వాళ్ళూ మన పిల్లలే కదా వాళ్ళకోపం మనకు శత్రువుల్ని చేసేస్తే ఎలా? వారిని దిద్దడం మన కర్తవ్యం కదా! అయితే పొరపాటు ఎక్కడ జరి గింది? ఎక్కడ జరుగుతున్నది? ఒక్కసారి మొట్టమొదటి సంఘటనని పరిశీలిద్దాము.

కొన్ని వారాల క్రితం గ్వాలియర్‌లో ఒక విద్యార్థి ఒక రక్షణోద్యోగి చేత చావుదెబ్బలు తిన్నాడు. ఈ తీగ డొంక నంతా కదిలించింది. డొంకలో ముళ్ళన్నీ దేశవ్యాప్తంగా గుచ్చుకున్నాయి. చెలరేగి పోయిన విద్యార్థుల్ని అదుపులో పెట్ట డానికి ప్రభుత్వం ఒక తప్పుడు దారిని అనుస రించింది. ఈ విధమైన 'ప్రయోగం' విద్యా ర్థుల్ని మరింత రెచ్చి పోయేట్టు చేసింది. దీనివల్ల పోలీసులూ నష్టపోయారు. విద్యార్థులూ దెబ్బతిన్నారు. దేశమంతా అల్లకల్లోలంగా తయా రైంది. అనేక విధాలుగా ప్రజలకు నష్టం వాటిల్లింది. పత్రికా విలేఖర్లు కూడా యీ అల్లర్ల పర్యవసానానికి గురయిన ఉదంతాలున్నాయి. భరించరాని 'బంద్' లతో దేశం భవిష్యత్తు దెబ్బతింటుందను కొంటున్న ప్రభుత్వానికిది గోరుచుట్టు మీద రోకటి పోటు.

విద్యార్థులు క్రమశిక్షణ కుంటు పడిన ప్రవర్తనతో అల్లర్లు సాగిస్తున్నారన్నది నిజం. ఇవి ఒకోసారి మితిమీరి పోతు న్నాయి. జూనియర్ విద్యార్థుల్ని చితక తన్నడం, తోటి విద్యార్థుల్ని హింసించడం



విద్యాలయాలమధ్య శత్రుత్వాన్ని పూనడం ఉపాధ్యాయుల్ని, వార్డెన్లని, ప్రిన్సిపాల్స్‌ని చిత్ర హింసలకు గురిచేయడం ఎప్పుడూ ఎక్కడో చోట జరుగుతూనే వున్నాయి. ఇది భరించరాని నేరం. వీటివల్ల అమా యక మైన ప్రజలు కష్టనష్టాలకు గురవుతున్నారు. అదుపు ఆజ్ఞల్లో పెట్టుకో లేని తలిదండ్రులుచింతిస్తున్నారు.

దేశవ్యాప్తంగా విద్యార్థికల్లోలాల గురించిన లెక్కలు ఈవిధంగా చెబుతున్నాయి. 1963 నుంచి 66 ఆగస్టు వరకు 570. 1963—64 లో సంవత్సరానికి వంద చొప్పున పెరుగుతూ వచ్చాయి. 1965 నుంచి రెండువందలకు మించాయి వున్నాయి.


విద్యార్థులు ఇలా ప్రవర్తించడానికి గల కారణాలను బాగా లోతుగా ఆలోచించ వలసిన అవసరం ఇప్పుడెంతైనావుంది. ఇంకా మరిన్ని దారుణ పరిణామాలు ఏర్పడకముందేమేల్కొనాలి. లేదా 'మావోలు' మనకు ఆపని చేసి పెడతారు. ఇండో నీషియాలో వ్యవహారం మనకుతెలియని దేమీకాదు! ప్రపంచ పరిస్థితులు వేన్నె పరుస్తూ వున్నప్పుడైనా మనం జాగ్రత్త పడకపోతే ఎట్లా?

స్వాతంత్ర్యం రాకముందు, వచ్చింతర్వాతా, మరేకాలంనాడూ విద్యార్థుల కోర్కెల్ని తెలుసుకుని వాళ్ళకు తగిన సదుపాయా లని కలగ జేసింది లేదు. విద్యార్థులను గురించిన ప్రశ్న ఏ ప్రణాళికలోను చోటు చేసుకోలేదు. పైగా వాళ్ళమీద బండల్ని మోపడం మాత్రం జరిగింది. విద్యాభివృద్ధి పథకం కేవలం వ్యాపార దృష్ట్యానే నెరవేర్చ బడుతూ వుంది. ప్రస్తుత పరీక్షా విధానం, ప్రవేశ నిబంధనలు, అమితమైన ఫీజులు, ఇప్పటి విద్యావిధానం లోని క్రమశిక్షణ మీది ఆంక్షలు విద్యార్థుల్ని చాలా బాధిస్తున్నాయి. ఏవిధం గా చూసినా వాళ్ళకు స్వాతంత్ర్యం లేకుండా పోయింది. కలిగించే సదుపా యాలు పరిమిత మైపోయి వున్నాయి. ఆటలకు తగిన ప్రాముఖ్యత విద్యాలయాలు ఇవ్వలేక పోతున్నాయి. మైదానాలున్నాయా అంటే అవి ప్రభుత్వ కార్యాలయాల క్రింద సం అయిపోతున్నాయి. వ్యాపారరంగానికి అంకితమైపోతున్నాయి. ఇంక విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలకి చోటెక్కడ? క్రీడాస్థలమెక్కడ ? ఇప్పటి కాంగ్రెసు ప్రణాళిక విద్యార్థుల గురించి ఒక్క ముక్కనాన్నా చెప్పలేదు. పైగా నిరుద్యోగ సమస్య కట్టెదుట తాండవం చేస్తున్న ప్పుడు చదివీ ప్రయోజనం లేదనేభావం కూడా విద్యార్థుల్లో నాటుక పోయింది. విద్యాబోధనలో ప్రమాణం పడిపోయింది. విద్యాసంస్థల పరిపాలనలో లోటుపాట్లు ఎక్కువై పోయాయి. విద్యార్థుల ప్రథమ కర్తవ్యం విద్యార్జన. ఇది ఇప్పటి చరిత్రలో చిన్న చూపు చూడబడుతూ వుంది. విద్యాసంస్థల పరిపాలనలోవున్న లోపాలు విద్యార్థుల కందకుండా వున్నప్పుడే విద్యార్థులు బుద్ధిమంతులుగా కేంద్రీక రించి చదువుమీద ఆసక్తి చూపడానికి అవకాశముంటుంది. లైబ్రరీలు, లేబొ రేటరీలు లాంటివి కావలసినమేరకు నిర్వహించ లేక పోతున్నాయివిద్యాసంస్థలు. అధికసంఖ్య తోటి, వసతి సౌకర్యాలు లేక తరగతులు విద్యార్థుల్ని బంధితుల్ని చేస్తున్నాయి. గొర్రెతోకల్లాంటి జీతాల్తో 'విద్యాబోధ కులు' అవసరాల వత్తిడికి తట్టుకోలేక నిరసమైన బోధన చేస్తున్నారు.

పరిస్థితి కొంచెం కల్లోలంగా కన్పించి నప్పుడల్లా, ప్రతిపక్షాలు కలుగజేసు కుంటున్నాయి. దెబ్బతిన్నవిద్యార్థి లోకానికి ధైర్యం చెబుతున్నాయి. తమవైపుకు తిప్పుకుని తమ ప్రయోజనాన్ని సాధించు కోడానికి ఉపయోగించుకుంటున్నాయి. మన దేశంలో 'మావో'లు ఉద్భవిస్తున్నారు. పరిణామంగా 'రెడ్‌గార్డులు' బయలు దేరుతున్నారు. విద్యార్థులు తప్పుదారిపట్టి దురాగ్రహం పెంచుకున్నారు. ఇది సహజ రక్షణని కల్పించ లేక పోయినప్పుడు . రైనా అంతకంటే చేయగల్గింది ఏ వుండదు. ప్రభుత్వం , విద్యార్థుల శ్రే భద్రతలను కాపాడుతూ వారి దృష్టి చదువుల మీదకు మళ్ళించ డానికి త శ్రద్ధతీసుకోవాలి.

ఒక పిల్లవాడు అల్లరివాడై పోతేవాడ అంటే దానికి మొదటి కారణం త దండ్రులు, రెండు సహచరులు. ఆల యిక్కడాను. విద్యార్థి సంఘాలకు వ అభ్యుదయానికి తగిన సాధన సంప ప్రభుత్వం 'తలిదండ్రులు' గా అందజేసి లేకపోయింది. తన లేమి తనాన్ని తెలి చేసుకుంది. ప్రతిపక్షాలు విద్యార్థి స ఘాల కోర్కెల్ని తీర్చలేక పోయినా, 'స పరులు'గా కోపగించుకున్న వాళ్ళను త త్రోవకు త్రిప్పుకోడానికి ప్రయత్నిస్తు న్నాయా అన్నమాట నిజం. ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ లోని ఈ రాజకీయ ప్ర పక్షాలు అక్కడక్కడి విద్యార్థి సంఘాల తమ అధీనంలోకి తీసుకుని నాటక ఆడిస్తున్న మాట కూడా రూఢీ తేలిపోయింది. ఈ ప్రతి పక్షాలు పార్టీ టిక్కెట్లను కూడ అమ్మి వాటి లక్ష్యాల విద్యార్థి సంఘాలద్వారా నెరవేర్చుక జూస్తున్నాయా అంటే చాలా ఆశ్చర్య కరమైన విషయం!

దేశంలోని యువతరం ఆశయాల ఆదర్శాలు, నడవడిక చాలా కట్టు



తీవ్రంగా వుండాలి. భావి భారత పౌరు లని గొంతు చించుకొని ఉపన్యాసాలివ్వగానే సరిగాదు. మనదేశం భవిష్యత్తు ఇప్పటి యువతరం మీదే ఆధారపడివున్న మాట మరచి పోకూడదు. ప్రభుత్వం అనుసరించరాని పద్ధతుల్ని అనుసరించి విద్యార్థుల్లో వ్యతిరేకతను లేపి, రెచ్చగొట్టడం మంచిదికాదు.

మన స్వాతంత్ర్య సమరంలో విద్యార్థుల రాజకీయాల ప్రవేశంతో కల్గిన చైతన్యాన్ని ఎప్పుడూ విస్మరించకూడదు. స్వాతంత్ర్యానంతరం విద్యార్థుల ప్రసక్తికి బూజు పట్టి పోయింది. స్వాతంత్ర్యం వచ్చింతర్వాత విద్యార్థుల రక్తం చల్లబడిందని కళ్ళుమూసుకు కూర్చుంటే ఎప్పుడో ఒకప్పుడు మళ్ళీ అంతటి శక్తిని ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. విద్యార్థుల్ని రాజకీయాలకు ఎంత దూరంలో వుంచితే అంతమంచిది. వాళ్ళు అలా వుండాలి అంటే ప్రభుత్వం తన జాగ్రత్తల్లో తానూ వుండాలి.

ఇప్పుడీ విద్యార్థి సమూహం విజృంభించి ఎదురు తిరుగుతూన్నదీ అంటే దీని వెనక మరో కారణం కూడా కనిపిస్తూ వుంది. మన సాంఘికమైన కొన్ని ఆచార వ్యవహారాలు విద్యార్థులమీద వత్తిడి పెడుతున్నాయి. సంఘాన్ని ఎదుర్కోడానికి విద్యార్థులు నిత్యం పోరాడుతూనే వున్నారు. ఇప్పటి 'పెద్దలు' కోడలికపు రోజులు మరచిన అత్తగారిలా ప్రవర్తిస్తే లాభం లేదు. సంఘంతో తమకు గల

# విద్యార్థుల అల్లర్లు

ప్రాతినిధ్యాన్ని విద్యార్థులు ఎప్పుడూ అప్రమత్తులై పరిశీలిస్తూనే వుంటారు. అందుచేత ఒక్కసారి ఆత్మ విమర్శనం చేసుకోవడం అవసరం. అసలు మనరక్షణ శాఖను తప్పించి, ఏరంగంలో క్రమశిక్షణ నిల్చింది? స్వాతంత్ర్యానికి కొన్ని కొన్ని హద్దులుండడం మంచిదే. కాని, మరీ ముకుళితమై నియమితమై పోయివుంటే వాటిని ఎదుర్కోడానికి లేదా ఉపసంహరించుకోడానికి ఎల్లప్పుడూ ప్రయత్నం జరుగుతూనే వుంటుంది. ఈ విధంగా అప్పుడప్పుడూ ఊరకమైన విచ్ఛిత్తి ఏర్పడడం సహజం.

నాల్గో జాతీయ ఎన్నికల సమయం దగ్గర బడింది. ఇటువంటి సమయంలోనే యిలాంటి కలతలు లేవడం దురదృష్టం. క్రమశిక్షణమీద లెక్చర్లను మాని, గుండెలమీద చేయివేసుకొని యువతరాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని వారికి తగిన సహాయ సహకారాల్ని అందించి వాళ్ళకు మంచిమార్గాన్ని చూపేవిధంగా నయబోధన చేయడం ఇప్పుడు అందరిమీద వున్న పెద్ద బాధ్యత.


విద్యార్థుల దృష్టిని ఆటలమీద, తదితర సాంస్కృతికరంగాల మీద మరల్చడం ప్రథమ కర్తవ్యం. దానికిగాను తగిన సాధన సామగ్రి ప్రభుత్వం సమకూర్చిపెట్టాలి. విద్యాలయ ప్రవేశార్హతల్ని సులభతరం చేయాలి. విద్యా ప్రమాణాన్ని హెచ్చు చేసేందుకు ప్రయత్నాలు చేయాలి. పరీక్షా విధానంలో మార్పు తీసుకురావాలి. లైబ్రరీలు, లేబరేటరీలు విస్తృతంగా సమృద్ధిగా విద్యార్థుల అవసరాల్ని తీర్చేవిగా వుండాలి. అచ్చు పుస్తకాలు అవసరమైన ప్రమాణాన్ని అందుకునేవిగాను, విద్యార్థుల్లో మానసికవికాసాన్ని కలిగించేవిగాను వుండాలి. తరతమ భేదాలు లేకుండా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, తదితర విద్యాలయాలు సహజీవనాన్ని పెంపొందించుకో తగ్గ కార్యక్రమాలు ఏర్పరచుకోవాలి. విద్యార్థులు— ఉపాధ్యాయుల మధ్య సయోధ్య వుండాలి. అప్పుడప్పుడు క్రమశిక్షణ గురించి, విద్యార్థుల కోర్కెల సిద్ధ సాధ్యాల గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాసంస్థాధిపతులు, తలిదండ్రుల మధ్య చర్చలు జరుగుతూ వుండాలి. విద్యార్థుల్లో క్రమ శిక్షణ, మంచినడవడిని పెంపొందించగల బాలభట సంఘాలు, రెడ్‌క్రాస్, యన్.సి.సి., ఆర్.యస్.పి లాంటి వాటిని విస్తరింపజేసి విద్యార్థుల్ని సంఘ సేవా తత్పరులుగా చేయడానికి అవకాశాన్ని కల్పించాలి. ఇప్పుడు విద్యార్థులకి పోలీసుశాఖ మీదున్న కక్షను పోగొట్టడానికి వీరి మధ్య కొన్ని సాంస్కృతిక కార్యకలాపాలు, ఆటల పోటీలు ఏర్పరచి వారిలో ఈ విధమైన వ్యతిరేకతను అరికట్టాలి. ఈ సూచలన్నీ మన విద్యావేత్తల దృష్టిలో వున్నవే!

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేసిన సూచన ప్రకారం విద్యార్థుల సంరక్షకులు, విద్యావేత్తలు, ప్రభుత్వం కలిసి సమావేశాల్ని ఏర్పరచుకొని విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణల గురించి వెంటనే చర్చించుకోవడం, వెంటనే తగు పథకాలను ఏర్పరచుకోవడం ఉత్తమమైన పద్ధతి.

ఇటీవల యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ప్రతినిధులు, విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షులు, శ్రీ సి.డి. దేశ్‌ముఖ్ గార్లతో వందాగారు విద్యార్థుల ఆగడాలపైన జరిపిన గోష్ఠి సత్ఫలితాల నందిస్తుందనే ఆశిద్దాం.

ఇంత రభస జరిగిందాకా విద్యార్థుల బాగోగుల గురించి పట్టించుకున్న వాళ్ళు లేకపోయారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి జాయమూకులైనందుకు సంతోషం!

—ఒక పూర్వ విద్యార్థి





# ఆమ్రపాలి

మూలం. రామచంద్ర ఠాకూర్

అనువాదం ఆకెళ్ళ సీతారామం

### జరిగిన కథ

మగధరాజు బింబిసారునకు ఆమ్రపాలిని చేపట్టాలనే ఉద్దేశ్యంతో వైశాలికి వస్తాడు. పాలి భవనంలో ప్రవేశించి ఆమెను ఆకర్షిస్తాడు. పాలికి బింబిసారునిపై ప్రేమ జనిస్తుంది. మహానాముడు ప్రవేశ పుస్తకాన్ననుసరించి పాలిని దేశభ్రష్టను చేస్తాడు. బింబిసారుని వివాహం చేసుకున్న పాలికి తన తండ్రి నిర్ణయం తెలిసి [illegible] విషయము చెంతకు వస్తుంది. మహానాముడు [illegible]. చెలన బింబిసారుల వివాహాన్ని [illegible]. యుద్ధానికి సన్నద్ధులైన లిచ్ఛవీయుల్ని పాలి శాంతింపజేసింది. చెలన, సింహయుడూ పాలిని అనుగ్రహించమని బింబిసారుని కోరారు. బింబిసారుడు పాలి ఆహ్వానానికి వస్తాడు. పాలి వేటకరాజ నగరం విడిచి వెళ్ళిపోయింది. పదహారేళ్ళ [illegible] వేరైన పుత్రునికోసం పాలి ఆవేదన ఎక్కువైంది. పాలి ధర్మసభకు వెళ్ళింది.

## 23

ఇంతవరకు స్త్రీలు బౌద్ధ సంఘంలో భిక్షుణుల రూపంలో ప్రవిష్టులు కాలేదు. కాని గౌతమ బుద్ధుడు తన ఉపదేశాలలో స్త్రీలకు పురుషుల వంటి స్థానమునే ఇచ్చాడు. బౌద్ధ ధర్మంలో సాధ్వులు లేరని సింహుని వ్యంగ్యం. కాని శ్రమణుడు శాంతంతో జవాబిచ్చాడు.

'స్త్రీ పురుషులకు గౌతమ బుద్ధుడు, ధర్మము, సంఘము ఒకే విధంగా గౌరవింప తగినవి. అవి స్త్రీ పురుషు లిద్దరినీ ఒకటిగా భావించి శరణు ఇస్తాయి.'

సింహ లిచ్ఛవీయుడు మళ్ళీ [illegible] చెప్పాడు—

'కాని ఈ విషయం పాటికపుత్రుడు ఉంగీకరించాడు.'

శ్రమణుడు తక్షణం జవాబిచ్చాడు. 'అంటే ఈ పంథ అపూర్ణం.'

శ్రమణకుని ఈ వాక్యము ఇప్పటివరకు [illegible] కూర్చున్న పాటికపుత్రుని జ్వలింపజేసింది. అతడు ఉగ్రుడై అడిగాడు: 'నీవు ఎవరివి, ఎవరియెదుట అపూర్ణుడని అంటున్నావో నీకు తెలుసునా?'

పాటికపుత్రుని ఈ ప్రశ్న వినడంతోటే అతన్ని ప్రశంసించేవారు చెవులు చిల్లులు పడేలాగ కోలాహలం చేశారు. పాటికపుత్రుడు మహాత్మ్యాన్ని అభినయించి అందరూ శాంతంగా ఉండండని సూచించాడు. అప్పుడు బాహ్య శాంతము, మందహాసముతో యువకుని వైపు ఇంచుక వాత్సల్యంతో నిండిన, నేత్రాలతో చూసి చెప్పసాగాడు. 'అబ్బాయీ ధర్మము కేవలమూ బుద్ధి వాదముతో నడవదు. బుద్ధివాదమే ముఖ్య మయినచో ఈ మహాపరాక్రమవంతుడైన సింహ లిచ్ఛవీయుడు ఈ సభలో నా పక్షములో ఉండడు.'

శ్రమణుడు శాంతముతో ఉత్తర మిచ్చాడు. 'ఏ ధర్మము పూర్ణమో అపూర్ణమో ఎవడెరుగును? సింహలిచ్ఛవీయుడు బుద్ధితో చూస్తాడో లేదో? అతడు నీకు శాశ్వతమైన అనుయాయుడని మాత్రం ఎవడు చెప్పగలడు?'

'నేను నా ధర్మానుయాయులను గురించి తర్కించడానికి రాలేదు. నా ధర్మాన్ని గురించి చెప్పడానికి వచ్చాను. మీ శాక్యముని మిథ్యా ప్రభావం చేత ప్రభావితులైన ఈ నిర్దోషులు, నిర్మల హృదయులు అగు లిచ్ఛవీయులకు నీవెంత అసత్యవాదివో, పాటికపుత్రుని మార్గం ఎంత సత్యమైనదో బోధింప గోరుతున్నాను. వెర్రులైన ఓ బ్రాహ్మణుడా, నేను నిన్ను కాదు, నీ తథాగతుని [illegible] గోరుతున్నాను. మంచిది, విను— సామాన్య మానవుడు లౌకిక పారలౌకిక వస్తు [illegible] చేసుకుంటే ఈ భగవానుని బుద్ధివాదం తప్పకుండా నిర్వీర్యమవుతుంది.'

శ్రమణుడు కళ్ళు మూసుకొని గంభీరంగా మాట్లాడాడు. 'బుద్ధిమంతుడున్నూ, చతురుడు అయిన పురుషుడే ధర్మప్రవర్తకుడు కాగలడని భగవానుడు నిజం చెప్పున్నారు.'

మాణవ లిచ్ఛవీయుడు మళ్ళీ నిలబడి ఆవేశంతో అన్నాడు—'నీ భగవానుడు చెప్పిన దాన్ని నీవు తిరిగి చెప్పు. దానికిపూర్వమే, మా భగవానుడు పాటికపుత్రుడు చూపగల చమత్కారం వంటి ఒకటి రెండు చమత్కారాలను నీ భగవానుడు చూపించనీ, నీ భగవంతుడెంత పూర్ణుడో, మహాత్ముడైన పాటికపుత్రుడెంత అసంపూర్ణుడో అప్పుడు చూడగలం.'

మాణవ లిచ్ఛవీయుని వంటి ఇతర అంధ విశ్వాసంగల భక్తులు నవ్వారు. సభ అంతా కోలాహలం వ్యాపించింది. దీనివల్ల పాటికపుత్రుని ఆవేశం ఇనుమడించింది. అతడు శ్రమణుని తరిమివేసి నేటి సభను జయించడానికి తన స్థానంలోంచి లేచి ఉచ్చ స్వరంతో అన్నాడు—'లిచ్ఛవీయులారా, నేడు మీ యెదుట ఈ బాలునీ, ఇతని భగవంతునీ వాదానికి ఆహ్వానించి ఇతని భగవంతుడిక్కడ ఎన్ని చమత్కారాలు చూపించగలడో దానికి రెట్టింపు చమత్కారాలు నేను చూపించ గలనని చెప్తున్నాను. ఇలా చెప్పిన తర్వాత అతడలాంటి ఆవేశంతోనే యువక భిక్షువుని వైపు తిరిగి అన్నాడు—'నీ తథాగతునితో చెప్పు—మాటల ఆటలాడి తర్కములను ఇటుఅటు త్రిప్పడంలో అతడు ఎనిమిది సభలను[1] జయిస్తూ తిరుగుగాక. కాని పాటికపుత్రుని ఎదుటికి వచ్చి చమత్కారం చూపినప్పుడే వారికి ఈ వీరపురుషులకు ఏ పంథ ఎంత అపూర్ణమైనదో విశ్వాసం కలుగుతుంది.'

అప్పుడే పాటికపుత్రుని గోష్ఠి అయిన జయనాదం చేశారు—'పాటిక పుత్రునకు జయము, మహా సిద్ధ పురుషునకు జయం!'

సభలోని కోలాహలం శాంతించిన తర్వాత నిశ్చల శ్రమణుడు ఎప్పటి శాంతంతో,

---

1. ఎనిమిది సభలు:

క్షత్రియ, బ్రాహ్మణ, గృహపతి, శ్రమణ చతుర్మహారాజిక, త్రాయంత్రింశ, మార, బ్రహ్మ పరిషత్తులు, ఈ ఎనిమిది విధములగు, సభలు బౌద్ధులు అంగీకరించారు.

ప్రసన్నతతో అన్నాడు— "పాటికపుత్రా, నేను నా భగవంతుని వైపు నుండి నీ పిలుపు అంగీకరిస్తున్నాను. ఏ మార్గమెంత అపూర్ణమయిందో నిర్ణయించడానికి నేను ఆయనను ప్రార్థిస్తానని మీ యెదుట వాగ్దానం చేస్తున్నాను. మాణవ లిచ్ఛవీయుని చెంత కూర్చున్న పాటికపుత్రుని అంధభక్తుడు సునక్షత్రు డన్నాడు—'దానితో పాటు ఈ భగవంతునితో, శాంతిపూర్వకంగా అందరి ప్రాణాధికారాలనూ స్వీకరించాక అతని పంథ దుర్బలుల ధర్మంగా సిద్ధమైనదని చెప్పు"

సునక్షత్రుని మాటలచే ప్రోత్సాహం పొంది అవకాశాన్ని పురస్కరించి మాణవ లిచ్ఛవీయుడన్నాడు—'శాక్యముని స్వయంగా ఈ విషయం బాగా ఎరుగును. అందుచేతనే పాప మాయన క్రోధ, మోహ, మాత్సర ముల ప్రహారాల నెంతో సహించి ఒకగ్రామం నుండి మరొక గ్రామానికి తిరుగుతున్నారు!

పాటికపుత్రుని దగ్గర కూర్చున్న వృద్ధుడొకడు దీన్ని కూడా మించి అన్నాడు— 'సోదరులారా, చేతులు, శాస్త్రము, భాగ్యము వీనితో రాజ్యత్యాగం చేసిన క్షత్రియుడు పౌరుష హీనుడుకాడా? కాషాయం ధరించి నంతమాత్రాన ఆ దౌర్బల్యం పోతుందా? అట్టి వారి శిష్యులు అట్లే నిర్వీర్యులవడంలో ఆశ్చర్యమేముంది?'

వెంటనే సునక్షత్రు డన్నాడు— 'ఇతని భగవానుడు ప్రపంచంలో జీవితం దుఃఖము, తుచ్ఛము, కలుషు—అని చెప్పాడు. తెలిసిందా వీరలిచ్ఛవీయులారా, జీవితం కలుషమైనది. అరే, ఆమ్రపాలి ఇక్కడుంది. జీవితము కలుషమయిందా అని ఆమె నడుగు.'

అందరి దృష్టి ఇంతవరకు మౌనంగా కూర్చొని ఉన్న ఆమ్రపాలి వైపు పోయింది. పాలి ఉపేక్షతో ఆ వృద్ధుణ్ణి అడిగింది— 'మీ ధర్మసభలో స్త్రీలకు మాట్లాడే అధికార ముందా?'

'అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చే అధికారం అవశ్యమూ ఉంది' అని సునక్షత్రుడు వ్యంగ్యపూరిత స్వరంతో అన్నాడు. పాలి కూడా ఈర్ష్యాభావం చూపి అతని వైపు నుండి దృష్టి మళ్ళించి పాటికపుత్రుని వైపు ముఖంపెట్టి అడిగింది—'పాటికపుత్రా మీరు ప్రపంచాన్ని ఏమనుకుంటున్నారు?'

పాటికపుత్రుడు తక్షణం సమాధానమిచ్చాడు— 'ఈబాలుని _ భగవానుడేమను కొంటున్నాడో, అదికాదు..'

పాలి కోపించి, తన శక్తినంతా చేర్చి అంది "లిచ్ఛవీయులారా, ఏ ధర్మసభలో హాస్యము, వ్యంగ్యము, అవమానించు వృత్తి ప్రధానమో, ఎక్కడ తన విజయముకంటె ఇతరులను ఓడించు ధ్యానమధికమో, ఎవరు వైశాలి వంటి నగరములో, లిచ్ఛవీయ సంథాగారము నందు ధర్మము, సంప్రదాయము, స్త్రీపురుషులు, ఉచ్ఛనీచములు—వీని భేద భావమును చర్చింపనుండిరో, వారికి జీవితము పశువులు, పక్షుల కంటె కీటము కళ్ళవలె కన్పించును. అలాగే కనిపిస్తుంది. అటువంటి సమయంలో ఆ జీవితాన్ని సుఖమనుకోవాలా లేక దుఃఖమనుకోవాలా?

ఇది స్పష్టంగా పాలి పక్షపాతం. వై కేవలమూ రాజ కార్యకారిణి పరిషత్తు ముఖ్య సమయాలలో వస్తూ ఉంటుం నేడు ఆమె ధర్మ సభకు వచ్చినప్పుడు జ లకు విస్మయంతోపాటు ఆకర్షణ కూ కలిగింది. ఆమె మాటల కంటె ఆ దేహం అనేకమంది రసికుల సుప్తవృత్తు మేల్కొలిపింది. పాటికపుత్రుని పిలుపున బౌద్ధ భిక్షువులు ఓడిరని అతని శిష్యు విజయోన్మాదంతో గర్విస్తున్నారు. ఆమ్రపాలి వాణి విని శాంతించారు. మిథ వాదం చేయవద్దను భగవానుడు తథాగతు ఆజ్ఞానుసారం బౌద్ధభిక్షువులు ధర్మసభక నమస్కరించి పోసాగారు. పాలి కూడా వాళ్ళ



వెనకనే పోసాగింది. కాని జనులు పెక్కు దినముల తరవాత పాలిని నేడు చూశారు. ఆమెను ఆపడానికి రసిక శిష్యవీయుగణం ధర్మసభ విడిచి ఆమె వెంట వెళ్ళి ఆమె మార్గాన్ని అవరోధించి నిల్చారు.

కొన్ని క్షణాలయ్యాక, మళ్ళీ పాలి ధర్మసభలో ప్రవేశించింది. ఆమె నృత్యం చేయ్యడానికి సిద్ధమయింది. జనులు నర్తకి ఆమ్రపాలిని అధికంగా మన్నిస్తారో లేక మహాత్ముడు చతురుడు అయిన పాటక పుత్రుని మన్నిస్తారో చూపించడానికి ఆమె సిద్ధపడింది. ధర్మసభలో ఎంతమంది వ్యక్తులున్నారో, వారికి రెట్టింపు మనుష్యులు ఒక్కసారి ఉప్పెనలాగ సంఘాగారంలో పాలి నృత్యం చూడడానికి ఉట్టిపడసాగారు. పాలి నృత్యమే నిజమైన చమత్కారం! పాటకపుత్రుడు ఈ విషయం చక్కగా గుర్తించాడు. తన అనుచరాలను వారి ప్రియ వస్తువు నుండి లద్దగించుట లాభము కాదని ఆతడా నృత్యమునకు వారి ననుమతించాడు.

పాలి ధర్మసభలో నాట్యోత్సవ నాదం ధ్వనించింది. కాని ఆమె కళ్ళు సంఘాగారం నుండి దూరంగా పోతున్న ఆ భిక్షువుమీదనే ఉన్నాయి..

జీవితం సుఖమా లేక దుఃఖమా అన్నది ధర్మప్రవర్తకుడే ఎరుగుదురుగాక!.. కాని యిది జీవితము నృత్యము చేయుచున్న పాలి, అనుయాయులను ఆనందింపజేయు పాటకపుత్రుడు, సంసారంలో ఉండి సంసారానికి దూరంగా ఉండు ఆ వృద్ధభిక్షు కులము.....

* * *

పాలి కళ్ళు విడువబడ్డాక ప్రభాతమై పోయింది. సునేత్ర వచ్చి పిలిచి ఉండకపోతే ఆమె యింకనూ నిద్రపోతూనే ఉండేది. నిన్న సంఘాగారంలోని నృత్యం ఆమె కెంతో అలసట కలిగించింది. సునేత్ర కేకవల్ల ఆమె ఎర్రని కళ్ళు విచ్చాయి కాని, రోషం కూడా ఎక్కువయింది. అయినా, సునేత్ర చెపుతూనే ఉంది—

'దేవి, మేల్కొన్నారా? ... వారు...వ...? అతడు..'

'అతడెవరు? మూర్ఖురాలా, సరిగా చెప్పలేవా?'

'అమ్మా, ఆ పాటకు సుందరుడైన యువ భిక్షువు వచ్చి యున్నాడు కదా, ఆతడు నేడు మన యింటికి భిక్ష తీసుకోడానికి వచ్చాడు.'

# ఆమ్రపాలి

'భిక్షమడగడానికా? అయితే మూర్ఖురాలా, ఇక్కడికెందుకు వచ్చావు? వెళ్ళి ఆతన్ని లోపలికి పిల్చుకురా.'

'ఆయన మహాలులోనే ఉన్నారు. నృత్య భవనంలో ఆసీనులై ఉన్నారు.'

'అయితే, నా రాకకు ఉండమను, భిక్ష నివ్వడానికి ఏర్పాటు చెయ్యి'

'ఏర్పాటు చేశాను.'

'అయితే...నన్నెందుకు లేపావు? వెళ్ళు, ఆయన దగ్గర నిలబడు. నేనిప్పుడే వస్తాను.'

ఇలా అని పాలి వేగంగా లేచింది. ఎన్నో సంవత్సరాలకి వెనక ఒకనాడు ఉదయనుడు వచ్చినప్పుడు కూడా ఆమె ఇలాగే తొందర పడింది. ఆనాడు కూడా ఆమె ఇలాగే ప్రయత్నించ సాగింది. ఈ యువక భిక్షువునకు ఏది నచ్చునో, ఏది నచ్చదో అను ఆలోచనలో మునిగి ఉండగా అర్ధజాము గడచి పోయింది.

మహాభవనానికి వచ్చినప్పుడు ఆమె సాధారణమైన వస్త్రాలు ధరించింది. ఆమె లాగే, ఆతని శరీరాన ఒక సాధారణమైన ఆసనం మీద దృష్టి వాల్చి కూర్చున్నారు. పాలి ముఖంలో మందహాసం తెచ్చుకొని నమస్కరించింది. నేడు ఆమె కన్నింటి కంటె అధికమైన ఆశ్చర్యం కలిగించిన విషయమే మనగా ఆతడు నేడొక భిక్షుకునితో వచ్చాడు. పిలవనిదే ఎవరింటికీ పోని వృద్ధభిక్షువు ఆమె యింటికి నేడు పిలవకుండనే వచ్చి కూర్చున్నాడు. పాలి ఒక ఆసనం మీద కూర్చుంటూ మందహాసం చేసి అంది—'భిక్షు, నేడిక్కడికి ఎలా వచ్చావు? ఇది నర్తకి ఇల్లు కదా?'

'ఎరుగుదును.'

'ఏ మెరుగుదువు?'

'నీవు ఏమై ఉన్నావో, అది కూడా.'

'నీ ధర్మము ప్రజల అంతరంగ విషయాలను కూడ తెలిసిన, ఆజ్ఞాపించునా?'

'లేదు, కాని మనుష్యుని ఉద్ధరించ దానికి ఈ విషయాలు తెలుసుకోవడం అవసరమైతే వాటిని తెలుసుకోవడంలో తప్పు లేదు.'

''అయితే, నీవు నన్ను ఉద్ధరించడానికి వచ్చావా?''

'నీ ఉద్ధరణం నీ సంకల్పశక్తులు, కర్మలు, బుద్ధి—వీనిపై గల శ్రద్ధపై ఆధారపడి ఉంటుంది. నేనిప్పుడు నిమిత్తమాత్రం అవడానికి వచ్చాను.'

'ఇప్పటివరకు నన్నెవరూ జయించలేదు. కాబట్టి ఈనాడు నను జయించు కోరిక కలిగినదా?'

'కోరిక వుంటేనే నిన్ను జయించడం కష్టం కాదు. శాంతంతో వెలువడిన విమలుని యీ వాక్యం విని పాలి అదిరిపడింది. కాని సంభాషణలో ఆమె తరుణత, ఉత్సాహం తగ్గలేదు. ఆమె నవ్వింది.

'నన్నా, ఇంత పెద్ద ఆమ్రపాలినా?'

'అవును. ఇతరులను ఆనందింపజేయ యత్నించు వానిని జయించుట కష్టమని ఎవడంటాడు.?'

పాలి కొంచెం చలించింది. యువకుని ఈ ప్రశ్న ఆమెకు అర్థం కాలేదు. అప్పుడు మందస్వరంతో అంది— 'నేను ఇతరులను సంతోష పెడతాను. సంతోష పెట్టడానికి ప్రయత్నించను.'

'ప్రయత్నిస్తావు. లేకుంటే, ఇంత సంపత్తి కలిగి అయిన నర్తకివై ఒక భిక్షుకుని ప్రసన్నుని చేయడం కోసం అన్ని అలంకారాలు విడిచి అలాటి సాధారణమైన వస్త్రాలలో వచ్చి యుండవు.'

పాలి కలత పడింది. కాని కొంచెము సేపు ఆగి నవ్వుతూ అంది—'భిక్షు, నిన్ను ప్రసన్నుని చేస్తే నాకేమి లాభం కలుగుతుంది? నీవు నా పుత్రునితో సమానుడవు.'

'నేను కూడా నిన్న రాత్రి నుండి అదే ఆలోచిస్తున్నాను. నేను మీ కుమారుణ్ణయితే ఎంత బాగుండునని.'

'నా కుమారుడా?' అని పాలి ఒక్కసారిగా ఆవేశంతో అంది. ఆమె హృదయం ఆనందంతో ఊగిపోయింది. కాని క్షణికమైన ఆ ఆవేశం శాంతించింది.

'నా పుత్రుడా? నర్తకి పుత్రుడా? అయితే బాగుండునా? కాదు, కాదు, భిక్షు, నీ మస్తకం..కాదు..కాదు.. యువకుడా, నీవు పొరబడుతున్నావు.'

భిక్షువు తలయెత్తి పాలివైపు చూస్తూ అన్నాడు—'నిజము చెప్తున్నాను. ఏమంటే, పుత్రునకే తల్లిని ఉద్ధరించడానికి ఎక్కువ అధికారముంది.'

పాలి కంటి కొనలు అశ్రుపూరిత మయ్యాయి. వాటిని దాచడానికి వ్యర్థ ప్రయత్నం చేసి పాలి వ్యంగ్యంగా అంది— 'శ్రమణా, సంవత్సరాలకు ముందు ఒక సన్యాసి నన్నుద్ధ

రించడానికి నా దగ్గరకు వచ్చాడు. కాని మొదటి దినమే అతడు కాషాయ వస్త్రము లను విడిచి పెట్టాడు. రెండవనాడు నన్ను వివాహమాడడానికి సిద్ధపడ్డాడు. మూడవ నాడు చనిపోడానికి తయారయ్యాడు. చివ రకు నన్నుద్ధరించడానికి వచ్చిన ఆ సన్యాసిని నా రథం మీద కూర్చుండ బెట్టుకొని అతని యింటికి, అతని భార్య వద్దకు పంప వలసి వచ్చింది.'

'కాషాయవస్త్రాలు ధరించినంత మాత్రం చేతనే సన్యాసి అయితే, నీవీ వస్త్రాల నన్నిం టినీ ధరించి, నిర్ధనులకు ఆదర్శం కాగలవు.

'అంటే, నేను నిర్ధనులకు ఆదర్శం కాననియేనా'?

'నీవెవ్వరికీ ఆదర్శంకావు. నీ వెవరికీ ఆరాధ్యదేవివి కాలేవు.'

'నేను ...నేను, దేశనర్తకిని. ఎవరికీ ఆరాధ్యదేవిని కాలేనా?''

'ఈ ప్రశ్న నీ అంతరాత్మ నడిగి చూడు. నీవు దేశనర్తకివై ఎంత దుఃఖానికి, ఎంత ద్వేషానికి, దయావిహీనమైన ఎన్ని హత్యలకు కారణమై ఉన్నావో? నర్తకివై నీ వెందరి జీవితాలతో ఆటలాడావో? భర్తను భార్య నుండి, పుత్రుని తలిదండ్రుల నుండి రాజును సింహాసనం నుంచి, వీరుల నెందరినో వారి కర్తవ్యం నుండి విముఖుల్ని చేశావు. అట్టి సమయంలో, నీ వెవరికయినా ఆరాధ్య దేవి వవుతావా?... ఇంత పాటుపడినా, ప్రయ త్నించినా నీకు ఈ వయస్సునందైనా శాంతి లభించిందా? జీవిత సుఖం ప్రాప్తించిందా? నీ అంతరాత్మ నడిగిచూడు.'

పాలి విస్మయంతో విమలుని చూస్తూ అంది—

'సుఖమని చెప్పబడగల వస్తువేదీ ప్రపం చంలో లేదు.'

'తథాగతుడూ అలాగే చెప్పాడు.'

'అయితే, ఈ తథాగతుడు బుద్ధుడి నేను ఒకే కోటికి చెందిన వాళ్ళమా?'

'ఇంతవరకు కాదు. కాని, నీలో ఆ కోటి వరకు చేరగల శక్తి ఉంది.'

'అనగా, నీవు నన్ను సన్యాసినిని చేయ డానికి వచ్చావా?...మార్గం తప్పుతున్నావు భిక్షుకా. నేను నీతో వాదం చేయగోరడం లేదు. నీవు గార్హ్యాశమంలో ఏ దేశం వాడవు? ఎవరి పుత్రుడవు? దయచేసి చెప్పు.

'అమ్మా, నిర్వాణప్రాప్తికి భూతకాలం స్మరింప నవసరంలేదు. భవిష్యన్ని యోచించి దుఃఖము, దుఃఖం కలగడానికి కారణాలు, దుఃఖాని కంతము బుద్ధుని ద్వారా చేయ బడిన ఎనిమిది విధాలైన ఆర్యమార్గములు ఈ నాలుగు సత్యాలను తెలుసుకొని వాటి ననుసరించి నడుచుకోవలసి ఉంది. దాని లోనే సుఖముంది. నేను దీనినే బోధించ డానికి వచ్చాను.'

పాలి విమలుని మాట ధ్యానంతో విం టోంది. ఏదో ప్రచ్ఛన్నానందం ఆమె హృదయంలో ఉప్పొంగింది. లేచి అతన్ని ముద్దు పెట్టుకోవాలనే కోరిక క్షణక్షణం ఆమెకు కలుగుతుంది. ఆమె హృదయంలో వాత్సల్య ధార ప్రవహింప సాగింది. సన్యాసి చెప్పిన తెలివైన సత్యమైన మాటలు ఆమెకు నచ్చడంలేదు. అయినా, సన్యాసి మాట లాడుతూంటే, పాలి దాని యెడల అంతగా వివాదం విరోధం చూపడంలేదు. పుత్రప్రేమ, అందుండి ఉదయించిన విహ్వ లత ఆమెను తలకిందు చేశాయి. సన్యాసి భూతకాల విషయాలు చెప్పలేద మౌనం చెప్పాడు. భవిష్యన్ని గురిం పెట్టి ఆమెకు నాలుగు సత్యాలు డానికి సిద్ధపడ్డాడు. విమలుడు హంగా పాలిని ఉద్ధరించడానికి వచ్చా


'కాని, నన్నుద్ధరించాలని వ నీకెలా తోచింది?' అని పాలి వినరి !

'నీకు దుఃఖము, అశాంతి ఉన్నా

'ఇది నీ వెలా ఎరుగుదువు?'

'నే నిది చెప్పడానికి సిద్ధంగా ఇది నాకు నీ వాణిలో, వ్యవహారంలో హాసంలో, కోపంలో కన్పిస్తోంది. జీవితంలో నిజమైన సుఖం ఎవడూ ఎవడెరుగునో వాని నెవడూ అర్థం గోరడు. కేవలం నీ వంటి వారే తెలుసుకోగలరు. జన్మించుట జన్మించి జీవించుట దుఃఖం, జీవిం ఛించుట దుఃఖం.. ఈ దుఃఖ నడుస్తూనే ఉంటుంది. మో




బలము మరియు శక్తి కోసం!
పాలు
కోకో
మాల్ట్
పంచదార
Bournvit
HE IDEAL FOOD DRI
OR STRENGTH AND VIGO
బోర్న్విటా పోషకత్వమునను సముచితమైనది.
కండరములు మరియు టిష్యూలను బలపరచుటకు ప్రోటీనులు,
బలము మరియు శక్తి కోసం కార్బోహైడ్రేట్లు, ఎముకలను
దృఢముగా చేయుటకు ఖనిజ లవణములు మరియు ఆరోగ్యమునకు
అతి ముఖ్యమైన విటమిన్లు మీకు లభించును. బోర్న్విటా
తయారు చేసుకోవడం సులభం మరియు అది రుచిగా కూడా నుండును.
క్యాడ్బరీస్ బోర్న్విటా
BENSONS/1-CP-29

తృష్ణలో చిక్కుకున్న ప్రాణి ఒక జన్మ నుండి మరొక జన్మకు పరుగెత్తుతూ ఉంటుంది. దీనికంతంలేదు. అంతము కేవలం తథాగతుడు పొందాడు. అతడు నీకు సాక్షాత్కరించినప్పుడు నీ దుఃఖము, అశాంతి అంత మొందుతాయి. అమ్మా, తథాగతుని శరణు కోరు. అతని శరణమందే నీకు నిజమైన శాంతి, సుఖం లభించగలవు.తథాస్తు!,

ఇలా అని, విస్మిత అయిన పాలి నాశీర్వదించి విమలుడు తన సంగడి భిక్షుకుని తీసుకొని వెళ్ళిపోయాడు. అతడు వెనక్కి చూడలేదు. ఆగనూలేదు.

పాలి ద్వారం దగ్గర నిలబడి శ్రమణుని వీపు చూస్తోంది. ఆమె పెదవులు మెల్లగా కంపించాయి—

'నేను చింతతోటే, అశాంతితోటే ఉన్నానని నీవెలా తెలుసుకున్నావు? అజ్ఞానీ, శ్రమణా?... మోహమంటే ఏమిటి?, మాయంటే ఏమిటి? తల్లి అంటే ఏమిటి? నీ తల్లి లభిస్తే ఆమె అటువంటి పుత్రుణ్ణి ఎలా దూరం చేసిందో, దూరంచేసి ఆమె ఎలా జీవించగలిగిందో అడిగి ఉందును.'

పాలి కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి. ప్రాతఃకాలం మధ్యాహ్నంగా మారింది. మధ్యాహ్నం సాయంత్రమయింది...కాని, పాలి అంతరాత్మ ఈ ప్రశ్ననే అడుగుతోంది. అడుగుతూనే ఉంది!

* * *

ఇది ఆమ్రవృక్షం. ఇక్కడి నుండే ఆమ్రపాలి మొట్టమొదట ప్రపంచాన్ని చూడడానికి ఆరంభించింది. దీని ఛాయలోనే పాలి ప్రతి సంవత్సరం లిచ్ఛవీయులకు సమస్త వజ్జీయులకు తన నృత్యప్రయోగం చూపించింది. నేడు ఆ ఆమ్రవృక్షం క్రిందే మహాకప్పినోస్థవిరుడు విరాజిల్లుతున్నాడు. అతడు గౌతమబుద్ధుని కంటె వయస్సులో పెద్దవాడు. భిక్షుణీలకు ఉపదేశించుటలో గొప్పవక్త అని తలంపబడువాడు. అతని చెంతనే పియంబహోస్థవిరుడు, ఇతర వయోవృద్ధులైన భిక్షుకులూ కూర్చున్నారు. అక్కడ వాళ్ళను కలుసుకోడానికి కోసల నుండి మనోరథం పూర్తి చేసుకొనేవారూ, బ్రాహ్మణ గ్రామం నుండి పెక్కుమంది బ్రాహ్మణులూ వచ్చారు. అగ్నిపూజకులూ, సాధువులూ గౌతమబుద్ధుని ఉపదేశాలకు విరుద్ధంగా అర్థం చెప్పి ప్రజలకు విరుద్ధ మార్గాలను చెప్ప నారంభించారు. వారు ప్రజలను అశ్వమేధము, పురుష మేధము అను యజ్ఞాలు చేయించడానికి అనేకవిధాల ప్రోత్సహిస్తున్నారు. గౌతమబుద్ధుడు అటువంటి హింసాపూరితాలైన యజ్ఞములకు విరుద్ధంగా ఉగ్ర ప్రచారం చేశాడు. దీనివల్ల బుద్ధానుయాయులైన బ్రాహ్మణుల ఎదుట ఒక పెద్ద సమస్య నిల్చింది. ఇంత సమయం గడిచిపోయినా దూరం నుండి వచ్చిన సత్పురుషులకు నిరాశ కలిగించకుండడానికి 'మహాకప్పినో' ఇప్పటివరకు ఉపదేశమివ్వడానికి అక్కడ కూర్చున్నాడు. రాత్రియందలి నీరవతా వాతావరణం మందంగా వెలుగుతున్న కాగడాల వల్ల ఎక్కువ గంభీరమవుతోంది. ఆ నీరవతను భేదిస్తూ మహాకప్పినో స్థవిరుని గంభీర ప్రేరణాప్రద స్వరం హృదయంలో ఒక విచిత్రమైన ప్రశ్నను కలిగిస్తోంది.

రథం ఆపి పాలి కొంతసేపటి వరకూ స్థవిరుని ఉపదేశాన్ని వింటూ ఉంది. ఆమె కాళ్ళు ముందుకు సాగుతూ అకస్మాత్తుగా ఆగిపోయాయి. కొంచెము సేపు ఆగి ఆలోచిస్తూ ఉంది. కాని మళ్ళీ సాహసం కూడగట్టుకొని శీఘ్రంగా శ్రోతల దగ్గరనుండి స్థవిరుని ఎదుటికి వచ్చి ఆయనకు నమస్కరించింది. శ్రోతలు ముఖం త్రిప్పి పాలినొకసారి చూశారు.

ఆసమయంలో దుఃఖాల పాలైన ఏకాకిని స్త్రీ ఎవ్వతె అయినా అక్కడికి వస్తే ఆశ్చర్య పడడానికి కారణంలేదు. కాని నేడు పాలి ఈ విధంగా రావడం తప్పక మైనదే. మహాకప్పినో ఆమెను శాంతియుత నిర్మల మందహాసం దించాడు. గౌతమబుద్ధుని కూడా బుద్ధమయులుగా తో పాలి గోప్యతనం శిథిలమైంది. అదృశ్యమైంది. ఆమె తన నిరాశ సంకోచాలనూ మరచిపోయింది. ఆ! ఆమె స్థవిరుని చరణముల దగ్గర కూర్చుండి విలపించి అంది—

'ప్రభూ, ఆ యువక సన్యా డున్నాడు?'


బ్రాహ్మణ శ్రోతలు అదరిపడ్డా లేని కొందరు భిక్షువులు ప్రకాశంలో అంధకారాన్ని చూడసాగారు. కాని మౌనంగా ఉన్నారు. స్థవిరుడు స్నేహ స్వరంలో అడిగాడు—

'ఎవరి మాట అడుగుతున్నావు? యువక భిక్షుకులు చాలమంది ఉన

'నన్నూ, నా హృదయాన్నీ, తాన్నీ ఉద్ధరించడానికి పిలవకుండ యింటికి వచ్చిన అతడు....'

'ఆచార్యా, ఈమె విమల గురించి అడుగుతోంది' అని భిక్ష పాలి యింటికి వెళ్లానని చెప్పిన భి ఇంతలోనే అకస్మాత్తుగ అన్నాడు.

(స



# వారఫలం

**4-11-1966 శుక్రవారం మొదలు 10-11-1966 గురువారం వరకు.**

**మేషం :** వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సామాన్యంగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడంవలన కార్యభారం పెరుగుతుంది. ఉద్యోగంలో అవస్థమీది అనుభవం మరొకరిది కావచ్చు. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలించగలవు.

స్త్రీలకు—స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**వృషభం :** భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బుమీద ఆధారపడి నూతన వ్యవహారాలు ప్రారంభించడం తగదు. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సాంఘిక కార్యక్రమాలకు మార్గాలు వస్తాయి. అలంకార వస్తువులు కొంటారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

**మిథునం :** కొన్ని వ్యవహారాల్లో మీరు భవిష్యత్తును ఆలోచించడంవలన ప్రస్తుతం పొందవలసిన లాభాన్ని పొందలేకపోవచ్చును. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బుచేతికివస్తుంది. ప్రయాణాలు ఫలించగలవు. స్థిరాస్తి వ్యవహారాల్లో చిక్కులు రావచ్చును. సాంఘిక కార్యక్రమాలలో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు యిదివరకటికంటె బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**సింహం :** వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు ఏర్పడి తరువాత సర్దుకొంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో ముఖ్యమైన నిర్ణయాలు వారాంతంలో చేయడం మంచిది. ఆదాయ వ్యయాలు జరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలించగలదు.

**కన్య :** వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు అనుకోని మార్పులు వస్తాయి. వారం మధ్యలో వ్యయ ప్రయాసలకు గురి కాగలరు. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేస్తారు. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సజ్జన స్నేహం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి అలంకార వస్తువులు కొంటారు.

**తుల :** వారం ప్రారంభంలో అన్ని వ్యవహారాలు అనుకూలంగానే ఉంటాయిగాని వారాంతంలో చికాకులు కలుగుతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో యితరుల జోక్యంవలన ఆలస్యం జరుగుతుంది. వృత్తిలో ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

**వృశ్చికం :** ఇప్పుడు మీరు చేసే ప్రయత్నాల వల్ల ముందు తగిన ఉపయోగం ఉంటుంది. వృత్తిలో నూతన మార్గాలద్వారా ఆదాయం పెరుగుతుంది. వ్యాపారరీత్యా చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

**ధనుస్సు :** ఈవారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడతాయి. అధికారులవలన జరగవలసి వ్యవహారాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో పోటివారితో పోటీ పెరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

**మకరం :** పూర్తిగా నెరవేరేవరకు యే వ్యవహారాన్నీ నమ్మడానికి అవకాశంలేదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. నూతన వ్యాపారాలు వాయిదా వేయడం మంచిది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.


**కుంభం :** వృత్తి వ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఇతరులమీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడము తగదు. ఉద్యోగంలో పోటివారితో భేదాభిప్రాయాలు రావచ్చును. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. బంధువుల వ్యవహారాల్లో శ్రమపడినా మాట దక్కకపోవచ్చును.

**మీనం :** మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటె భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వస్తాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

—మహేష్




మధుర నేలిన విజయరాఘవరాయలు తన రాజ్యాన్ని పది మండలాలుగా విభజించాడు. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క మండలాధిపతిని నియమించాడు. ఏటా ప్రజల దగ్గర నుంచి పన్నులు వసూలు చేసి, ఆ డబ్బునంతా తులం బరువున్న బంగారు కాసులుగా మార్చి సంచులలో పోసి, సీలువేసి, రాజువద్దకు పంపిస్తూ ఉంటారు మండలాధిపతులు.

ఆ ఏడు వసూళ్ళు బాగా అయేయి. ఊహించిన దానికన్న అధికంగా ధనం సమకూడిందని రాజు చాలా హుషారుగా ఉన్నాడు. అంతలో విచ్చు కత్తులతో బయట పహరా ఇస్తున్న సైనికులు ఒక నడి వయస్సు మనిషిని రాజు దగ్గరకు తెచ్చేరు.

"వీడెవరో కాని ఏలినవారి దర్శనం కావాలనీ, తనవల్ల దేవరకి చాలా లాభం కలుగుతుందనీ గొడవ చేస్తూంటే తీసుకు వచ్చాం ప్రభూ!"

"ఎవరు నువ్వు? ఏం కావాలి నీకు?" అన్నాడు రాజు.

"ప్రభువుల వారికి ఒక రహస్య వార్త అందజేయాలని వచాను" అన్నాడు ఆ కొత్త వ్యక్తి. రాజు సంజ్ఞ చేయగా సైనికులు బయటికి వెళ్ళిపోయారు.

"నీవు చెప్పదలుచుకున్న దేదో నిర్భయంగా చెప్పవచ్చు"

ఆ వ్యక్తి భయం భయంగా అటూ ఇటూ దిక్కులు చూచాడు "తమ మండలాధిపతులలో ఒకడు రాజద్రోహి ప్రభూ! అతడు పంపిన కాసులు తులం బరువు లేవు. ప్రతి నాణెమూ తులంలో పదో వంతు తక్కువ" రాజు కళ్ళు జేవురించాయి.

"ఈ సంగతి నీకెల్లా తెలుసు?"

"ఏలినవారు అభయం ఇస్తే నిజం చెప్పేస్తాను"


'నీకువచ్చిన భయంలేదు. దాచకుండా నిజం చెప్పు'

"ఆ పని చెయ్యడంలో నా సాయం తీసుకున్నాడు ఆ మండలాధిపతి. నాకు చాలా డబ్బు ఇస్తానని ఆశ పెట్టి చివరకు నన్ను మోసం చేశాడు."

రాజు మీసం మీద చెయ్యివేశాడు.

"ఆ మండలాధిపతి పేరు ఏమన్నావు?"

ఆ వ్యక్తి ఏదో చెప్పబోయేడు. అంతలో ఒక బాకు రివ్వున వచ్చి అతడి వీపులో లోతుగా గుచ్చుకుంది. అతడు కుప్పలా నేల కూలిపోయాడు. అంతే మరి లేవలేదు. బాకు విసిరిన వ్యక్తి ఎవరో వెదికినా దొరకలేదు.




వెంటనే రాజు వెంకప్ప మం కబురు పెట్టేడు. ఇద్దరూ కలిసి ఖజా వెళ్లేరు. అదృష్టవశాత్తూ ధనపు సం ఇంకా తెచ్చినవి తెచ్చినట్లే ఉన్నా సీళ్లు పగలగొట్టి, కాసులు అన్నీ క ఉంటే ఆ రాజద్రోహిని పట్టుకో సాధ్యమే కాకపోను. ఇప్పుడు ప్రతి సం నుంచి ఒక్కొక్క కాసును తీసి, వేరుగా తూచి, ఏ సంచిలోని కా తులం బరువుకి తగ్గులో ఉన్నాయో తె కోవడం కష్టమేమీ కాదు. అం సున్నితమైన త్రాసులు కోటలో పోలేదు.

"కాని....." అని ఆగి పోయా వెంకప్ప.

"అమాత్యులు ఎందుకో సందేహి న్నట్లున్నారు" అన్నాడు రాజు.

"మరేమీ లేదు. ఒక్కొక్క సం నుంచి ఒక్కొక్క కాసును తీసి వేరువే తూచాలంటే పదిసార్లు తూచవ వస్తుంది. అనవసరమైన కాల విలం అని నా ఉద్దేశం"

"ఇంతకన్న త్వరగా దొంగకాసు తెలుసుకునే పద్ధతి ఉంటే సెలవు ఇ చండి" అన్నాడు రాజు.

"ఒకే ఒక్క తూనికతో నకిలీకాసు ఏ సంచిలో ఉన్నాయో తెలుసుకోవచ

రాజు ఆశ్చర్యం నుంచి తేరు లోగానే వెంకప్ప ఆ పది ధనపు సంచ మూతులూ విప్పేడు. మొదటి సంచి నుంచి ఒకకాసు, రెండవ సంచిలో ను రెండు కాసులూ, మూడవ సంచిలో ను మూడు కాసులు..... పదవ సంచిలో ను పదికాసులూ — మొత్తం 55 కాసు తీసి, అన్నీ కలిపి, తక్కెడలో ఒక వై ఉంచి, మొత్తం ఎంత బరువు ఉం తూచాడు. సరిగ్గా 54 7/10 తులా తూగింది.

"మూడో సంచిలోని కాసులు నకిలీవి అని తన నిర్ణయాన్ని తెలియజేశా వెంకప్ప. రాజుకి మరింత ఆశ్చర్యం గింది. వెంకప్ప తన తర్కాన్ని వివరించాడు.


"ఒక్కొక్క కాసు సరిగ్గా తు బరువుండాలి. అన్ని సంచులలోనూ స యైన కాసులే ఉండిఉంటే నేను తీసి 55 కాసులూ 55 తులాలు తూగాలి. కా 54 7/10 తులాలు మాత్రమే తూగిం

అంటే తులంలో 3/10 వ వంతు తక్కువ ఉంది. నకిలీకాసు బరువు తులంలో పదోవంతు తక్కువ అని మనకు తెలుసు. తక్కువగా ఉన్న 3/10 తులాల బరువు మూడు నకిలీ కాసులకు సంబంధించినది అని తెలుస్తోంది. మూడు కాసులను నేను మూడవ సంచిలో నుంచి తీసుకున్నాను. కనుక, అందులో ఉన్నవే నకిలీ కాసులు."

మూడవ మండలాధిపతి మల్లన్న తల మరునాటికల్లా కోటకొమ్మలను వేలా ఉంది. ●

వైజ్ఞానిక [illegible] - 82

- [illegible] -



# మానవుడి ప్రత్యేకత

- కువియర్ -

జంతువు అన్నిటిలోనూ మానవుడే ప్రత్యేకతలు గలవాడు. మానవుడి నిర్మాణము మానవుడికి తక్కిన జంతువులకంటె ఏ యే లాభాలు కలిగిందో చూసుకుంటే మానవుడి ఆధిక్యానికి అతని నిర్మాణము కూడా సాయపడిందని తెలుస్తుంది. ఈ పరిశీలన జరిపినవాడు జార్జి కువియర్ అన్న ఫ్రెంచి శాస్త్రజ్ఞుడు. (ప్రాణి పరిణామవాదమూ, మానవుడు కోతి వంటి జంతువు పరిణామమువల్ల ఏర్పడ్డాడనటమూ ఆయనకు నచ్చలేదు. అయినప్పటికీ తే [illegible] పాటెయ్యడానికి ప్రాణాలను పరిశీలించి నాలుగు రకాలుగా విభజించాడు. "జంతు సామ్రాజ్యము" అన్న పేరుతో ఇరవై బొమ్మల పుస్తకాలు రచించి ప్రచురించాడు. మానవుణ్ణి జంతువుల నెత్తిమీద పెట్టి "రెండేకాళ్లు రెండే చేతులూ గలిగిన ఒకే ప్రాణి మానవుడు" అని ఉద్ఘాటించి మానవుడి సంగతే వేరు అన్నట్లు సూచించాడు. అతనివాదము నిజానికి కాకపోయినా విజ్ఞానానికి చాలా ప్రయోజనకారి.

"పిల్లిజాతి, కుక్కజాతి, మేకజాతిలో ఉన్నట్టుగ మానవజాతిలో రకాలు—పెద్దా చిన్నా, చిరుతపులి, సింహము వంటివిగాని, అటువంటి భేదాలుగాని కానరావు. నీగ్రో కాకేషియన్ మంగోలియను జాతులు మానవులలోని స్వల్పభేదాలు రంగూ, జుట్టూ, కన్నాలలో భేదాలే—మానవ జాతిలోని భేదాలుకావు. అవయవ నిర్మాణంలోనూ వీరికి భేదం లేదు.

"మానవుడు నిటారుగా నడవడానికే సృష్టించబడ్డాడు. యత్నించినా ఎక్కువ కాలం [illegible], జంతువులమాదిరి వంగి నడ్వకోవటానికి అతని [illegible] అంతరాయాలౌతాయి. [illegible] వేళ్లు [illegible] చేతి [illegible] గుండ్రటి [illegible] బలంగా లేకపోవటమూ, [illegible] ఆ నడక నిలువలేదు. జంతువులకువలె వెన్నెముకకి [illegible] తలకాయను ఉంచి మానవుడు నిగిడితే, [illegible] ఉంటాయి. నాలుగు కాళ్ల [illegible] జంతువులకు ముందుకి వక్కికి చూపు [illegible]. వీలుగా కళ్లు [illegible] ఉంటాయి, [illegible]—ఆహారాన్ని అందుకోడానికి వీలుగా ముందుకు వుంటుంది. రెండు కాళ్లమీద నడవడానికి ఉద్దేశించబడినవాడే మానవుడు. అందువల్లనే లేచి నిలబడిన నిర్మాణానికి అనుకూలంగా కళ్లూ ముక్కూ [illegible] మారుతున్నాయి.


మానవుడు లేచి నిలబడి నడవడమువల్ల చేతులు [illegible] అవసరముకొక స్వేచ్ఛగా ఉంటాయి. [illegible]తో పని చేసుకోడానికి వీలుగా చేవేళ్లన్నీ [illegible] కదుల్తాయి. చిటికెనవేలుకి ఒక్కదానికి స్వాతంత్ర్యము తగ్గినా అది లెక్కలోదికాదు. మానవుడి చేతి బొటనవేలు, కోతిచేతి బొటనవ్రేలికంటె లావూ, పొడవూనూ. వస్తువులను పట్టడానికి ఇతనికి చాలా అనుకూలము. వేళ్లు కాలివేళ్లు కొన[illegible] గాని రెమ్మల్నిగాని పట్టడానికి వంగలేవు కోతి [illegible], కాలి బొటనవేలు తక్కిన వేళ్లన్నవై [illegible] పుండిపోగా ఆ వేళ్లకు అంటంగాగాని [illegible] నలేదు. ఇలా పుండడము అతడు నిటారుగా [illegible] వడానికి వీలు. అరికాలి మొత్తపు వైశాల్య[illegible] పెరుగుతుంది. మానవుడి శరీరపు ఎత్తుతో [illegible] వైశాల్యముతో పోలిస్తే, పాదాల వైశాల్యము [illegible] జంతువుకన్నా కూడా ఎక్కువే మానవుడికి. [illegible] వుడి తలకూడా నిలిచిన శరీరముమీదనే కుదు[illegible] ఉంటుంది, ఎటూ వాలిపోదు.

మానవుడి కాలు కోతికాలికంటె చాలా [illegible] ఉంటుంది. కాలు పాదానికి లంబంగా వుంటు[illegible] [illegible] పెద్దదిగావుండి నిలబెట్టుతుంది [illegible] [illegible] బడడానికి సహాయంగానే, పిక్కలూ [illegible] [illegible]లూ, పిరుదులూ బలంగానూ [illegible] [illegible] ఉంటాయి. మొలనుంచి పైకి పన్ను [illegible] [illegible] నిలపటానికి అనుకూలంగా వుంటు[illegible] [illegible] పైపులు జరిగి పీఠాన్ని పెంచి నిలపట[illegible] [illegible] సౌకర్యము మానవుడికి ఉన్నం[illegible] [illegible] జంతువుకీలేదు. మానవుడు ప్రత్యేక జంత[illegible]

మానవుడికి. ఆ శరీరము బరువుని పుష్ప[illegible] [illegible] ఇంకో జంతువుకీలేదు. పొదమంలో [illegible] [illegible] ఇంకో జంతువుకిలేవు. [illegible] [illegible] బలంగాపుంటాయి [illegible] [illegible] నాలుగు వేళ్లు [illegible] కదలి, [illegible] చేసుకో[illegible] [illegible] తక్కిన జంతువుల చేతుల [illegible] [illegible]. [illegible] మానవుడు దూర[illegible] [illegible] ఈ జంతువూ [illegible]

[illegible], అనువులూ [illegible] చేసే [illegible] పులలో [illegible] చేయగలగడమే [illegible] [illegible] ప్రత్యేకత."

[illegible] పాటించకు [illegible] తెలిసి [illegible] [illegible], కాని కువియరు జంతువుల నిర్మాణ భే[illegible] [illegible] పురాతన నిర్మాణాన్ని ప్రధానంగా [illegible] [illegible], పూర్వజంతు (అవయవ) వికాసాన్ని, [illegible] జంతు అవయవముల తులనాత్మక పరిశీల[illegible] ప్రారంభించాడు. మానవుణ్ణి వేరుగా చేసుకుని [illegible] [illegible] రాలేదనడమువాడు అతని ప్రత్యేకత. అత[illegible] ప్రారంభించిన తులనాత్మక జంతు నిర్మాణ పరి[illegible] [illegible] పూర్వజంతు [illegible] ఎర్పడినా జీవశా[illegible] [illegible] తులనాత్మకంగా పరిశీలన అవే కా[illegible] [illegible]. నాగరికత కొంద ప్రాచీనకాల[illegible] [illegible] ఎముకలు దొరికేయనీ, మరొకచో[illegible] ఇంకో చిప్పలు దొరికేయనీ కనుక్కోడానికి [illegible] యుం పరిశీలనే పునాది. ●



# సత్యం వధ!

కమలాకాంత్

డబుల్ డెక్కర్‌లో కూర్చుని దిక్కులు చూస్తున్న సత్యం ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు.

ప్రతిక్షణపడి యిప్పుడెలాగనుకున్నాడు.

తను ఎంతవరకు వచ్చిందీ తెలుసుకుందామని యిటూ అటూ తేరిపారజూచాడు.. పక్క చాటునుండి నౌబత్‌పహాడ్ తళుక్కుమంది. తనను చూసి నవ్వుతోంది అనుకున్నాడు సత్యం.

ప్రొద్దున మొదలూ హైదరాబాద్ రోడ్లన్నీ కాళ్లరిగేలా తిరిగి ఐదోఫారం కంపు నోంటికి పట్టించుకున్నాడు. జ్వరం వచ్చేటట్లున్నది. మనస్సు చికాకుగా వుంది.

దీనికంతకూ కారణం సీత— నిజంగా నిదే అనుకున్నాడు సత్యం... సీత వల్లనే యీ తిరుగుడు, మతి కూడ పోతోంది.

కోఠీలో 'బస్' ఎక్కాల్సింది. రహత్ మహల్ పోవాల్సింది. సత్యం యిల్లు అక్కడే. కాని 'ఏంబట్' ఎక్కిన పదినిముషాలకు గాని తను మరో బస్సు ఎక్కానని తెలుసుకోలేక పోయాడు.

కుదుపుతో పబ్లిక్ గార్డెన్స్ స్టేజిముందు ఆగింది బస్సు. వుసూరుమంటూ దిగాడు. చుట్టూ చూశాడు. చౌరాస్తా నిర్మానుష్యంగా వుంది. కార్లు మాత్రం తిరుగుతూనే వున్నయ్. స్టేజిలో తను తప్ప మరెవరూ దిగలేదు.

జేబు చూసుకున్నాడు. అయిదు పైసలున్నయ్. అయిదు పైసలకు బస్సుటిక్కెట్టు ఏ తలమాసినవాడూ యివ్వడు. యింటి వరకూ నడిచి పోవచ్చు. సోడా తాగుదామన్నా ఏడు పైసలు.

[illegible] పది బారలు నడిచాడు.. గార్డెన్‌గేటు దగ్గర ఒక బక్కపల్చటి మనిషి తననే చూస్తున్నాడు. సత్యం చూడగానే అతను లోనికి పోసాగాడు. అతను నల్లటి ప్యాంటు మీద తెల్ల టెరిలిన్ షర్టు టక్ చేసాడు. కాలికి అంబాసిడర్—సుఖంగా, మెత్తగా నడుస్తున్నాడు.

ఆలోచించకుండా బస్సు ఎక్కినట్లే— వుద్దేశ్యరహితంగా సత్యం కూడా లోనికి వెళ్లాడు. పగలల్లా తిరిగి తిరిగి, అతని బుర్ర ఏమీ పని చేయడంలేదు.

లోపల అక్కడక్కడా లైట్లు వెలుగుతునే వున్నయ్. జనంలేరు. ఆదివారం నాడయితే గుంపులు గుంపులుగా వుంటారు. ఆనాడు ఆదివారం కాదేమో. ఏవారమో కూడ మరచిపోయాడు సత్యం.

ఆ వ్యక్తి హెల్తుమ్యూజియం ముందు లాన్సులో నడిచాడు. అక్కడక్కడ వెల్తురు మరకలు.

ఆవ్యక్తి మళ్లీ వెనుదిరిగి చూశాడు.

సత్యం యాధాలాపంగా ముందుకు ఒక అడుగు వేసాడు.. తర్వాత శిలావతుగా ఆగి పోయాడు. ఆవ్యక్తి [illegible] కద పుస్తున్నాడు. నడుస్తూనే షర్ట్ గుండీలు తీసి కుడిచేతిని లోనికి పోనిచ్చాడు. కాళ్ళు తడబడుతున్నయ్.. వెనక్కు వొరిగి పోతు న్నాడు.

సత్యం నిశ్చేష్టుడై నిలబడిపోయాడు. 'అరే—ఏమిటండీ..' యింకా ఏదో అన బోయాడు. ఆవ్యక్తి పడిపోయాడు.. సత్యం కొన్ని జంకాడు.. అంతా ఆశ్చర్యంగా వుంది. తప్పు దోవన బస్సు రావడం.. అనుకోని యీ సంఘటన.. యిప్పటివరకు బాగానే వున్న మనిషి వున్నట్టు వుండి పడిపోవడం.. సత్యం కొన్ని జంకాడు.. చుట్టూ కలయ జూసాడు. ఎవ్వరూలేరు.. నౌబత్ పహాడ్ మాత్రం యింకా నవ్వుతూనే వుంది.

రాంపల్లి స్పెషల్‌తో గూడ్సుబండి గుంజెలసేసేలా కూత వేసింది. సత్యం తత్తర పడ్డాడు. తర్వాత భయపడ్డందుకు నవ్వు కున్నాడు. వీపు రాసుకున్నాడు.

పాపం.. ఏమయిందో అని ఆవ్యక్తి మీదకు వంగి చూశాడు. శ్వాస ఆడటం లేదు. చేతినాడి చూశాడు. ఎక్కడో అంద లేదు. కదిలించి చూశాడు.. ఎలా కదిలిస్తే అలా ఒరిగిపోతున్నాడు.

అతను పడిపోయే ముందు చేసిన చేష్ట లన్నీ గమనించాడు సత్యం.. గుండీలు విప్పి చొక్కా లోపల చేయి పెట్టాడు.. అతను పడిపోవడానికి కారణం అక్కడేమయినా దొరుకుతుందేమోనని చేయి పెట్టాడు సత్యం..గట్టిగా తగిలింది.. ఆశ్చర్యపోయాడు. బనీనుకు జేబు వుంది. జేబులోని వస్తువును పైకి తీశాడు. అది పర్సు.. జిప్ లాగాడు కొయితాలున్నాయ్. కొద్దిగా నిదానంగా తప్పుకుని వెనుకకు పట్టి చూశాడు, సత్యం చేతులు వణికాయి.. నోట్లు.. వంద రూపాయల నోట్లు.. బొత్తి వుంది. ఎన్ని వున్నయ్యో!...

సత్యం క్షణం తను ఎందుకు వచ్చిందీ మరచిపోయాడు. ఎవరేనో ఖాళీజేబులు తడుముకున్నాడు. కుడికేసో పర్సును విసిరాడు. అడుగు ముందుకు వేసి వొంగి అతని ముఖంలోకి చూశాడు. అతనికేమీ పట్టనట్లు నిర్వికారంగా పడివున్నాడు. అను మానంగా కదిలించిచూశాడు. నిశ్చయంగా అతను చనిపోయాడు.

యిహ ఆ పర్సు అతనికి అవసరంరాదు. లోకంతో అన్నిబంధాలు తెంచుకుపోయిన అతనికి యిదిన్నా పర్సు ఎందుకుతే అను కున్నాడు సత్యం. అటూ యిటూ చూసి పర్సును పైజామా జేబులో వేశాడు. ఆఖరి సారి అప్పట్ను అతని ముఖాన్ని పరీక్షించి చూశాడు. అతను ఏభావమూ లేక నిశ్చలంగా నిద్రిస్తున్నాడు. చాలా నాజూగ్గా వున్నాడు. సత్యానికి జాలి వేసింది. వెంటనే భయమూ కలిగింది. గబగబా రోడ్డు కేసి నడిచాడు. ఎవరో నెట్టుతున్నట్లు గబగబా స్టేజి దగ్గరకు వెళ్ళాడు. నిర్మానుష్యంగా వుంది.

చీకట్లో చెట్ల సందుల్లోంచి 'నౌబత్' ఆకాశంలో అద్భుతలోకంలా వెలుగుతోంది. బస్సు ఎంతకీ రాదు.

సత్యానికి మళ్ళీ చచ్చిన మనిషి జ్ఞాపకం వొచ్చాడు. వెనుక ఎవరో తన్నాడినట్లు యింది. తత్తరపడి వెనుదిరిగి చూశాడు. ఎండు ఆకు గాలికి పరిగెత్తుతోంది.. నాంపల్లి గూడ్సు గోండ్రుమంది.

ఛీ! బస్సు ఎంతకీ రాదు అనుకున్నాడు... స్థిమితం లేక వుత్తిక్కపడ్తూనే నాంపల్లి స్టేషన్ వరకూ నడిచాడు.. జేబు మీద చేయి వేశాడు. పర్సు భద్రంగానే వుంది.

నాసేపటికి బస్సు వచ్చింది. కోఠి చేరాడు. [illegible] చోటికి తిరిగి వచ్చాడు. ఎందుకు పోయినట్లు— ఎందుకు వచ్చినట్లు.. జేబులో చేయివేశాడు. కార్యకారణ సంబంధం అంటే యిదేనేమో. ఈ పర్సు కోసమే అంత దూరం పోయినా నేమో అనుకున్నాడు. రహత్ మహల్ చేరాడు. ఆలోచిస్తున్నాడు.. బస్సు వచ్చింది. ఆలోచిస్తూనే బస్సు ఎక్కాడు. బస్సు ఖాళీగా వుంది. ఎవరూ కూర్చోని సీటు ఒంటరిగా కూర్చున్నాడు బయటకు చూస్తూ. సీత ఎదురు చూస్తూ వుంటుంది.

బస్సు రొదలో గతం సుళ్ళు తిరిగింది

హైదరాబాద్ వచ్చి నాలుగునెలలయింది.. హైదరాబాద్‌లో వుద్యోగాలు కుప్పలుగా వున్నయ్యనుకున్నాడు సత్యం.. సత్యం తల్లి చిన్నప్పుడే చనిపోయిన స్కూలు ఫైనలుకు వుద్యోగం రాకుండానే నిదకుండా పెళ్ళిచేసి తండ్రి కూడ పోయాడు.

కొన్నాళ్ళు మామగారింట్లోనే వున్నాడు. తనకే వాళ్ళింట్లో మొహం మొత్తిందో, లేక వాళ్ళకే తనంటే మొహం మొత్తిందో కాని అక్కడ వుండలేక వచ్చేశాడు సత్యం. పరభాగ్యోపజీవి మృతతుల్యుడు అనుకున్నాడు. స్వతంత్రేచ్ఛ కలిగించేది, వుద్యోగం కోసం నానాపాట్లు పడవలసి వచ్చింది. చివరికి బెజవాడలోనే ఒక ప్రవేటు కంపెనీలో చేరాడు. సీత కూడ అతనితోనే వచ్చేసింది.

స్వతంత్రేచ్ఛ ఆదర్శంగా వున్నంతవరకూ ఏ గొడవా రాదు. ఆచరణలో పెట్టినే అన్నీ యిబ్బందులు.. అందులో యింట్లో కలిగిన స్వతంత్రేచ్ఛ వుద్యోగంలో కూడ కలిగింది సత్యానికి. ప్రభుత్వోద్యోగంలో కూడా బానిస బతుకులు తప్పని యీ కాలంలో ప్రవేటు కంపెనీలో ఎవడూ స్వతంత్ర భావంతో మనలేడు. అక్కడ అదే జరిగింది. మానేజరుకి సత్యానికి పడ లేదు. మానేజరు నిరంకుశత్వానికి దాసోహ మనలేదు సత్యం. తీసేశాన్నాడు.

'ఆ మాత్రానికి నువ్వు తీయాలేమిటి? నేనే వెళ్తాను' అని అన్నాడు సత్యం అంతే.. వచ్చేశాడు.

అలాగే రెండుమూడు చోట్ల జరిగింది. ఎందుకోనా అతుకలేక పోయాడు సత్యం. తర్వాత ఎక్కడా వుద్యోగం దొరకడంలేదు. బెజవాడ అంటే విసుగేసిపోయింది.

హైదరాబాద్‌లో ప్రయత్నం చేద్దామను కున్నాడు. పాత వుద్యోగపు బాకీ వసూలు చేసుకుని సీతతో హైదరాబాద్ వచ్చేశా బతుక్కి తను భారం. తనకి సీత భార భారమైనా ఆతోనే వుంటానంటుంది సీ

రహత్ మహల్‌లో ఒక గుయ్యా లాంటి గది తీసుకుని వుంటున్నారు. హారు రూపాయలు అద్దె. ఏంత దబ బస్సులకి చాలడంలేదు. వచ్చి నాలుగునె యింది. వచ్చిన నెలకు తెచ్చిన డబ్బు అ పోయింది. యీ మధ్య నెలలా గొలుసు తన గడియారమూ అమ్ముకున్నా యింటి అద్దె మూడ్నెల్ల బాకీ మంది.. బాకీలు తేలారు.

ప్రతిరోజూ తెల్లవారగానే వుద్యో చూసుకురమ్మని పంపుతుంది.. నాలు నెలల నుంచీ అదే తంతు.. కాళ్ళు అరిగే కట్టినట్లు తిరిగాడు. కాని ఎవడికిపట్టే తన సంగతి.

పగలల్లా ఎండలో కాళ్ళీడ్చుకుంటూ ప్రతివాడిని దేబిరించడం, నిరాశను కాన ఎట్నుక చేసుకుని తిరిగి రావడం రాను రా యిదో తిరగాలని కూడ అనిపించడం లే

కండక్టర్ 'రహత్ మహల్ కోయీహై' అన్నాడు. అందరికంత పనిచేస్తూ.

ప్రతిరో జనం బాగానే వున్నారు. సత్య దిగుతుంటే గుంపులో ఎవరో "చోర్! పకడో..పకడో.." అన్నారు. సత్యం అది విన్నాడు. అన్నది తననే అనుకున్నాడ లోపల చిరుకంపనం ప్రారంభమయిం యింతలో ఎవర్నో పట్టుకున్నారు.

'బహుత్ బద్మాష్‌హై—మారో' యిచ్చే అంటున్నాడొక పెద్దమనిషి.

"వీరేమో దిక్కులు చూస్తూ ఎత్త తారు. యీ మెఫనలతో జాగర్తగా వుం లండీ బాబూ.' కండక్టర్ అంటున్నాడ సత్యానికి కొంత దడ తగ్గింది. జేబు తడుముకొన్నాడు. పర్సు భద్రంగానే వుం వుడిపి హోటలు పక్క గొందిలో పడి యిం చేరుకున్నాడు.

తలుపు కొట్టగానే సీత తలుపు తె చింది. సీత మేలుకొనే వుంది. వుద్యోగ దొరికి వుంటుందని సీత అనుకోలేద నాలుగు నెలల నుంచీ భర్త పడిన ప్రయ నతో చివరికి నిస్పృహ, నిరాశ పేరు పోయినై. యివాళ ఏమయిందని కూ అడగలేదు సీత.

యిద్దరూ నాలుగు పిడచలు తిన్నారు పడుకోబోయే ముందు నోట్లు చూసి






# సత్యాదేవత

చాయి.. సీత చకితురాలయింది. ఆమె కళ్ళు మెరిసినై.

'అమ్మో యింత డబ్బే—ఎక్కడిదీ?', ఆశ్చర్యమంతా బయటపెట్టింది.

యిలాంటి ప్రశ్న వస్తుందని అనుకో లేదు సత్యం. క్షణం జంకాడు. తర్వాత అన్నాడు. 'బెజవాడ వుద్యోగానిది బాకీ రావలసి వుంది. యివాళ వచ్చింది.'

'ఎంత?'

'లెక్కపెట్టు.. నీకే తెలుస్తుంది.' సత్యానికి అది ఎంత మొత్తమో తెలియదు. గుడ్డిగా వేటుగా చెబితే గురి తప్పవచ్చు.అందుకే అలాగన్నాడు.

సీత లెక్కపెట్టింది. వెరసి మూడు వందల తొమ్మిది చిల్లర వున్నాయి. అదే చెప్పింది.

'అంతే' అన్నాడు సత్యం వచ్చీరాని నవ్వు నవ్వుతూ.

దానిని భద్రంగా మడతపెట్టి పెట్టెలో పెట్టింది.

వచ్చింది—'యింటి అద్దె మూడునెల లది, చిల్లర కొట్టువాడికి వంద, మిగిలిన బాకీలు రేపు తీర్చేద్దాం.. ఎలాగా అను కున్నాను.. బతికాం.. హమ్మయ్య' అన్నది. సీత—తృప్తి నంతా ముఖంలో కనబరుస్తూ.

'సీత వట్టి పిచ్చిది. పాపం! అనుకున్నాడు సత్యం. పడుకున్నారు. సత్యానికి నిద్రపట్ట లేదు. చెట్టు నీడలో యువకుడి శవం కళ్ళలో మెదులుతోంది. నిద్రపోదామని శతవిధాల ప్రయత్నించాడు. తెల్లవారు ఝామున కాస్త నిద్రపట్టింది.. అదీ కలత నిద్ర. అందులో పిచ్చికలలు. శవం లేచి వచ్చి నా పర్సు నాకియ్యమంటున్నది. గాబరగా లేచి కూర్చున్నాడు సత్యం పక్క మీద. సీతక్కూడా మెలకువ వచ్చింది. 'ఏమి టండీ' అన్నది. 'ప్చ్ ఏమీలేదు' అన్నాడు. సీత పడుకుంది.. సత్యానికి యిహ నిద్ర పట్టలేదు.

తెల్లవారింది. తిరిగి రోజులాగానే అన్వే షణకు బయలుదేరుదా మనుకున్నాడు. ఎందుకో పర్సు చూద్దామనిపించింది. ఖాళీ పర్సు తెరిచాడు. రెండు చిన్న కార్డులున్నయ్ అందులో. ఏమిటా అని చదివాడు.

ఒకటి—'శిఖామణి ప్లీడరు. ...నగర్, సికింద్రాబాద్' అని వుంది..అప్పాయి ప్లీడర్ అన్నమాట. పోనీ కుర్రాడు వృద్ధిలోకి రావలసిన వాడు. తడువుతో దేవినట్లయింది.

మరో కార్డు.. చదివాడు.

'యీయన పేరు శిఖామణి.. తరచు ఫిట్సు వచ్చిపడిపోతుంటారు. ఎవరయినా వీరిని ఆ పరిస్థితిలో చూస్తే వీరి కుటుంబ వైద్యుడు డా. వి. యస్. మల్హోత్రా, కమలాభవన్—కింగ్స్‌వే, సికింద్రాబాద్—ఫోన్ 74376కు ఫోన్‌చేసి తెలుప ప్రార్థన' అని వ్రాసి వుంది.

సత్యం వులిక్కిపడ్డాడు. కాస్త గాబరాగా కూడ వున్నాడు. అయితే ఆ యువకుడికి ఫిట్లన్నమాట... నిజంగా చనిపోలేదన్న మాట. మరి అతను లేచాడో లేదో.. సత్యానికి తిప్పినట్లయింది.

వెంటనే వెళ్ళాలి... అతను యింకా అక్కడే పడివున్నాడేమో చూడాలి.

బయలుదేరే ముందు సీతకు పదిరూపా యలు యివ్వబోయాడు. 'యిలా అవి ఖర్చులేమీ వరకూ నిద్ర పట్టదు' అన్నది సీత.

'కావలసి పని వుంది. యివ్వు' అన్నాడు చిరాకుగా. అతని మానసమంతా దేవినట్లుగా వుంది. కాస్త విసుగుకూడా భరించలేనట్లుగా వున్నాడు.

మారు చెప్పకుండా పది రూపాయలు తెచ్చి యిచ్చింది సీత.

గార్డెన్సుకు వెళ్ళాడు. గుండె వట్టింది. ఏమైనా గలభా జరుగుతున్నదేమోనని దూరం నుండే చూచాడు. రాత్రి ఆ సంఘటన జరిగిన చోట యిద్దరు పోలీసులు వున్నారు.

అలా వెళ్తున్నట్లు వెళ్ళి.. 'ఏమయిం దండీ' అన్నాడు. పోలీసులు గుచ్చి గుచ్చి చూసారు. 'యిక్కడ ఒక మనిషి శవం దొరికింది. నీకు ఏమయినా తెలుసా?' అన్నాడు ఒకడు.

సత్యం కలవరపడ్డాడు. నిబాయించుకుని 'అబ్బే నాకేం తెలియదు. వూరికే అడిగా' నన్నాడు. గబగబా రెండో గేటు నుండి బయటపడ్డాడు. గాంధిభవన్ వరకూ వెళ్ళాడు. అతనికి ఏమీ తోచడంలేదు పోలీసు వాళ్ళకు ఎలా తెలుస్తుంది ఆ యువ కుడు చనిపోలేదని?

మలుపులో ఒక యిరానీ హోటలుంది. ఫోను అడిగి తీసుకున్నాడు.

పోలీసుస్టేషన్ తీసుకున్నాడు. ఎవరో, 'హోల్డాన్' అన్నారు.

'మీకు గార్డెన్స్‌లో దొరికినది శవం కాదు' అన్నాడు సత్యం. డయ్యాఫ్రమ్ పగిలేటట్టు నవ్వాడు అవతల మనిషి.

'మరి ఏమిటి?' అన్నాడు అతనే.

'అతనికి మూర్ఛరోగం.. మూర్ఛవచ్చి పడిపోయాడు. చనిపోలేదు.'

'నువ్వెవరు?'

సత్యం చిరాకుపడ్డాడు. నీళ్ళు తన వెంబడి కూడా వచ్చారు. జవాబు ఇవ్వ లేదు.

'నువ్వెవరవయ్యా!'

'సరేలెండి..' అని చిరాకుగా పెట్టేశాడు.

మల్హోత్రాకు ఫోన్‌చేస్తే...? మంచి వూహ తట్టింది. రింగ్ చేశాడు. ఎవరిదో స్త్రీ కంఠం వినబడింది.

'మల్హోత్రా గారున్నారా!'

'లేరు. పనిమీద బొంబాయి వెళ్ళారు'

'ఎప్పుడొస్తారు, ఈరోజా...'

'రారండి.. వారం పడకా..'

మంచిది అంటూ పెట్టాడు. సత్యానికి అస్థిమితత ఎక్కువైంది. పాపం ఆ మూర్ఛరోగం మనిషిని తీసికెళ్ళి, పోస్టుమార్టమ్ చేస్తారు. ఎలాగయినా పోలీసు వాళ్ళకు, తెలియజేయాలి.

వుండలేకపోతున్నాడు. సత్యం చెబితే ప్రపంచం నమ్మదంటాడు. పాపం మనిషిని అనూనుమానంగా చీల్చి చంపుతాడు.

ఎవరో వెంబడిస్తున్నట్టు గబగబా, స్టేషన్‌కి వెళ్ళాడు సత్యం.

హడావుడిగా వుంది అక్కడ.

యస్. ఐ. దగ్గరకు వెళ్ళి 'ఇప్పుడు మీకు ఫోను చేసాను..' అన్నాడు.

'అలాగా.. కూర్చోండి' అన్నాడతను.

'అదే.. అతను చనిపోలేదు..' అన్నాడు, సత్యం కూర్చొంటూనే.

'ఎలా తెలుసు మీకు' ఆశ్చర్యపోతూ అడి గాడు సబ్‌ఇన్‌స్పెక్టర్.

'నాకు తెలుసు. అతను బతికే వున్నాడు' అన్నాడు సత్యం వున్నాదిలా.

'అదే చెప్పు.. ఆ సంగతి మీకెలా తెలు సును!' పట్టిపట్టి అడిగాడతను.

'నన్ను నమ్మండి— అతన్ని పరీక్ష చేయండి. కావాలంటే'

'అదేనయ్యా.. దొంకతిరుగుడు మాని చెప్పక అతను మీకెలా తెలుసో చెప్పండి'

'పార్కులో అతను పడిపోయినప్పుడు నేను చూశాను'

'ఇలా రండి. నాతో' అన్నాడతను.

లోపల ఒక గదిలోకి తీసికెళ్ళాడు. గదిలో ఒక మూల బల్లమీద శవం వుంది. గుడ్డ తీసి 'ఇతన్నేనా మీరు చూసింది' అన్నాడు.

సత్యం పరీక్షగా చూశాడు. 'ఇతనే' అన్నాడు సంతోషంగా.

'ఇతనే.. ఇతని పేరు శివానంద్.. స్వీడరు. ఇతనికి ఫిట్సుట.. అలాగని కార్డు మీద రాసి వుంది.' గబగబా అనే శాడు. అని చిత్తరపోయాడు.. ఏదో కరు ప్పులో ఎగదన్నినట్టు రికార్డులా వాగేశాడు.

'ఏం కార్డు' అన్నాడు యస్. ఐ.

'అతని జేబులో పర్సులో కార్డుంది. ఇతని పేరు శివానంద్.'

యస్. ఐ. గది కప్పు పగిలేటట్టు నవ్వేడు.

'ఇతని పేరు శివానంద్ కాదు..మీకెన్ని తెలుసు మీకు?.. ఇతను రహీమ్.. పిక్ పాకెట్.. దొంగ. బతికి మాకు దొరకలేదు. చనిపోయి దొరికాడు పర్సు అతని జేబులో లేదే' అన్నాడతను.

'నా దగ్గరే వుంది.. ఇదే'.. గబగబా తీశాడు జేబునుండి సత్యం.

'రహీమ్ జేబులోది తీసి తెల్లారిస్తే.. వాటు! నాతో రండి' అన్నాడు సత్యంతో..

సత్యం పేరు జారిపోయాడు.

ఇద్దరు పోలీసులు చెరి ఒక రెక్క పట్టుకున్నారు. పట్టు.. అప్పుడుగాని వెక్కం పడలేదు సత్యానికి..

యస్. ఐ. నవ్వుతున్నాడు.

సీత కళ్ళముందు మెదిలింది సత్యానికి.

పోలీసులతో వెళ్తున్న సత్యానికి.. చని పోయిన తల్లిదండ్రులే జ్ఞాపకమొచ్చారు.. అత్తావారూ.. బెజవాడా.. ప్రవేటు కంపెనీ. జ్ఞాపకమొచ్చాయి.

కళ్ళలో నీళ్ళు తిరిగినై.. "ఛీ! ఇంకా నేర్చుకోవాల్సి!" అనుకున్నాడు కళ్ళు తుడుచు కుంటూ... ●



# కొత్త సీరియల్ ప్రారంభం

# సుప్రభాతం

(సీరియల్)

రంగధామ్

సత్యమూర్తి తలెత్తి చూశాడు. తన మిత్రుడైన ప్రకాశం కన్పించాడు. అతనితో బాటు మరి నలుగురు వ్యక్తులున్నారు.. అందరూ మంచి ఖరీదైన దుస్తులలో వున్నారు. వారిని చూచి పొడిగా నవ్వాడు సత్యమూర్తి, మాట్లాడడం చాతకాక.

"ఆలా వున్నావేం? అందరూ క్షేమమేనా? అసలు మీయింటికి వద్దామనుకున్నా కాని అర్జెంటుగా కలెక్టరుతో మాట్లాడవలసి వుండడంవల్ల అలా తిన్నగా వెళ్ళిపోయాను. ఇదిగో వీరంతా మాఫ్యాక్టరీ డైరెక్టరులు. నాన్నగారూ, చెల్లాయి, కులాసాయేనా?"

"నాన్నగారు పోయారు" అన్నాడు దిగులుగా సత్యమూర్తి. ప్రకాశం ఆశ్చర్యపోయాడు. "అరెరె!" అని విచారం ప్రకటించి "ఏం జబ్బు?" అని అడిగాడు.

"గుండెజబ్బు" అన్నాడు సత్యమూర్తి విచారుగా శూన్యంలోకి చూస్తూ. మిత్రుడి పలకరింపు అతనిలో విచారాన్ని రేపింది.

"ఎన్నాళ్ళయింది?"

"రెండేళ్ళయింది"

"పాపం! మనం విడిపోయి మూడేళ్ళయింది కదూ. నాకు తెలియలేదు సుమా. అయితే నువ్వు ఇప్పుడు ఎందులో పని చేస్తున్నావు?"

"ప్రస్తుతం ఖాళీయే. మొన్నటిదాకా బ్యాంకులో పని చేశాను. కాని కొన్ని పరిస్థితుల కారణంగా వదిలెయ్యవలసి వచ్చింది"

"అరెరె చాలా చికాకులలో పడిపోయావన్నమాట. నాకు ఈ విషయాలేమీ తెలియలేదు సుమా. అయితే ఒక పని చెయ్యి. నువ్వు రామవరం వచ్చెసెయ్యి. అక్కడ మా సుగర్ ఫ్యాక్టరీలో చాలా ఖాళీ లున్నాయి. కొంచెం వళ్ళెటూరనే బెంగేగాని, నీకు ఏ లోటూ వుండదు. తక్కిన విషయాలన్నీ నేను చూసుకుంటాను" అన్నాడు ప్రకాశం.

"తప్పకుండా అలాగే చేస్తాను" అన్నాడు వికసించిన మొహంతో సత్యమూర్తి. అప్పటికి అతనిలో కొంత ధైర్యం వచ్చింది.

"వెంటనే బయల్దేరగలవా?"

"ఇక్కడి వ్యవహారాలన్నీ పరిష్కరించుకోవడానికి నాలుగైదు రోజులు పట్టుందేమో!" అని ఆలోచిస్తూ అన్నాడు.

"అందుకేమీ ఫరవాలేదు. నాలుగు కాకపోతే నెలరోజులైనా సరే, నీ కోసం ఒక పోస్టు వుంచేస్తాను. నువ్వేమీ దిగులు పడకు. నీకేం కావాలన్నా నాకు తెలియజెయ్యి. వస్తా! ఇవాళొక అర్జెంటు వ్యవహారం గురించి వెళ్ళిపోవలసి వస్తోంది. లేకపోతే ఇంటికి వచ్చేవాణ్ణి" అంటూ కారెక్కాడు ప్రకాశం. అతని సహచరులు కూడా కారులో సర్దుకున్నారు.

సత్యమూర్తి అతన్ని సాగనంపుతూ, "అసలు నేనే నీ వద్దకు వద్దామనుకుంటూంటే, అదృష్టవశాత్తూ, నువ్వే కలిశావు. ఇవాళ చాలా సుదినం" అన్నాడు. ఇద్దరు మిత్రులూ సంతోషముఖాలతో చూసుకుంటూంటే, కారు మెల్లిగా కదిలిపోయింది.

రోడ్డు మీద కొద్దిక్షణాలు నిలబడిపోయిన సత్యమూర్తి మనసులో ఏవో ఆలోచనలు తిరిగిపోయాయి. రోడ్డు మీద ట్రాఫిక్ మళ్ళీ అతన్నిమామూలు స్థితికి తీసుకు వచ్చేలోపల ఏదో పరధ్యానంలో పడిపోయాడు. ప్రకాశం గురించే ఆలోచించ సాగాడు. అయిదేళ్ళలో ఎంత మార్పు! ప్రకాశం ఇప్పుడు చాలా గొప్పవాడై పోయాడు. ఒకప్పుడు జీవితం మీద విరక్తితో ఆత్మహత్య చేసుకోడానికి సిద్ధపడ్డ ప్రకాశం, ఇప్పుడు కొన్ని లక్షల కధికారి, అని తను విన్నాడు. కాలం మానవ జీవితంలో విచిత్రమైన మార్పులు తెస్తుంది!

సత్యమూర్తి, ప్రకాశం ఇద్దరూ స్కూలులో కలిసి చదువుకున్నారు. పద్నాలుగో ఏటి నుండి పద్దెనిమిదో ఏటి వరకూ ఇద్దరూ చాలా స్నేహంగా మెలిగారు. తరువాత ప్రకాశం చదువు మానేశాడు. సత్యమూర్తి మరొక ఏడాది చదివాడు. ప్రకాశం వాళ్ళ వూరొదిలి పోయాడు. అతని పరిస్థితులు చాలా చిత్రంగా పరిణమించాయి. తరువాత ఒకనాడు హఠాత్తుగా కన్పించి కొన్ని విషయాలు చెప్పాడు. వాటి సారాంశమేమిటంటే, అంతవరకూ ఎంతో గారాబంగా పెంచిన తండ్రి చనిపోవటంతో, అతని పెద్దన్న ప్రకాశాన్ని నానాపాటులూ పెట్టి, ఇంట్లోంచి పొమ్మన్నాడు. అందుకు ప్రకాశం ఎంతో దుఃఖించి చివరకు ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమయ్యాడు. కాని విధివశాత్తూ, కొందరు మిత్రులు ప్రోత్సహించి, ఆ పన్నె విరమించి మళ్ళీ నూతన జీవితం ఆరంభించేటట్లు చేశారు అతని చేత. అది జరిగి సుమారు అయిదారు సంవత్సరాలయింది. క్రమంగా ప్రకాశం పరిస్థితులలో మార్పొచ్చింది. తరువాత మరొక రెండేళ్ళ దాకా అప్పుడప్పుడు ఇద్దరూ కలుసుకొంటూనే వున్నారు. మూడేళ్ళ నుంచి బొత్తిగా కలియడం మానేశారు. తను ప్రకాశం గురించి వింటూనే వున్నాడు. రామవరంలో అతనొక బంగళా కట్టి వుంటున్నాడు. చాలా పలుకుబడి సంపాదించాడు. చాలా కష్టపడి సంపాదిస్తున్నాడు. ఒక ఫ్యాక్టరీ కూడా ప్రారంభించాడు. అది మరొక సంవత్సరంలో పని చెయ్యటం ప్రారంభిస్తుంది. ముందు ముందు ప్రకాశానికి ఉజ్వల భవిష్యత్తు కన్పిస్తోంది.

రోడ్డు వెంట పరధ్యానంగా నడుస్తున్న సత్యమూర్తికి ఒక సైకిలు రిక్షా ఢీ కొట్టబోయి, ప్రక్కనుంచి దూసుకుపోవటంతో మళ్ళీ తన ప్రస్తుత స్థితి జ్ఞాపకమొచ్చింది. తను ఎటువంటి క్లిష్ట పరిస్థితులలో వున్నాడో జ్ఞాపకం వచ్చి త్వరత్వరగా ఇంటి



వైపు నడవ నారంభించాడు, అప్పటికే ఒంటి గంట దాటినందు వలన.

ఇద్దరు, విభిన్న మనస్తత్వాలూ, విభిన్న పరిస్థితులూ కలిగిన వ్యక్తుల మధ్య ఒక విచిత్రమైన స్నేహమూ, విశిష్టమైన ఆత్మీయతా ఏర్పడటానికి ఉదాహరణగా ప్రకాశం, సత్యమూర్తుల గురించి చెప్పవచ్చు. ఇద్దరి మనస్తత్వాలికీ చాలా భేదముంది.

సత్యమూర్తి సాత్వికుడూ, ఆలోచనా పరుడు, ధర్మభీతి కలవాడు. ప్రకాశం చాలా ఉద్రేకపరుడు, పదహారణాలా కార్యవాది. దేనికీ జంకడు. ఇద్దరూ కలిసి చదువుకునే రోజుల్లో ప్రకాశం తను పరీక్షలు పాసవడానికి ఎక్కువగా సత్యమూర్తి మీదనే ఆధారపడేవాడు.

ఇద్దరూ కలిసి చదువుకుంటూండేవారు సత్యమూర్తి ఇంటి వద్ద. ప్రకాశం తరుచూ సత్యమూర్తి ఇంటి వద్దనే గడుపుతూండేవాడు. సత్యమూర్తి చెల్లెలు కళ్యాణి కూడా వీళ్లతో కలిసి తెగఆడేది. సత్యమూర్తికి ఒక్కర్తే చెల్లెలు. అన్నాచెల్లెళ్లిద్దరూ చాలా తెలివైనవారు.

ఇప్పుడు సత్యమూర్తికి ఇరవైనాలుగేళ్లు. మనిషి చామన ఛాయగా వుంటాడు. సన్నటి,పొడుగైన ఆకారం. అతని మొహంలో వున్న ప్రత్యేకతంతా అందమైన ముక్కు. అది సూటిగా ప్రారంభమై, చివర తమాషాగా వంగి, ముఖానికంతా ఒక ఆకర్షణ తెచ్చింది. అతను ఎప్పుడూ చిరునవ్వుతో కన్పిస్తాడు. జీవితంలో ఎన్ని క్లిష్ట పరిస్థితుల నెదుర్కొంటున్నా, క్రుంగిపోక ధైర్యంతో సాగిపోతున్న వ్యక్తి యొక్క చిరునవ్వు అది. అతనిని చాలామంది అభిమానించడానికి ఆ చిరునవ్వొ వ్కటే కారణం. హృదయం నిర్మలమై, చేసే పనిలో జడియవలసింది లేక, ఆడే మాటలో అబద్ధం లేశ మాత్రమూ లేని, వ్యక్తిమొహంలో ప్రతిబింబించే చిరునవ్వు అది.

రాండపర్తిలో వున్న ఒక చిన్న ఇంటిలో, సత్యమూర్తి తల్లితోనూ, చెల్లెలితోనూ కాపురం వుంటున్నాడు. అతని తండ్రి రెండేళ్ల క్రిందట చనిపోతూ, రెండువేల రూపాయల అప్పూ,వివాహం కావలసిన చెల్లెలి బాధ్యతా సత్యమూర్తి కప్పగించాడు. అప్పుల వాళ్లు తన పరువు తీసేందుకు సిద్ధంకాగా ఒకవ్యక్తి అడ్డువడి ఆ సొమ్ము నోటిమాట మీద సత్యమూర్తి కిచ్చి, అతని చేత అప్పులన్నీ తీర్పించి, మనిషిని నిలబెట్టాడు. చెల్లెలికి ఇలాగే ఏళ్లు దాటాయి. తను సం రాన్ని గడపడానికి తంటాలు పడ కాకుండా, చెల్లెలి వివాహం గురించి కూ ప్రయత్నం చెయ్యాలి. కొంతవరకూ చేస్తు న్నాడు కాని కట్నాల కోలాహలం పెరి పోయిన ఈ కాలంలో వివాహం అం సామాన్యం కాదు కాబట్టి తన ప్రయత్నా లేమీ కలిసి రాలేదు.

సత్యమూర్తి ఇంటికి చేరుకున్నా ఇంట్లో చెల్లెలు లేదు. ఎవరో స్నేహితు ఇంటికి వెళ్లింది. తల్లి ఒక్కర్తే భాగవత చదువుతూ కూచుంది. ఆమె వయస్సు ఏభై ఏళ్లుంటాయి. పచ్చని శరీరచ్ఛాయ. త వెంట్రుకలు చాలావరకూ నెరిసాయి. కొడు కుని కాళ్లు కడుక్కోమని చెప్పి వడ్డన కుపక్రమించింది.

భోంచేస్తూ సత్యమూర్తి "ప్రకాశం కన్పించాడమ్మా" అన్నాడు.

"ఆహా! కులాసాగా వున్నాడా?"

"అతనికేం. ఇప్పుడతను చాలా పలుకుబడి గల పెద్దమనిషి. ఒక ఫ్యాక్టరీ కట్టిస్తున్నాడు. రామవరంలో అతని మాట కెదుర్లేదు. నన్ను చాలా ఆప్యాయంగా పలకరించాడు."

"మీ పరిస్థితులతనికి తెలుసా?"

"అన్నీ చెప్పాను. నన్ను వెంటనే వాళ్ళ వూరు వచ్చెయ్యమన్నాడు, షుగర్ ఫ్యాక్టరీలో ఏదో వుద్యోగం ఇస్తానన్నాడు."

"బ్రతికాం. ఈ అంధకారంలో ఒక వెలుగు రేఖను సూచించాడన్నమాట భగవంతుడు" అంటూ భగవంతుణ్ణి తలుచుకుంటూ సత్యమూర్తి తల్లి రుక్మిణమ్మగారు.

"ఇప్పుడీ బాకీలన్నీ తీర్చే మార్గం చూడాలి."

"చిల్లర బాకీలు రెండు వందల దాకా వుంటాయి. అవి తీర్చేస్తే, రామదాసుగారికీ, గురునాథానికీ ఏదో సర్ది చెప్పవచ్చు."

"అవును" అన్నాడు సత్యమూర్తి చేతులు కడుక్కుంటూ. అతనికి రామదాసు గురించి ఆలోచించినప్పుడల్లా మనసు ఒకరకమైన కృతజ్ఞతతో నిండిపోతుంది. అటువంటి సహృదయుణ్ణి తను ఇంతవరకూ చూడలేదు. మనిషి గౌరవం నశించి పోయేటందుకు, నలుగురిలో అవమానం తధ్యమైన సమయంలో, ఆదుకొనేవారూ తన నాదరించరని స్పష్టపడి నప్పుడు, తండ్రి మరణంతో మనసు క్రుంగి నీరసపడిపోయినప్పుడు రామదాసు అన్ని విధాలా ఆదుకున్నాడు. ఆయనకూ తనకూ వున్న పరిచయం చాలా స్వల్పం. అయినా ఏదో ఒక అవ్యాజ ప్రేమతో తన నాదరించి, డబ్బు సర్దుబాటు చెయ్యడమే కాకుండా, తన కన్నిటికోసమూ అండగా నిలబడ్డాడు. ఆయన ఋణం తను ఎప్పటికైనా తీర్చుకో గలుగుతాడా? అనుకున్నాడు. ఆయనకు సర్ది చెప్పడం అంత పెద్ద విషయమేమీ కాదు. అసలు తను ఆ బాకీ గురించి ఆలోచించ నక్కర లేదనీ, అది తీర్చకపోయినా ఇబ్బంది లేదనీ రామదాసుగారు తనతో అనేకసార్లు చెప్పారు. గురునాథానికి కూడా ఏదోవిధంగా సర్ది చెప్పవచ్చు. అతను కిరాణాకొట్టుదారు. అతని కొట్టు మీద తను అరువు వాడుకోవ టం అలవాటయి పోయింది. ఎన్ని నెలలాల స్యం చేసినా డబ్బు కోసం అతను తొందర పెట్టడు. తనకు మంచి వుద్యోగం మైందని తప్పక సంతోషించి, బాకీని తీరుబాటు చూసుకుని తీర్చవచ్చునని అతనే అంటాడు. ఇటొచ్చీ చిల్లరబాకీల విషయమే - ఆలోచించాలి.

భోజనంచేసి, మంచం మీద నడుం వాల్చి తన పరిస్థితుల గురించి ఆలోచించుకుంటూ రెండుమూడు గంటలు విశ్రాంతి తీసుకున్నాడు. తరువాత ఏదో విషయం జ్ఞాపకమొచ్చిన వాడిలా లేచి, ఊళ్ళోకి బయల్దేరాడు. అతని మనస్సులో ఉనుని కలుసుకోవలసి వస్తుందేమోనని కొంచెం బెరుకుగా వున్నా, అనంతరావుగారిని కలుసుకోక తప్పదని పించింది. ఆయన సానుభూతి తనకు చాలా అవసరం.

అనంతరావుగారు కాలేజీ లెక్చరరు. ఆయనకు ఏభై ఏళ్ళుంటాయి. మొహం విశాలమైనది. జుట్టు బాగా నెరిసింది. ఆయనది భౌతికశాస్త్రం. ఆయన విజ్ఞానశాస్త్రం గురించి అనేక పుస్తకాలూ, వ్యాసాలూ, రాశారు. పాశ్చాత్యుల విజ్ఞానం అంటే ఆయనకు అపారమైన గౌరవం. శాస్త్రీయ దృక్పథం కావాలని ఆయన విరివిగా ప్రచారం చేస్తున్నారు. విజ్ఞానశాస్త్రాన్ని ప్రజా బాహుళ్యంతో వ్యాపింప జెయ్యాలని ఆయన కృషి చేస్తున్నారు. అంతేకాక హైందవ ప్రాచీన విజ్ఞానంలో గల గొప్పతనాన్ని కూడా ఆయన తన వ్యాసాలలో ఉగ్గడిస్తూంటారు. మనపూర్వుల గొప్పదనం ఆయనకు తెలుసు. ప్రస్తుతం మన దేశంలో చైతన్యం పూర్తిగా రాలేదని ఆయన ఆవేదన.

ఆయన ఇల్లు జూబ్లీ గార్డెన్సులో వుంది. సత్యమూర్తి వెళ్ళేసరికి ఆయన ఏదో రాసుకుంటున్నారు. సత్యమూర్తిని చూసి "రావోయ్ మూర్తీ రా!" అని సస్మితంగా ఆహ్వానించారు.

"అమెరికా వాళ్ళు చంద్రుడి మీదకు పంపిన రాకెట్ గురించి వ్యాసం రాసిమ్మన్నారు పత్రికల వాళ్ళు. రాస్తున్నాను. ఏమి అద్భుతమైన విషయాలు కనుక్కుంటున్నారోయ్!"

"మనదేశంలో కూడా అంత వైజ్ఞానిక ప్రగతి సాధించగల్గుతా మంటారా?" అని అడిగాడు సత్యమూర్తి ఆయన కెదురుగా కూర్చుంటూ.

"భవిష్యత్తు గురించి చెప్పలేముగాని ప్రస్తుత పరిస్థితులలో సాధ్యంలేదు. ఉదాహరణకి ఆయుష్య హామేనల్లు డాక్టరు అమెరికాలో పెద్ద చదువు చదువుకొని మన దేశానికి వచ్చాడు. ఇక్కడి ఉద్యోగ పరిస్థితులూ, లాబరేటరీలలోని వాతావరణం చూశాడు. వాడికి ఎంత ఆలోచించినా మనదేశంలో విజ్ఞాన ప్రగతి భవిష్యత్తులో ఉజ్వలంగా ఉంటుందని తోచలేదు. అందువల్ల వాడు తిరిగి అమెరికా వెళ్ళిపోదల్చుకున్నాడు. అక్కడ వినియోగమైనట్లుగా తన విజ్ఞానం ఇక్కడ వినియోగం కాదని వాడు గ్రహించాడు. దీనిని బట్టి మన పరిస్థితి ఎలా వుందో వేరే చెప్పక్కరలేదు. ఇటువంటి సంఘటనలెన్నో వున్నాయి."

"అయితే మనవాళ్ళు విదేశీయులంత తెలివైన వాళ్ళుగాని, సమర్థత గలవాళ్ళుగాని కారంటారా? స్వతంత్రం వచ్చిన దగ్గర నుంచీ మనం ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి, ఎన్నో పరిశ్రమలు స్థాపించి, ప్రణాళికల ద్వారా ఎంతో కృషి చేస్తున్నాం కదా! ఇదంతా ప్రగతి సూచకం కాదా?"

"మనకు తెలివితేటలు లేకగాని సమర్థత లేకగాని లోపముందని చెప్పను. మనం కొంత ప్రగతి సాధించిన మాట వాస్తవమే. కాని ఇంకా సాధించగలిగి వుండేవాళ్ళం, మనకే గనక ఉన్నత విలువలూ, ఆదర్శాలూ వుంటే. స్వతంత్రం సాధించేవరకూ, మనకొక ఆదర్శం, దాన్ని సాధించడంలో అందరూ నడుంకట్టి తమ సర్వస్వం త్యాగం చేసి కార్యరంగంలోకి దూకడం జరిగింది. కాని స్వాతంత్ర్యం సాధించాక ఆ దీక్ష అదృశ్యమై పోయింది. ఇప్పుడెంత సేపూ ఎవడి స్వలాభం వాడు చూసుకోవటం ప్రారంభమైంది. అవినీతి, పలుకుబడి, డబ్బూ కలవాళ్ళు తమ సాటి ప్రజలనే దోచుకుని జీవిస్తున్నారు. అవినీతి మన దేశంలో అంత ప్రమాదకరమైన విషయంకాదు. అది ఇతర దేశాలలో కూడా వుంది. కాని మనలో ఏకీభావం లేకపోవడం, ఒకగొప్ప ఆదర్శం కోసం కృషి చెయ్యకపోవడం అనేవి ముఖ్య లోపాలు."

అనంతరావుగారికి వైజ్ఞానిక విషయాలంటే చాలా ఇష్టం. వాటి గురించి చర్చ ప్రారంభిస్తే ఆయన అందులో తన్మయులై పోతారు. ఎవరికైనా ఆయనతో పనుంటే ముందు కొంచెం సేపు ఆ చర్చ జరిపితే ఆయన తరువాత వారడిగినవాళ్ళ పనిని తప్పక చేస్తానంటారని అందరి అభిప్రాయం. సైన్సు వల్ల ఈ ప్రపంచం ఎంతో ప్రగతి సాధించిందని అది లేకపోతే మనుష్యజాతి నానా హీనస్థితిలో వుండే

ని ఆయన వాదిస్తారు. సత్యమూర్తి తరుచూ ఆయన వద్దకు వచ్చి విజ్ఞాన విషయాలూ, ఆయనకు సంఘం పైన గల అభిప్రాయాలూ తెలుసుకుంటూ వుంటాడు. ఆయన ఒక గొప్ప మేధావి అని అతని విశ్వాసం. చాలామందికి అదొక విపరీత ధోరణిగా కన్పించినా, సత్యమూర్తికి మాత్రం ఆయనలో ఒక ప్రత్యేకత కన్పించేది. ఒకవ్యక్తి ఎంత విశాల హృదయుడు కాకపోతే తన గురించి, తన కుటుంబం గురించి ఆలోచించడం మానేసి సంకుచితత్వం వదిలి, మానవజాతినంతనూ దృష్టిలో వుంచుకొని ఆలోచించడమే కాక, ఈ విశాల విశ్వంలో నక్షత్రాలూ, గోళాలూ, గ్రహాలు గురించి ఆలోచిస్తాడు! అతని మనసులో ఎంత సౌందర్యం వుంటున్నట్టు! న్యూటన్, ఐన్‌స్టీన్, వెల్స్, డార్విన్ మొదలైన మహామేధావు లంతా కూడా కేవలం తమ తెలివితేటల వలననే కాక, మానవజాతి యందుగల గౌరవం, ప్రేమల వలన తాము కనిపెట్టిన విషయాల ద్వారా అంత చైతన్యం తెగలిగారు. "వాళ్ళేం చేస్తున్నారో వాళ్ళకు తెలియదు, భగవంతుడా వాళ్ళని క్షమించు" అని అంటూ ప్రాణాలు విడిచిన క్రైస్తూ, "నేను దరిద్రులలోనే భగవంతుణ్ణి దర్శిస్తాను" అని తన ప్రతి అణువుననూ కోటి మానవుల కోసం సంతోషంగా త్యాగం చేసిన మహాత్ముడూ, ఏ ఔన్నత్య హృదయాన్ని ప్రదర్శించారో అదే ఉన్నత భావం, ఇటువంటి మనుషులలో కన్పిస్తుందని సత్యమూర్తి విశ్వాసం. వారు గొప్ప కార్యాలను సాధించకపోవచ్చు. కీర్తి, ప్రతిష్ఠల నార్జించకపోవచ్చు. కాని వాళ్ళ వద్ద ఏర్పాటు నేర్చుకో దగ్గర విషయాలూ, గౌరవించ దగ్గ విశేషం వుంటుందని సత్యమూర్తి నమ్మకం.

ఆయనతో ఇంకా చర్చను కొనసాగిస్తే, ఆయన చెప్పదగిన విశేషాలు, తను వినదగిన సంగతులూ ఎన్నో వుంటాయి, కాని ఆ చర్చలో ఎన్ని గంటలు గడిచిపోతాయో చెప్పలేము. తను కార్యార్థియై వచ్చాడు. వీలైనంత తొందరలో తన పని ముగించుకొని వెళ్ళిపోవాలనుకున్నాడు. తనకు ప్రకాశం వుద్యోగం ఇచ్చే విషయం సంగతి ఆయనతో చెప్పాడు.

"మంచిదోయ్. నీకు ఉద్యోగం అవడం చాలా సంతోషకరమైన విషయమే. కాని ప్రకాశంతో కొంచెం జాగ్రత్తగా వుండాలి. అతను వ్యక్తిగతంగా చాలా మంచివాడే, కాని పరిస్థితులకు లొంగిపోతాడు. అందువల్ల అతనికి దూరంగా వుండడం మంచిది. అయితే వెంటనే బయల్దేరి వెళ్ళిపోతావా?"

"ఇక్కడ కొన్ని చిల్లర బాకీలున్నాయి. అవి తీర్చుకుని వెళ్ళిపోదామని వుంది. పెద్ద అప్పులు కెలాగో సర్ది చెప్పవచ్చు."

"అలాగా నీకు డబ్బేమైనా కావలిస్తే నాతో చెప్పునేనిస్తాను. సువ్వు సంకోచించ నవసరంలేదు." అన్నారాయన.

ఆయన మంచితనాన్ని తన హృదయంలోనే పొగొడుకుంటూ, ఎలా అడగడమా? ఎంత అడగడమా? అని ఆలోచించ సాగాడు కొన్ని క్షణాలు.

అదేసమయంలో రెండు కాఫీ కప్పులతో ఒక యువతి ప్రవేశించింది. ఆమె వయసు ఇరవై లోపు. చక్కని శరీర సౌష్ఠవంగల వ్యక్తి. చామనఛాయ, గుండ్రని మొహం, కంటికి కళ్ళజోడుంది. ఆమె అనంతరావు గారి కుమార్తె ఉమ. యూనివర్శిటీలో ఆనర్సు చదువుతోంది. ఆమె రాగానే, "మన మూర్తి ఇక్కడ నుండి మకాం ఎత్తేస్తాడుటమ్మా. అతనికి మంచి వుద్యోగం దొరికింది." అన్నారు.

"కంగ్రాచ్యులేషన్స్. ఎక్కడికి వెళ్తారు? బొంబాయా? ఢిల్లీయా? మద్రాసా? చెప్పండి. నేను కూడా అక్కడికే వచ్చి చదువుకుంటాను. ఈ వైజాగ్‌తో నాకు 'బోరె'త్తిపోతోంది."

"అబ్బా! అటువంటిదేమీ — పెద్దవూరు కాదు. చిన్న పల్లెటూరు, రామవరం అక్కడ ప్రకాశం ఒక ఫ్యాక్టరీ కట్టించాడు. అందులో చేరుతున్నాను."


"బాబోయ్! పల్లెటూరా!" అంది ఉమ వాళ్ళకు దగ్గరలోనే ఒక కుర్చీ కూర్చుంటూ.

వాళ్ళిద్దరూ నవ్వారు. "ఏం. ఉమా అలా అన్నావ్?" అని అడిగాడు మూర్తి కాఫీని త్రాగుతూ, ఉమని చూసినప్పుడు మూర్తి కెంటుపేతో వెగటుగా వుంటుంది. ఆమె సాధారణంగా పమిటను భుజంలోనే మీద నుంచే వేసుకుంటుంది. కాని మూర్తి అది అంతగా కదల్చలేదు. ఆమె మూర్తి దగ్గరలో వుంది.

"వద్దండి. పల్లెటూరులో ఉండడం కష్టం. చిన్న చిన్న ఇళ్ళూ, బురదా, రోడ్లు తగిన సౌకర్యాలు లేకపోవడం, అన్నిటికన్నా అక్కడవుండే మొద్దు మనుషులూ, మైగాడ్ ఒకరేం 'కంపెనీ' వుంటుంది? అక్కడ ఎలా బతగ్గలం? 'ఇంపాసిబుల్!' మీరు నాలుగు రోజుల్లో తిరిగి వచ్చేస్తారు."


"మరి పల్లెటూరులో వున్న స్వచ్ఛమైన గాలి, ప్రకృతి సౌందర్యం, అమాయక ప్రజా, ప్రశాంతమైన వాతావరణం, మంచివాటి, వీటి గురించి ఆలోచించవేం?" అన్నాడు సత్యమూర్తి.

"అవన్నీ పట్టి కబుర్లు. అమాటకొస్తే, ఈ రోజుల్లో పల్లెటూళ్ళలోని వాతావరణమంతా రాజకీయాలతో కలుషితమైపోయింది. అక్కడికి వెళ్తే మీరు కూడా



# సింగర్*

## ధరవరులను తగ్గించుచున్నాము... ఇప్పుడు అన్నీ మెర్రిట్* కుట్టు మిషనుల ధర చాలతక్కువ




మెరిట్టు కుట్టు మిషనులు అన్ని మోడల్సుకును, ఆకర్షణీయమైన విధంగా ధరల తగ్గింపును సింగర్ కంపెనీ ప్రకటించుచున్నది.

ప్రతిదినము మహత్తరమైనదే.. మీకు చేరువలోనున్న అథరైజుడు సింగర్ డీలరువద్దకుగాని, సింగర్ షాపు వద్దకుగాని వేగిరము వెళ్ళండి! ఇప్పుడే ధరల తగ్గింపు వలన కలుగు అవకాశమును వినియోగించుకోవండి.

> క్రొత్తగా తగ్గించిన
> అద్దె కొనుగోలు విధానము
> మొదటి కిస్తీ అతి తక్కువలో తక్కువ
> **రు.31లు**

సింగర్ కంపెనీ ట్రేడ్ మార్కు

ఉత్పాదకతలో క్రొత్త స్థాయి- ధరల తగ్గింపుతో క్రొత్త ప్రమాణం

SINGER SEWING MACHINES

సింగర్ వారి ఉత్పత్తియైన

సింగర్ కీర్తి మెరిట్టు పేరుతో

ఆ రావికేయగారితో చిక్కుకుపోయాను. ఉన్న కాస్త మనశ్శాంతి పోతుంది." అంది ఉమ.

అనంతరావుగారు లేచి, "నేనిప్పుడే లైబ్రరీకి వెళ్ళి ఒక పుస్తకం తెస్తాను. మీరిక్కడే వుండవోయ్" అని చెప్పివెళ్ళారు. ఆయన వెళ్ళిపోగానే ఉమకు కొంత బరువు తగ్గినట్లయింది. సత్యమూర్తికి మాత్రం బోలెడు బరువు నెత్తి మీద కెత్తినట్లుంది. తను ఉమతో ఒంటరిగా వుండటం ఇష్టం లేదు. అయినా ప్రస్తుతం అంతకన్నా గత్యంతరం లేదు.

తండ్రి వెళ్ళిపోగానే ఉమతో కొంత, మాట్లాడింది. "నిజంగానే వెళ్ళిపోతారా?" అంది. మాటలో కొద్దిగా ఆందోళన వ్యక్తపరుస్తూ, "అవును ఉమా, నా పరిస్థితులు రోజు రోజుకీ దిగజారుతున్నాయే కాని అభివృద్ధి చెందే మార్గం కన్పించటంలేదు. ఈ ఊరి నుంచి దూరంగా వెళ్ళిపోతేనైనా కొంతవరకూ కష్టాలు గట్టెక్కుతాయేమోనని ఆశగా వుంది." అన్నాడు సత్యమూర్తి, తన హృదయంలోని భారం అణచుకోలేక.

ఉమ కొన్ని క్షణాలు మాట్లాడలేదు. తరువాత మెల్లగా, "మీరు నాకు దూరమైపోతారంటుంటే ఎంతో బాధగా వుంది. అక్కడికి వెళ్ళినా నన్ను మర్చిపోరు కదా?"

"నిన్నూ మర్చిపోలేను. మీ నాన్నగారి మంచిని మర్చిపోలేను."

"నేను రాసిన ఉత్తరానికి కనీసం జవాబైనా ఇస్తారనుకున్నాను." అంది ఉమ, మొహం ప్రక్కకు త్రిప్పి.

"ఏం రాయాలో నాకు తోచలేదు."

"అవును ఎందుకు తోస్తుంది? ఒక స్త్రీహృదయంతో ఆటలాడటం మీ మగవాళ్ళకు చాలా సరదా కదూ? మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న స్త్రీకి, జవాబివ్వటమే మీకు కష్టమైపోతుంది. పోన్లెండి నన్ను మర్చిపోరన్నారు. ఆ మాట నిలబెట్టుకుంటే అదే చాలు."

సత్యమూర్తి ఆమె మాటలకు ఏం జవాబివ్వాలా? అని ఆలోచించసాగాడు. తను ఆమె హృదయంతో ఆటలాడలేదు. కనీసం ఒకనాడైనా తను ఆమెను ప్రేమిస్తున్నానని చెప్పలేదు. అయినా ఆమె ఆరోపణలను, గట్టిగా ఎదిరించే ధైర్యం లేకుండా వుంది. ఆమెకూ తనకూ చిన్నప్పటి నుంచీ పరిచయం వుంది. ఇద్దరికీ వివాహం అవుతుం దని కూడా చాలామంది అనుకున్నారు. అనంతరావుగారు కూడా అదే అభిప్రాయంతో వున్నారు. ఉమ, రెండుమూడు సంవత్సరాల నుండి, అతనే మాత్రం ప్రోత్సహించినా, వచ్చి అతని చేతుల్లోకి వాలేటట్లుంది. కాని అతనిలోనే చాలా మార్పు వచ్చింది. స్త్రీ అంటే కొన్ని అభిప్రాయాలు కలిగాయి. ప్రేమకూ, కామానికీ చాలా భేదం వుందనీ ఉమది నిజమైన ప్రేమకాదనీ అనుకోసాగాడు. తను ఒక ఉత్తమ స్త్రీని, ప్రేమించదల్చుకున్నాడు. ఉమ యందు కొన్నేళ్ళ ఇష్టం చూపించిన మాట నిజమే, ఆమే తన ఊహాసుందరి అనుకున్నాడు ఆరోజుల్లో. కాని క్రమంగా అతని భావాలు మారిపోయాయి. ఒక మిత్రుడితో ఉమ తన్ను ప్రేమిస్తోందని చెప్తే, 'బలే చాన్సు. మంచి సుఖాన్ననుభవిస్తావ్' అని వెకిలిగా నవ్వాడు. తనకు కావలసింది, అదికాదు. ఉన్నత శిఖరాలపై విహరించే ప్రేమ కావాలి తనకు. కాని తన హృదయంలో అంత రక్తంగా ఉమయందు కోరిక కూడా లేదు. ఏదో పిరికితనం, తనని కాపాడకపోతే ఉమతో తను సంబంధం పెట్టుకుని వుండేవాడు.

"ఏమిటాలోచిస్తున్నారు?" అని అడిగింది ఉమ.

"అబ్బే, ఏమీలేదు. అనవసరంగా ఆశలు పెట్టుకుంటున్నావ్. నేను నీకు తగిన వాణ్ణి కాదనుకుంటాను."

"అలా అనకండి. మీకు తగిన దాన్ని నేను కాదేమోనని అనిపిస్తుంది. కాని నాలో వున్నదల్లా మీరంటే కలిగిన ప్రేమభావమేనూ. నిష్కల్మష హృదయంతో మిమ్మల్ని ప్రేమించడమే నా భాగ్యమనుకుంటాను... ఎప్పటికైనా మీరు నన్ను స్వీకరిస్తే..." అని ఉమ చెప్తుంటే అనంతరావుగారు తిరిగిరావడం జరిగింది. ఉమ మరిమాట్లాడ లేదు.

(సశేషం)

# ఏకకులం ఏర్పడేరోజులు ఎంతో దూరంలో లేవు

శ్రీమతి 'పంచాక్షరి'

సోదరి ఎస్. సత్యవతిగారి వేదనాపూరితమైన వ్యాసం హృదయం గల మానవులెవ్వరినైనా కదిలించి వేయగలిగినటువంటిదే. ఆమె అనుభవాలు చదువుతూంటే ఆమె ఎదుర్కొన్న అపహాస్యాలు తెలుసుకొంటుంటే బాధతో ఎవరైనా సానుభూతి చూపవలసిందే. ఎదగని సమాజం మీద అసహ్యం, ఎదిగిన హరిజనుల మనసుల మీద 'జాలి' కలుగవలసిందే.

కానీ ఈ ముఖ్యమైన సమస్యను సోదరి సత్యవతి గారు వెల్లడించిన తీరు, ఆమెను పాఠకుల సానుభూతికి దూరం చేసేలా ఉందని వ్రాయడానికి ఎంతో విచారిస్తున్నాను. ముఖ్యంగా ఇలాటి విషయాలు వ్రాసేటప్పుడు మాటల్లో ఎంతో పొదుపు, భావాల్లో చాలినంత సౌజన్యం ఉండాలి. కానీ సత్యవతిగారి వ్యాసంలో నిగ్రహం కొరవడి ఉత్త 'కడుపుమంట'ను వెల్లడించే వ్యాసంగా మాత్రమే తయారయింది.

'అగ్ర' కుల అతివనన్న అహంతోగానీ, అగ్రకులాల ప్రతినిధిలా దురుసుతనంతో గానీ నేనీ వ్యాసం వ్రాయడంలేదు. సోదరి సత్యవతి గారికీ సత్యవతిగారిలా భావించే మరికొందరు సోదరీమణులకీ ఈ రెండో కోణం నుంచి కూడా ఈ సమస్యను చూపడం నా వ్యాసం యొక్క ప్రధానోద్దేశం. నిష్కారంగా ఉన్నా నేను వ్రాసే నిజాలతో పాఠకులు ఏకీభవిస్తారని నమ్ముతున్నాను.

'అగ్రత్వం' అనేది అసలు కొందరి మనసుల్లోనూ సత్యవతిగారి మాటల్లోనూ ఉంది. ముందు ఈ భావాన్ని 'అగ్రపదాన్ని' తన మనసులో నుంచి దూరం చేసుకొని సోదరి సత్యవతిగారు ఈ వ్యాసం వ్రాయవలసింది. ఈ 'గిరి' ముందు వాళ్ల మనసుల్లోనుంచి మొదలంటా పోయినప్పుడే, హరిజనోద్ధరణ పూర్తిగా జరిగేది. 'కోలీ కోలీ ఎంత బాగున్నావే అంటే, కొమ్మెక్కి కూచుని కులికిం'దని మా అమ్మమ్మ వెనకటికి చెప్తుండేది. 'అగ్ర' కులమనే పదం మాటిమాటికీ వాడుతూ, ఆ కులాల వాళ్ళని అధికులుగా చూసినంత కాలం, 'అగ్ర'కులాల వాళ్లు అందలం ఎక్కి కూచుంటారంటే, ఆశ్చర్యం ఏముంది? ఓ ఉదాహరణ చెప్తాను. మావారు బ్యాంక్ ఉద్యోగస్తులు. వారితో పాటు అదే బ్యాంకులో పని చేస్తున్న 'రావు' గారు. (నిజమైన పేరు గాకపోయినా సౌలభ్యం కోసం ఇలా వ్రాస్తున్నాను) హరిజనులు. ఆయనకీ మావారికీ చాలా స్నేహం. రావు గారు మా ఇంట్లో మావారితో కలిసి ఎన్నోసార్లు భోంచేశారు. స్వయంగా నేనే వడ్డించేదాన్ని. రావుగారు కూడా మమ్మల్ని దర్శి భోజనానికి రమ్మనమని చాలాసార్లు పిలిచారు. కానీ ఏవో అడ్డంకుల వల్ల మాకు వెళ్లడానికి పడలేదు. అంతేగానీ, మరో విధమైన కారణం కాదని సత్యవతి గారికి మనవి. ఒకసారి ఎలాగో తీరిక చేసుకొని వెళ్లాం. తీరా అక్కడ జరిగిన సంఘటనతో రావుగారు మమ్మల్ని మరెప్పుడూ ఇంతవరకూ మళ్లీ భోజనానికి పిలవటంగానీ, మేమక్కడకి వెళ్లటంగానీ జరగలేదు. ఇంతకీ ఆ సంఘటన ఏమిటంటే. మేము రావు గారింటి గడపలో కాలు పెట్టీ పెట్టక ముందే ఆయన తల్లిగారు ఎదురొచ్చి "మీరు బ్రాహ్మలటగా. మా ఇంట్లో ఎట్టా బువ్వతింటారు? మాకు పాపం చుట్టుకోదూ?" అన్నది. దాంతో రావుగారి అవస్థను చూడవలసిందే. మేము ఊహించని ఈ సంఘటనకి తట్టుకోలేక తలలు వంచుకొని భోంచేయకుండానే తిరిగి వచ్చేశాం. మరి ఈ విషయంలో 'సిగ్గుతో చచ్చిపోవాల్సిం' దెవరో సత్యవతిగారే చెప్పాలి. ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే. సంస్కరణాభిలాష ఒక్క సత్యవతిగారు చెప్పిన 'అగ్ర' కులాల్లో ఎంత వ్యతిరేకతుందో హరిజనుల్లో కూడా అంతే వ్యతిరేకతుందనేది ముమ్మాటికి నిజం. ఒక్కచేతితో చప్పట్లు రావు గదా!




సత్యవతిగారు తన వ్యాసంలో కులత్వం రెచ్చగొట్టే విధంగా కొన్ని పదప్రయోగాలు చేశారు. ఒకచోట 'అగ్ర' కులాల మీద 'పగ'తో వ్రాసిన వ్యాసం కాదంటూనే, మరో చోట "హరిజన పిల్లలు పేరు రావడం ఆ బ్రాహ్మడు ఎలా సహిస్తాడు?" అన్నారు. ఏ సదుద్దేశ్యంతో ఈ మాట అన్నారో ఆవిడకే తెలియాలి మరి. ఆ వాక్యంలో ఆ 'బ్రాహ్మడి' అధిక్యతను త్రోసిరాజనాలనే 'కసి' తప్ప మరొకటి కనిపించడంలేదు. కాకపోతే మానవసహజమైన ఈర్ష్యాద్వేషాలను బ్రాహ్మణపరంగా అన్వయించి. బ్రాహ్మణుడికీ, హరిజనుడికీ తేడా కల్పించటం ఏమిటి? ఈర్ష్యా అసూయ మొదలైన

నాళాలు మనిషిని బట్టి ఉంటాయి గానీ కులానికి అతుక్కొని ఉంటాయా? అదే, బ్రాహ్మణ వ్యక్తి విద్యార్థియై - హరిజనుడే ఉపాధ్యాయుడై - అలాంటి సౌకర్యాలేగనక ఆ బ్రాహ్మణుడికి కలిగిస్తే - ఆ హరిజనోపాధ్యాయుడిలో 'ఈర్ష్య' కలగదని సత్యవతి గారు గ్యారంటీ ఇవ్వగలరా? ఇలాటి విషయాలు వ్రాసేటప్పుడు ఆమెగారు "ఆవేశానికి' కాక 'వివేకా'నికి ప్రాముఖ్యం ఇచ్చి ఉన్నట్లయితే ఆమె వ్యాసం అందులోని విషయాలు నిజమైన సానుభూతికి నోచుకొనేవి.

ఇలాంటి ఆవేశమే ఆవిడ మరో చోట చూపారు. డిన్నర్ పార్టీలో సహపంక్తిని కూర్చోడానికి ఒప్పుకోని పెద్దమనుషులు హోదా పెరిగింతర్వాత వారి అన్నయ్యతో భోజనం చేయడానికి సరదా పడుతున్నారని అన్నారామె. 'తప్పెలుగ చెరువుగ నిండిన..' అని సుమతీ శతకకారుడు చెప్పిన నీతివాక్యం 'విద్యావతియైన సత్యవతి గారికి తెలిసుండదని అనుకోను. అయితే దీనికీ కులానికీ సంబంధమేమిటో!

జిల్లాపరిషత్ ఛైర్మన్ జలిమణి గారిని విమర్శించారు సత్యవతిగారు. ఆ జి. ప. ఛై. జలిమణిగారు పెరిగిన వాతావరణం అలాంటిదై ఉంటుంది. కళ్ళముందే పనిపాటలు లేనివాళ్ళు మానసికంగా ఆర్థికంగా నలిగి చితికిన్న కుటుంబాల ఈ మార్పును ముందుగా ఊహించలేక - పరిణామాన్ని అర్థంచేసుకోలేక అలా అనుంటుందావిడ. దానికి సత్యవతిగారు ఆమెను పేపరుకెక్కిస్తే ప్రయోజనం?! పాఠకులు నన్ను క్షమించాలి. నాకు 'కులాభిమానం' లేదని ఆత్మవంచన చేసుకోను. కాని ఇతర కులాన్ని ద్వేషించే హీనత్వానికి మాత్రం దిగజారిపోలేదు. నేను ఇలా వ్రాస్తున్నానని 'హరిజన ద్వేషిని, వాళ్ళ అభివృద్ధికి వ్యతిరేకి' నని పాఠకులు భావించవలదని నా మనవి. కానీ రోడ్డు మీద కంకర రాళ్ళుంటే తెలివిగా పక్కకు తొలగడానికి బదులుగా కసిగా కాలితో తంతే ఏమవుతుంది? సత్యవతిగారి వ్యాసం అలాంటి ప్రయత్నమే.

ఒకరి 'మూఢనమ్మకాలు' మరొకరి 'గాఢనమ్మకా'లయినందు వల్లనే ఇంకా ఈ హెచ్చుతగ్గులు మనలో మిగిలి ఉన్నాయి. ఈ భేదాలు హరిజనుల అగ్రకులాల వారి మధ్యే కాదు. 'అగ్ర' కులానికి చెందిన వేరు వేరు శాఖల మధ్య ఇలాంటి భేదాలున్నాయని చెపితే సత్యవతిగారు అంగీకరిస్తా

## పాఠకాలోకం

రనుకుంటాను. ఈనాటికీ ఒకే కులంలో వారైనా శాఖాంతర కారణం వల్ల - వంట ఇంటిలోనికి రానివ్వటానికి కూడా వెనుకాడే వారున్నారన్నది అందరికీ తెలిసిన విషయమే. మరి ఈ తారతమ్యాలు అంతటా నశించిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి పరిష్కారం, రెచ్చగొట్టే మాటలతో వ్యాసాల్ని వ్రాయడంకాదు. మనదేశం వందల ఏళ్ళ పాటు పారతంత్ర్యంలో మునిగి తేలింది. అలాంటి సమయంలో పూజ్యబాపూజీ లాంటి వారు 'శాంతి' విధానాన్ని కాక బ్రిటిష్ వాళ్ళని కఠిన మాటలతో నొప్పించి బల ప్రయోగం ద్వారా లొంగదీయబూనుకున్నట్లయితే మనకు స్వాతంత్ర్యం అప్పుడే వచ్చి ఉండేదికాదు. ఈ వర్ణవిభేదాలకు కూడా ఈ 'శాంతి' సూత్రం వర్తిస్తుందని నా అభిప్రాయం.

ఏది ఏమైనా ఈ సమస్య ఇప్పుడంత ఘోరంగా లేదని నా భావన. నమ్మకం కలిగించని విధంగా లోచే సత్యవతిగారు చెప్పిన నిజాలు ఆమె ఒక్కరికో లేక ఆమెలాంటి ఏ కొద్దిమందికో పరిమితం అయుండవచ్చు. ఈనాడు పురుషుల్లో కులపరమైన ఈ అసమానత్వం చాలా తక్కువగా ఉంది. అసలా భేదాలే తెలియకుండా మెలిగే వివిధ కులాల పురుషులు ఎంతో మంది ప్రస్తుత సమాజంలో ఉన్నారన్నది నిజం. ఇకపోతే ఈ సమస్య వేళ్ళు తన్నుకొన్నది స్త్రీలలోనే. ఇంటికి యజమానురాలిగా ఉన్న స్త్రీ తరతరాల ఆచారాలకు కూడా యజమానురాలై మెలగుతుండటం వల్లనే ఇవి ఇంకా నశించిపోలేదు. దీనికి సరైన వైద్యం కాలమే చూపాలి. అంతేగాని వ్యాసాలు వ్రాసి నాటువైద్యం చేయబోతే దానివల్ల ప్రయోజనం సిద్ధించకపోగా విపరీత పరిణామాలకు దారి తీయవచ్చు.

కుల సమస్యను రూపుమాపడానికి మహనీయులెందరో కృషి చేశారు. వాళ్ళ తీవ్ర కృషి ఫలించి, 'ఇంతింతై వటుడింతై', అన్నట్లుగా పెరిగి పెద్దదై మొక్క స్థితి నధిగమించి మానై కూచున్నది. ఈనాడు ఉద్యోగాలకు అప్లికేషన్లలో రెండుమూడు కాలములు 'షెడ్యూల్డు కాస్టు'కు ప్రత్యేకం. విద్యాలయాల్లో ఉపకార వేతనాలు. చాలామటుకు 'వెనుకబడ్డ కులముల జాతులకూ' ప్రత్యేకం. కాలేజీలో సీట్లు సంపాదించడానికి, అసెంబ్లీలో సీట్లు సంపాదించడానికి కూడా ముందు హరిజనులకే ప్రాధాన్యత. మరి ఇన్ని ప్రత్యేకతలు ఏ అగ్రకులానికున్నాయో నాకైతే తెలియదు. అందుకే మా వారి మిత్రులొకరు చాలా కాలం నిరుద్యోగిగా ఉండి విసిగి వేసారి చివరికి "షెడ్యూల్డు కాస్టులో పుట్టినా బాగుండేదిరా" అని వాపోయారు మావారితో. ఈ పరిస్థితుల్ని చూస్తుంటే 'హరిజనులు' 'అగ్రకులాల' స్థాయిని చేరుకోవడం - అగ్రకులాల వారు హరిజనుల స్థాయిని చేరుకోవడం జరుగుతుందేమోనని అనిపిస్తున్నది. మరి ఈ సమస్య స్థానంలో మరో సమస్య తలెత్తకుండా చూడవలసిన బాధ్యత పాలకుల ముఖ్యకర్తవ్యం.

విద్యలేమి వల్ల - ధన లోపంవల్ల, రాజ సంస్కృతి, సంస్కార విహీనతలవల్ల, ఆహార వ్యవహారాల్లోని భేదాల వల్ల కలిగిన ఈ అసమానతలు ఆ 'లేములు' నశించిపోగానే, తప్పకుండా నశించిపోతాయి. 'అందచందాలు మాసినట్టు అనుకునే అగ్రకులాల వారి అహంకారం తలదన్నే రూపురేఖలు' కలిగిన సత్యవతి గారి తమ్ముడు లాంటివారే అందరు హరిజనులూ అయినప్పుడూ, 'వాళ్ళ కన్నా ఎందులో తక్కువగాని, సంస్కారం, సభ్యతా, రూపూ,' ఇవన్నీ అక్షర రూపంలో ఇచ్చి వచ్చినట్లు తెలియజేయగలిగిన నేర్పూ, విద్యా గలిగిన సత్యవతిగారి లాంటి వారు, హరిజనుల్లో పెరిగినప్పుడు, ఈ భేదాలు మచ్చుకైనా కానరావు. ఆ మార్పుని కాలం తీసుకురావాలి. తీసుకు వస్తుంది. తప్పదు!

అందుకే ప్రభుత్వం ఇన్ని 'ఇన్సెంటివ్'లూ, ఇలాంటి సహాయాలూ చేస్తున్నది. నిజంగా సత్యవతిగారు చెప్పిన విషయాలు ఇంకా జరుగుతూ ఉంటే, అవి రూపుమాసిపోయి, 'ఏకకులం' ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. కానీ ఈ లోపలే, ఆవేశంతో, ఉద్రేకంతో ఇలాంటి వ్యాసాలు వ్రాసి, ఉన్న సానుభూతిని పోగొట్టుకొని ఆ రోజును దూరం చేసుకోవడం, యుక్తమా? ఆవిడ బాధల్ని చూసి, హృదయమున్న మానవులెవరూ విచారపడకుండా పోరు. అది ఆవిడగారు అర్థం చేసుకోవాలి. 'అగ్రకులాల్లో అగ్రత క్రమక్రమంగా తగ్గిపోతున్నది. 'తక్కువ కులం' వాళ్ళలో విజ్ఞానం పెరుగుతున్నది. ఆ రెండూ కలుసుకొనే రోజు తప్పకుండా వస్తుంది.


కానీ ఈ లోపల వెలువడే 'కడుపుమంట' వ్యాసాలు మాత్రం పరిస్థితిని క్షీణింపజేయటానికి మాత్రమే తోడ్పడ గలవు.

# సింథాల్ గురించి ఉత్తమ విషయం జి-11 హెక్సాక్లోరోఫిన అంటారు




## కాని నేను దానిని సువాసన కోసం కొంటున్నాను

"ఆహా! శరీరంపై వుండే ఆనంద జనకమైన ఆ సువాసన... సింథాల్‌తో స్నానానంతరం -హాయిగొలిపే పరిశుభ్రత -నాకు పరమప్రీతి.




సింథాల్ యందు గల జి-11 (హెక్సాక్లోరాఫీన్) మురికి మరియు చెమట వల్ల ఉద్భవించే క్రిములను నిర్మూలిస్తుంది. మీ శరీర దుర్గంధమును తొలగిస్తుంది.

మీరు కూడా నమ్మండి-రోజల్లా హాయిగొలిపే పరిశుభ్రంగా నుండుటకు జి-11 (హెక్సాక్లోరాఫీన్) గల సింథాల్ సబ్బును మరియు సింథాల్ టాయిలెట్ పౌడరును వాడండి

జి-11, ఎల్. జివాడా ఎట్ సీ, ఎస్. ఏ. వారి ట్రేడ్‌మార్కు.



# విచిత్రంగా మారిపోతున్న స్త్రీల పేర్లు

**కందుకూరి**

రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచంలోను, మనదేశంలోను అనేక విధాలైన మార్పులు వచ్చాయి. ఈ మార్పులు కొన్ని స్త్రీలకు సంబంధించినవి.

ఈ మార్పులన్నీ చాలవరకు పాశ్చాత్య దేశస్తులను చూచి మనం చేసుకున్నవే. ఇందులో కొన్ని మంచివే అనవచ్చు. ముఖానికి క్రీము పూసుకోడం, పౌడరు కొట్టుకోడం ఆధునిక మైన బ్లవుజులు తొడుక్కోడం, తలకు పిన్నులు పెట్టుకోడం, క్రొత్త రకాలైన సొమ్ములు పెట్టుకోడం, క్రొత్త రకంగా తలలు దువ్వుకోడం, నూతన మైన బ్రెజరీలు, పావడాలు కట్టుకోడం — ఇవన్నీ మంచివి కావని ఎవ్వరు అన డానికి వీలులేదు. వీటిని అవలంబించడం వలన మన స్త్రీలు పాతకాలం వలె గాక అందంగాను, ఆకర్షణీయంగాను కన బడుతున్నారు అనేందుకు ఎంతమాత్రం సందేహంలేదు.

కాని అన్ని మార్పులు ఇంత ఆకర్షణీయంగా లేవు. ఇట్టి మార్పులు ఒప్పులా తప్పులా అని ఆలోచించడం కూడా లేదు. వీటిలో వారు అవలంబిస్తున్న నూతన పేర్ల విధానం ఒకటి.

ఆవిడ పేరు 'భారతి' భర్త పేరు 'కృష్ణమూర్తి' అనుకోండి, ఈ రెండు కలిపి తనపేరు 'భారతికృష్ణమూర్తి' అంటున్నది. ఇది ఆధునిక పద్ధతి అంటు న్నారు. దీనిని ఎవరో ఎక్కడో ప్రారం భించారు. ఇప్పుడు అంతా ప్రాకి పోతున్నది. ఈ విధంగా చేయడం ఎందుకని అడిగితే ఇది పాశ్చాత్యుల పేరు లాంటిది, ఉత్తర హిందుస్థాని వారి పేరు లాంటిది, అందు వల్ల పెట్టుకుంటున్నాం అని అంటు న్నారు. కాని అది ఒక గొప్పపొరపాటు. పాశ్చాత్యులెవ్వరు యీ విధంగా పేరు పెట్టుకోడం లేదు. మన ఉత్తర హిందూ దేశీయులు కూడా యీ విధంగా చేయడం లేదు. అలా చేస్తున్నారనుకోడం — స్వల్ప చదువు చదివి ఏమీ తెలియని అమాయ కత్వం అని చెప్పక తప్పదు.

ఇంగ్లాండులోను, ఇతర పాశ్చాత్య దేశాలలోను మనకున్న మాదిరే ప్రతి వారికి ఒక ఇంటిపేరు ఒక స్వంత పేరు ఉంటుంది. అయితే ఇది ఇలా క్రిందుగా వ్రాస్తారు. 'జార్జివిలియం' అనే పేరులో 'జార్జి' అనేది స్వంతపేరు. 'విలియం' అనేది ఇంటిపేరు. వారు సాధారణంగా ఇంటిపేరుతోనే పిలుచుకుంటారు. ఇది వారి అలవాటు. వేరే ఏమి లేదు. మనం మొదట ఇంటిపేరు తరువాత స్వంతపేరు వ్రాసుకుంటాం. వారు మొదట స్వంత పేరు తరువాత ఇంటిపేరు వ్రాసుకుం టారు. ఈ 'విలియం' అనే ఇంటిపేరు వారి కుటుంబంలో తరతరాలుగా ఉంటుంది. స్వంతపేరు పురుషులకుగాని, స్త్రీలకు గాని వేరు వేరుగా ఉంటుంది. 'జార్జి విలియం' అనేది ఒక పురుషుని పేరు. 'గ్రేస్‌విలియం' అనేది ఒక స్త్రీపేరు. ఇందులో అసలు ఆ స్త్రీపేరు 'గ్రేస్' 'విలియం' అనే కుటుంబంలో పుట్టింది కాబట్టి, వివాహం అయే వరకూ తన పేరు 'గ్రేస్‌విలియం' అని వ్రాసుకుంటుంది. కాబట్టి ముఖ్యంగా చెప్పేదేమంటే వారి పేర్లలో రెండవభాగం వారి ఇంటిపేరు స్వంతపేరు కాదు.

'గ్రేస్ విలియం' అనే యువతి 'జాన్ బేకర్' అనే ఆయనను వివాహం చేసుకుంటే ఆవిడ 'గ్రేస్‌బేకర్' అవుతుంది. 'జాన్ బేకర్'లో ఆయన అసలు పేరు 'జాన్'. వారి ఇంటిపేరు 'బేకర్'. 'బేకర్' అనే కుటుంబంలో చేరిపోయింది కాబట్టి యీవిడకూడా 'బేకర్' అవుతుంది. తన భర్తపేరు 'జాన్' అయినా తన పేరు 'గ్రేస్‌జాన్' అని పెట్టుకోదు. ఇదే ముఖ్యంగా గమనించవలసిన విషయం.

ఉత్తర హిందూదేశస్తులు కూడా ఇదే విధంగా పేర్లు పెట్టుకుంటారు. 'సుచిత్రాసేన్' అనుపేరులో 'సుచిత్రా' అనేది ఆవిడపేరు. 'సేన్' అనేది భర్త ఇంటిపేరు. భర్తయొక్క అసలుపేరు కాదు.

దీనినిబట్టి చూస్తే 'భారతికృష్ణ మూర్తి' అనేపేరు ఎంత విపరీతమో తెలుస్తుంది. 'భారతి' భర్త 'ఉన్నవ కృష్ణ మూర్తి' అనిపేరు గలిగిన ఆయనైతే ఆయన అసలుపేరు 'కృష్ణమూర్తి'. ఇంటిపేరు 'ఉన్నవ' కాబట్టి ఆయన భార్యపేరు 'ఉన్నవభారతి' అని ఉండాలి. ఇదే మనం సాధారణంగా అవలంబించే పద్ధతి. ఇతరులను చూచి అనుకరించ దలచుకొన్నవారు దీనిని 'భారతిఉన్నవ' అని వ్రాసుకోవచ్చు. కాని ఏ సందర్భము లోను 'భారతికృష్ణమూర్తి' అని అనడానికి అవకాశం ఎక్కడాలేదు.

'భారతికృష్ణమూర్తి' అనే పేరులో అసలు అన్నివిధాలా ముఖ్యమైన ఇంటిపేరు ఎగిరిపోయింది. ఇంకా అనేక చిక్కులు ఏర్పడతవి. 'భారతికృష్ణమూర్తి' అనేది స్త్రీపేరా లేక పురుషుని పేరా అని సందేహం వస్తుంది. 'భారతి' అనే ఇంటి పేరు గలిగిన 'కృష్ణమూర్తి' కావచ్చు. స్త్రీ తన పేరుతో భర్తపేరు కలిపి 'భారతి కృష్ణమూర్తి' అని పేరుపెట్టుకుంటే పురుషుడు తన పేరుతో భార్యపేరు కలిపి 'కృష్ణమూర్తిభారతి' అని పేరుపెట్టుకో వద్దా అని అనిపిస్తుంది. ఇంకొకటి. గుర్తుకు ఇంటిపేరు లేని 'భారతికృష్ణ మూర్తి' ఏ కృష్ణమూర్తి భార్యో అని తెలుసుకోడానికి వీలులేదు. కృష్ణమూర్తి అనే పేరు గలిగినవారు వేలమంది ఉన్నారు. కాని 'ఉన్నవ భారతి' అనే పేరుగల స్త్రీలు అధికంగా ఉండడానికి అవకాశం లేదు. ఎవరి భార్య అనే సమస్యకూడా ఏర్పడదు.

ఇంకా యీ పద్ధతిలో చిన్న పిల్లల పేర్లుకూడా ఇంటిపేరు మానేసి చివర తండ్రిపేరు పెడుతున్నారు. దీనియొక్క అవసరం ఏమిటో ఎంతమాత్రం తెలియడం లేదు. అయినా పిల్లలకు తండ్రి పేరు పెట్టాలా, తల్లిపేరు పెట్టాలా? లేక మొగపిల్లలకు తండ్రిపేరు, ఆడ పిల్ల లకు తల్లిపేరు పెట్టాలా? లేక పిల్ల లందరకు తండ్రిపేరు, తల్లిపేరు కలిపి పెట్టాలా?

ఇంకా యీ పద్ధతి అనేక విచిత్ర రూపాలు దాలుస్తుంది. ఒక ఆవిడ పేరు 'శాంత'. భర్త పేరు 'మూర్తి' కాబట్టి భార్య 'శాంతమూర్తి' అయింది. ఇంకో ఆవిడపేరు 'చిట్టి'. భర్తపేరు 'రావు'

కాబట్టి భార్య 'పట్టీ రవు' అంటేది ఇటువంటి వికృతాలు ఎన్నో ఉన్నాయి. మన స్త్రీల పేర్లు ఎంతో హృదయంగా సన్నిహితంగా ఉంటాయి. 'సావిత్రి' అనే పేరు చెవులకు ఎంత ఇంపుగా ఉన్నది? కాని 'సావిత్రి' అనే ఆవిడ 'శంకర రావు' అనే ఆయనను వివాహమాడితే ఆవిడ 'సావిత్రిభయంకరరావు' అవుతుంది. ఇది ఎంత కర్ణకఠోరంగా ఉన్నదో చెప్ప నవసరం లేదు.

కాబట్టి 'భారతికృష్ణస్వామి' అనే పేరు విశ్వసించలను తగినగాని, ఉత్తర హిందూ దేశస్థులను తగినగాని పెట్టుకున్న పేరుకాదు. అట్లా అనుకోడం తప్పని నిరూపించాం. అసలు ఆపేరు అన్నివిధాలా అసమంజసమని, అర్థంలేని పేరని చెప్పడానికి సందేహం లేదు. ఇది తెలిసీ తెలియని వారు ఎక్కడో నేర్చుకొన్నారని చెప్పక తప్పదు. మన స్త్రీలు ఈ విషయాన్ని బాగా గ్రహించి తమ పేర్లు తమ పిల్లల పేర్లు సక్రమంగా ఉంచుకుంటేనే మంచిదని అనిపిస్తుంది.

మన పెద్దలు అవలంబిస్తున్న పద్ధతులే అనంగీకార్యం సరియైనవని, అది మనం సదా ఆచరించాలని ఉద్దేశంతో చెప్పిన మాటలు కావు ఇవి. మార్పులు చేయాలని చెప్పేవారిలో నాది అగ్రస్థానం. అనేకమైన మార్పులు మంచివని కూడా ఒప్పుకున్నాం. కాని అన్ని మార్పులు అట్టివి కావు. మన స్త్రీ లందరు బొట్టు పెట్టుకుంటారు. దీనిని ఎవ్వరు మార్చుకోడం లేదు. ఎందువలన? అది మనదేశ ధర్మము లలో ఒకటై పోయింది. (ఇది హిందూ మత ధర్మము కాదు. హిందూమతానికి, బొట్టుకు ఏవిధంగా శాస్త్రం సంబంధం లేదు..) అదేవిధంగా పేర్ల పద్ధతి కూడా మనదేశ ధర్మమే. దీనిని మార్చుకోడంలో మాత్రం అర్థం లేదు.

'దుర్గాబాయిదేశముఖ్' అనేది సరియైన పేరు. 'దేశముఖ్' అనేది ఆమె భర్త ఇంటిపేరు. ఆయన పేరుకాదు. అసలు ఆయన పేరు 'చింతామణి' ఆమె పేరు 'దుర్గాబాయిచింతామణి' అని పెట్టుకోలేదని మనం గమనించాలి. పేరు తలక్రిందుగా పెట్టుకున్నది. కాని అది అంతగా పట్టించుకోదగ్గ విషయం కాదు.

[illegible] తల క్రిందు [illegible] ఉండదు. డాక్టర్ల పట్టీలలో గుర్తుకోసం వ్రాసిన మాదిరి, పురుషులు తండ్రిపేర్లు స్త్రీలు భర్తపేరు చేర్చి వ్రాసుకుంటారు. 'అమ్ము' అనే ఆవిడకు ఇంటిపేరు లేదేమో. కాబట్టి వేరే గత్యంతరం లేక తనపేరుతో తన భర్తపేరు [illegible] 'అమ్మస్వామినాథన్' అని [illegible] కలుపుకుంటుంది. తల క్రిందులు చేసి. ఇటువంటిది చూచి మన స్త్రీలు ఎందుకు వాత పెట్టుకోవాలి? అట్టి అవసరం మన స్త్రీలకు లేదు. ఇతరవారిని చూచి మనం నేర్చుకోదగిన విషయాలు ఎన్నో ఉన్నాయి. అందులో ఇది ఒకటి కాదు.

# ఆంధ్రసచిత్రవారపత్రిక నవలల పోటీ!

## మొదటి బహుమతి రు.3,500
## రెండవ బహుమతి రు.1,500
## మూడవ బహుమతి రు.1,000

ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకి మరింత మంచి సీరియల్ నవలలని అందజెయ్యాలనే ఉద్దేశంతో పై పోటీని నిర్వహిస్తున్నాము. రచయిత(త్రు)లందరూ ఎప్పటివలె మాతో సహకరించి పై పోటీ జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

**ముగింపు తేదీ: 31-12-1966**

## నిబంధనలు

1. పోటీకి స్వంతరచనలే పంపాలి. పంపే రచనలు తమ స్వంతమయినవే ననీ, అనువాదాలుకాని, అనుసరణలుకాని కావని రచయిత(త్రు)లు ప్రాతప్రతితో బాటు హామీ పత్రాలు పంపాలి.

2. రచనలు కాగితానికి ఒకవైపునే, సిరాతో రాసిఉండాలి. 100అరఠావు (శిక్ష్సైజు పుస్తకం పేజికి రెండురెట్లు) పేజీలు లోపు,300 అరఠావు పేజిలు మించి ఉండరాదు.

3. నవలలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

4. ప్రాతప్రతులు 31—12—1966 లోపల మా కార్యాలయం చేరాలి.

5. ప్రాతప్రతులు, 'సంపాదకుడు ఆంధ్రసచిత్ర వారపత్రిక, తంబు చెట్టివీధి, మద్రాసు—1' కి పంపాలి.

6. కవరుమీద ప్రాతప్రతిమీద 'నవలల పోటీ— 1966' అని స్పష్టంగా రాయాలి.

7. పోటీలో నెగ్గని నవలలు ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉంది.

8. పోటీలో నెగ్గని, ప్రచురణకి స్వీకరింపబడని నవల ప్రాతప్రతులని వీలయినంత త్వరలో, సురక్షితంగా రచయిత(త్రు)లకి తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని ఈ విషయంలో ఎటువంటి బాధ్యతనీ వహించలేము, హామీ ఇవ్వలేము. ప్రాతప్రతులతోబాటు తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామా కల కవర్లు జతపరచటం అనవసరం.

9. పోటీలో తుదినిర్ణయం సంపాదకునిదే. ఈవిషయముతో ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలూ జరుపబడవు.

10. ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురణ పూర్తి అయిన తర్వాత పుస్తక రూపంలో నవలని వెలువరించగోరేవారు పుస్తకంలో ప్రముఖంగా 'ఆంధ్రసచిత్ర వారపత్రికనుంచి పునర్ముద్రితం' అని పేర్కొనాలి.

## అవీ - ఇవీ...

### ఫిలిం ఫాన్స్ అసోసియేషన్

ఫిలింఫాన్స్ అస్సోసియేషన్ వారు 1966—67 సంవత్సరం కార్యనిర్వాహక వర్గంగా ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు పి. సీతారామన్ (అధ్యక్షులు), యమ్.యస్. గిరి, కె. నంద గోపాల్, డా. యస్. పురుషోత్తం, జె.వి. సచ్చిదానందరావు, శ్రీమతి రాజంభారతి (ఉపాధ్యక్షులు) ఆర్.యస్. కన్నయ్య (కార్యదర్శి), జి. ఆర్. నమ్మాళ్వార్ (సంయుక్త కార్యదర్శి), వి. కామేశ్వర గుప్త (కోశాధికారి) టి.సి.అయ్యర్, పి.యస్. పార్థసారథి, కె. నాగేశ్వరరావు, ఎ. శ్రీనివాసన్, యస్. చెల్లపిళ్లై చెట్టి, యస్. కృష్ణమూర్తి, యస్.ఆర్. చంద్రబాలన్, యస్.పి. హస్సన్, సి.ఆర్. జయరామన్, యస్. సుబ్బరామన్, కుమారి పి.శాంతాబాయి, శ్రీమతి రాజేశ్వరి అనంతరామన్ (కార్యనిర్వాహకవర్గ) సభ్యులు.

### చిల్డ్రన్స్ లిటిల్ థియేటర్

దేశ వ్యాప్తంగా పర్యటిస్తున్న 'చిల్డ్రన్స్ లిటిల్ థియేటర్' (కలకత్తా) వారు ఇటీవల మద్రాసు మ్యూజిక్ ఎకాడెమీలో రెండు రోజులపాటు ప్రదర్శనలిచ్చారు. 'బుడో అంగ్లా', 'లాల్ కమాల్', 'సాంగ్ ఆఫ్ ఇండియా' ముఖ్య ప్రదర్శనాంశాలు. మొదటి రెండూ బెంగాలీ రూపకాలు, బాలబాలికలు ఇచ్చే ప్రదర్శనలే అయినా అబాల గోపాలం [illegible] న్నాయి.

సంగీత, నృత్య, నాటకాలు బోధనాంశాలుగా 'లిటిల్ చిల్డ్రన్స్ థియేటర్' కలకత్తాలో ఒక పాఠశాలను నిర్వహిస్తున్నది. ఇటువంటి పాఠశాలల్ని వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషల్లో నెలకొల్పే ప్రయత్నం మీద, కలకత్తాలో 'బాల భవన్' నిర్మాణ నిధి సేకరింతకు ఈ పర్యటన ఉద్దేశింపబడింది. విదేశాల్లో కూడా ప్రదర్శన లిచ్చిన ఈ బృందం ఇప్పటికి బెంగుళూరు, హైదరాబాదు, వాల్తేరు, విశాఖ ప్రాంతాల్లో ప్రదర్శనలను ముగించుకుని తిరిగి నవంబరు 2న [illegible] కలకత్తా చేరుకుంటుంది.

[illegible] ●

# కమ్యూనిస్టు దేశాలలో కాంగ్రెస్ అధ్యక్షుడు కామరా

(గత సంచిక తరువాయి)

ఆర్. వెంకట్రామన్

తాజిక్ రిపబ్లిక్ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయ భవనం ప్రత్యేకమైనది. పదుల కొలది ఉద్యోగులు అక్కడ పనిచేస్తారు.

గడచిన జూలై నెల 25వ తేదీ ఉదయం ఈ కార్యాలయం ఉద్యోగులందరూ కొంత సేపు తమ పనిని మానివేసి, ఆ కార్యాలయ భవనంలో [illegible] ప్రవేశిస్తున్న ఒకరిని విస్మయంతో, ఉత్సుకతతో చూశారు. ఉద్యోగులకు అలాంటి నిరాడంబరమైన దుస్తులు ధరించిన వారొక్కరూ ఆ భవనంలో ప్రవేశించడం వారు ఎరగనిదే. [illegible], వారు చూసిన వస్త్రాలనే ఆశ్చర్యపరిచింది.

కామరాజ్ తాజిక్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రసులోవ్‌ను కలుసుకోడానికి ఆ కార్యాలయంలో ప్రవేశించారు.

శ్రీ రసులోవ్ కామరాజ్‌ను ప్రేమతో ఆహ్వానించి ఉత్సాహంతో సంభాషించారు.

"నేను ఒకసారి భారతదేశానికి వచ్చాను. మీ దేశంలోని పరిస్థితులను నేను స్వయంగానే చూశాను" అని అన్నారు శ్రీ రసులోవ్.

ఇద్దరు నాయకులు వివిధ విషయాలను గురించి సంభాషించారు.

తమ కమ్యూనిస్టు పార్టీని గురించి, దాని కార్యకలాపాలను గురించి కామరాజ్‌తో వివరంగా చెప్పారు రసులోవ్.

ఆయనకు కామరాజ్ కాంగ్రెస్ సంస్థను గురించి, దాని లక్ష్యాలను గురించి విశదీకరించారు.

"మా కాంగ్రెస్‌పార్టీలో దాని లక్ష్యాలు అంగీకరించే వారందరూ సభ్యులు కావచ్చు. ఇప్పుడు మా సంస్థలో రెండుకోట్ల మంది సభ్యులున్నారు" అని రసులోవ్‌తో అన్నారు కామరాజ్.

"మా పార్టీలో లాగ మా పార్టీలో అందరూ సులభంగా సభ్యులు కావడానికి వీలులేదు. అర్హతగలవారే చేర్చుకోబడతారు. కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా ఎన్నిక కావడమే తమకు గొప్పగా గౌరవించినట్లుగా ప్రజలు భావిస్తారు. మే మెప్పుడు దానిలో సభ్యులం అవుతామా అని కాచుకుని వుంటారు. అంతేకాదు, అన్నివిధాలుగా సమర్థత, అర్హత, చిత్తశుద్ధి గలవారినే మేము సభ్యులుగా చేర్చుకుంటాము. అలా సభ్యులు కావడానికి వారిని పార్టీ సభ్యులు ప్రతిపాదించాలి. పార్టీ సభ్యులు తమ రాబడిలో ఒక భాగం కమ్యూనిస్టు పార్టీకి ఇచ్చివేయాలి." అన్నారు రసులోవ్.

వెంటనే మాతోపాటు వున్న సుప్రీం సోవియట్ అధ్యక్షుడు స్పిరిదొనోవ్ "అవును. అదే ఇక్కడి సంప్రదాయం. నేను కూడ నా రాబడిలో ఒకభాగం కమ్యూనిస్టుపార్టీకి ఇస్తున్నాను." అన్నారు.

కాంగ్రెస్ సంస్థ, దాని అభివృద్ధి నిబంధనలు, క్రమశిక్షణ మున్నగు వాటిని గురించి కామరాజ్ వివరించి "మా సంస్థ వట్టి రాజకీయ పక్షం కాదు. అది ఒక జాతీయోద్యమం. అదే ముఖ్యమైన విషయం." అని కాంగ్రెస్ సంస్థ జాతీయతా లక్షణాన్ని నిర్దేశించి చెప్పారు.

ఇద్దరు నాయకులు తమ తమ సంస్థల లక్ష్యాలను గురించి పరస్పరం చెప్పుకున్నారు.


కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం నుంచి కామరాజ్ వెళ్ళిన మరుసటి స్థలం దుషాంబేలో వున్న ఒక పెద్ద నూల [illegible]యం. అక్కడ లక్ష పదివేల మర కదురులు, తొమ్మిది వందల మరమగ్గాలు పని చేస్తున్నాయి. దీనిని రెండులక్షల మర కదురులు, రెండువేల మరమగ్గాలకు పెంచు ఏర్పాట్లు జరుగుతున్నట్లు అక్కడి అధికారులు తెలిపారు. 9000 మంది కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు. 3000 కదురులను ఒక కార్మికుడు, మరమగ్గాలు 25ను కార్మికుడు నిర్వహిస్తున్నారు.

ఈ కర్మాగారం రాబడితో ఒక శిశు పాఠశాల, వైద్యశాల మొదలయిన వాటిని నడుపుతున్నారు.

ఆ శిశు పాఠశాలకు వెళ్ళారు కామరాజ్. పిల్లలను చూచిన వెంటనే ఆయనకు విశేషమైన ఉత్సాహం పొంగి వచ్చింది. ఒక్కొక్క శిశువును వాత్సల్యంతో వీపుమీద తట్టారు.

ఒక పిల్లవానిని దగ్గరికి పిలిచి "మీనాన్న గారు ఏమి పని చేస్తారు?" అని ప్రశ్నించారు.

"విమానచోదకుడు" అని గంభీరంగా సమాధానం చెప్పాడు ఆ చిన్నవాడు. మరొక పిల్లవానిని ఆ ప్రశ్న అడిగినప్పుడు "మిల్లు కార్మికుడు" అని సమాధానం వచ్చింది. అక్కడ పిల్లలకోసం చేసిన వైద్య వస



కోసిగిన్‌తో కామరాజ్

లను, లలిత కళలను, తక్కిన వాటిని ఎంతో ఆసక్తితో, అక్కరతో గమనించారు కామరాజ్.

కార్మికులను కలుసుకొని వారి రాబడిని గురించి ప్రశ్నించారు కామరాజ్. "స్పిన్నర్" ఒకరికి రోజుకు ఇరవై అయిదు మొదలు ముప్పై రూపాయల వరకు జీతం లభిస్తుందని, నేత కార్మికులకు ముప్పై అయిదు మొదలు యాభై రూపాయల వరకు జీతం వస్తుందని తెలుసుకొన్నాము.

మా రాక జ్ఞాపకార్థం ఆ మిల్లులో అద్దకం చేసిన గుడ్డలు మాకు బహూకరించబడ్డాయి.

దుషాంబేలో మేము పెక్కుచోట్ల భోజనం చేశాము. మాకు పెక్కు విందులు జరుపబడ్డాయి. కాని, అధికారపూర్వకమైన విందు అనేది ఒక్కటే వుంటుంది కదూ! ఆ రోజు ఉదయం ఒంటిగంటకు కామరాజ్ అలాటి విందులో పాల్గొన్నారు.

దుషాంబే నిర్వాహకవర్గ నాయకుడు కోలోవ్ ఆ విందు జరిపారు. విందు బల్ల పళ్ల బల్లగా కనిపించింది. ద్రాక్ష, పీచెస్, ఉకుంబర్, ఓడ్కా మద్యం, రెడ్‌వైన్, ద్రాక్షరసం, ఆపిల్‌రసం, పీచ్‌నెక్టర్ — ఇవన్నీ అక్కడక్కడ వుంచారు. వాటితో పాటు నాన్‌రొట్టె, చపాతి, పులావ్, కోడి మాంసం, కాఫ్ పో—వీటిని వడ్డించారు. అంతా మనదేశంలో వండినట్టుగానే వుండి నది. ప్రభుత్వ పక్షాన, ఉపముఖ్యమంత్రి, వ్యవసాయమంత్రి, సాంస్కృతికశాఖామంత్రి విందులో పాల్గొన్నారు.

రష్యాలో అన్ని విందులలోను స్పిరిదినోవ్ కామరాజ్‌తో "ఆ వోడ్కా మద్యం కొంచెం సేవించండిస్మీ. అది శాకాహారమే" అనేవారు. కామరాజ్ సమాధానంగా నవ్వేవారు. మళ్లీ స్పిరిదినోవ్ "ఓహో!.. నేను చెబుతూనే వుంటాను. అయినా నా మాట ఫలించదని నాకు తెలుసు. ఈ ఒక్క విషయంలో నేను విజయం పొందడం సాధ్యంకాదని నాకు బాగా తెలుసు" అన్నారు.

కాంగ్రెస్ మద్యనిషేధ విధానం గురించి స్పిరిదినోవ్‌కు బాగా తెలుసు.

విందులో "టోస్టు" ముఖ్యం కదా! ఆ టోస్టును కోలోవ్ ప్రతిపాదించారు.

"తాజిక్ రిపబ్లిక్ ఇటీవల కొంతకాలంగా చాల అభివృద్ధితో ముందంజ వేసుదినావ. పురుషులతో పాటు స్త్రీలు కూడ సన్నసరి సంగా ఇక్కడ మనుగడ సాగిస్తున్నారు. ఒకప్పుడు తగిన చదువు చట్టుబండలు లేక పర్దాలో దూరుకునే స్త్రీలు ఇప్పుడు సంఘంలోని అన్నిరంగాలలోను పాల్గొని సేవ చేస్తున్నారు. భారతదేశంలోని విప్లవాత్మకమైన మార్పులను, సాంఘికంగాను, ఆర్థికంగాను భారతదేశం ముందుకు సాగుతున్న సంగతిని పరిశీలిస్తున్నాము. దానికి మా అభినందనలు తెలుపుతున్నాము. మీ అభివృద్ధికి సోవియట్ ప్రజలు, సోవియట్ ప్రభుత్వమూ సహకరిస్తుంటాయని తెలియజేస్తున్నాను" అన్నారు. దానితో పాటు "ఆసియాదేశం అనే దృష్టితోను, ఒకే లక్ష్యంగల రెండు రిపబ్లిక్‌లు అనే దృష్టితోను భారతదేశానికి తాజిక్ రిపబ్లిక్‌కు మధ్య సత్సంబంధాలు అభివృద్ధి కావాలి" అనికూడా ఆయన ఆశించారు.

ఈ అభినందల తర్వాత తాజిక్ ప్రజలు ధరించే పొడుగాటి అంగరఖా, కుళ్లాయి మొదలయిన వాటిని కామరాజ్‌కునకు బహూకరించారు. కామరాజ్ ఆ దుస్తులలో అత్యంత గంభీరంగా కనిపించారు. "మావూరి కొత్త అల్లుళ్లు ఈ దుస్తులలోనే వుంటారు. ఇప్పుడు వీరు మావూరి కొత్త అల్లుళ్లలాగ వున్నారు." అని నన్ను చూచి ఒకరు పరిహాసం చేశారు.

ఈ ఉపచార మర్యాదలకు సమాధానం చెప్పినప్పుడు కామరాజ్ మనస్సు విప్పి మాట్లాడారు.

"తాజిక్ రిపబ్లిక్ ప్రజలను కలుసుకొనడం నాకు అపారమైన సంతోషం కలిగించింది. నేనిక్కడ పెక్కు విషయాలు చూచాను. ముఖ్యంగా సహకార వ్యవసాయ క్షేత్రం, ప్రత్తిమిల్లు, వ్యవసాయ పరిశోధనాలయం మొదలయినవి నన్ను విశేషంగా ఆకర్షించాయి. వెనుకబడిన దేశాలు ఆర్థికరంగంలో అభివృద్ధి పొందాలంటే విదేశాలతో సఖ్యం, స్వదేశంలో శాంతి ఏర్పడి వుండడం అవశ్యం. వెలుపలి ప్రపంచంలో యుద్ధం, స్వదేశంలో పోట్లాటలు, కల్లోలం వుంటే, ప్రజల జీవస్థాయిని పెంచడానికీ, ఆర్థికరంగంలో ముందంజ వేయడానికీ సాధ్యంకాదు. అందువల్లనే వెనుకబడిన దేశాలు ప్రపంచ శాంతి విషయంలో విశేష శ్రద్ధ వహిస్తున్నాయి" అని అన్నారు.

సోవియట్ యూనియన్‌కు రావడ వల్ల ముఖ్యంగా తాజిక్ ప్రజలను కలుసుకునే సదవకాశం లభించినందుకు తాను సంతోషిస్తున్నట్టు, తాజిక్ ప్రజల జీవితం ఉత్తరోత్తరా విశేషాభివృద్ధి పొందాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

అధికార పూర్వకమైన విందుతో తాజిక్ పర్యటన ముగిసింది.

విమానాశ్రయానికి దుషాంబే ముఖ్యమంత్రి, తక్కిన మంత్రులు వచ్చి ఏరాళంగా పుష్పగుచ్ఛాలు తెచ్చి మాకు వీడ్కోలిచ్చారు.

కామరాజు చూచిన తర్వాతి పట్టణం వాల్గాగ్రాడ్!

"సోవియట్ దేశంలో ఎన్నికలు ఎలా జరుగుతాయి?"

అందరూ తెలుసుకొనడానికి ఇష్టపడే విషయమిది. సుప్రీం సోవియట్ అధ్యక్షుడు స్పిరిదినోవ్ సోవియట్ యూనియన్ ఎన్నికల పద్ధతిని గురించి కామరాజ్‌కు వివరించారు.

అప్పుడు మేము దుషాంబే నుంచి వాల్గాగ్రాడ్‌కు విమానంలో ప్రయాణం చేస్తున్నాము. ఆ ఆరుగంటల పొద్దు ఎన్నిక సంభాషణలో గడచిపోయింది.

మనదేశంలో లాగ సోవియట్ యూనియన్‌లోనూ నియోజకవర్గాలు విభజింపబడ్డాయి. అయితే సోవియట్ యూనియన్‌లో ఎవరూ స్వయంగా ఎన్నికలకు నిలబడడం సాధ్యంకాదు.

కర్మాగారాలు, సహకారక్షేత్రాలు, సాంస్కృతి సంస్థలు మొదలయిన వాటినుంచి ఒక్కొక్క నియోజకవర్గానికి ఎవరు ఎన్నికకు నిలబడాలో ప్రతిపాదన జరుగుతుంది. ఆ నియోజకవర్గంలో అన్నిసంస్థలూ ఏకగ్రీవంగా "వీరే అభ్యర్థిగా వుండాలి" అని ఒకరిని నిర్ణయిస్తే, ఆ నియోజకవర్గం ప్రజలందరూ సమావేశమై ఆ అభ్యర్థి యోగ్యతలను, అర్హతలను పరిశీలించి, చర్చించి ఎన్నుకోడమా, వద్దా అని నిర్ణయించాలి. ప్రజలు ఆ సభలో ఆ అభ్యర్థిని అంగీకరిస్తే ఆయన ఎన్నికలకు నిలబడుతాడు. ఎన్నికలలో మరెవరూ పోటీ చేయడానికి అవకాశం లేదు. ఆవిధంగా ఆ అభ్యర్థిని నిలబెట్టిన తర్వాత కూడ అతడు వద్దని ప్రజలు భావించేటట్టయితే, ఎన్నిక

జరిగే రోజువోటర్లు అతని పేరు కొట్టి వేయవచ్చు. 51 శాతం ఓటర్లు అభ్యర్థి పేరు కొట్టివేస్తే ఆ అభ్యర్థి ఓడిపోయి నట్లు భావించబడి, విడిగా ఉపఎన్నిక జరుగ తుంది. 51 శాతానికి హెచ్చు వోటర్లు అతనిని అంగీకరిస్తే అతడు ఎన్నికయినట్టే. యుక్తవయస్సు వచ్చిన ప్రతివారికీ వోటింగ్ హక్కు వుంది.

నియోజకవర్గంలోని సంస్థలన్నీ ఏక గ్రీవంగా ఒక అభ్యర్థిని నిర్ణయించుకోడం సాధ్యం కాకపోతే, అక్కడ పోటీ చేయదలచిన ఇద్దరుముగ్గురు అభ్యర్థులను గురించి బహిరంగసభలో చర్చలు జరుగుతాయి. దానిలో నిర్ణయం జరుగకపోతే, కమ్యూని నిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం ఆ అభ్య ర్థులలో ఎవరు అర్హులో తన అభిప్రాయం తెలియజేస్తుంది. ఆవిధంగా కమ్యూనిస్టు పార్టీ నిర్దేశించినవారు ఎన్నికలకు నిల బడుతారు.

కమ్యూనిస్టుపార్టీవారే ఎన్నికలకు నిల బడాలనే నిబంధనేమీ అక్కడలేదు.

కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కానివారు గూడ పైన పేర్కొన్నవిధంగా ఎన్నికయి సుప్రీం సోవియట్ సభ్యులుగా ఉన్నారు.

మనదేశంలోని ప్రజాస్వామ్యం గురించి చర్చించేటప్పుడు మాతోపాటు ప్రయాణం చేస్తున్న భారత—సోవియట్, సాంస్కృతి సంఘం ఉపాధ్యక్షుడు నన్నొక ప్రశ్న వేశారు.


"మీ ఎన్నికల పద్ధతిలో వివిధ రాజ కీయ పక్షాల సభ్యులు ఒకరినొకరు విమర్శించుకుంటూ, దూషించుకుంటూ, లోపాలు తెలుపుతూ వుంటారు. ఆఖరుకు పెక్కు రాజకీయపక్షాలవారు ఎన్నికయ్యి శాసనసభలకు వెళ్ళుతారు. ఎన్నికల సమ యంలో ఒకరినొకరు దూషించుకొని విరోధం పెంచుకున్న తర్వాత శాసనసభలో మీరు ఐక్యమత్యంతో వుండి ప్రజలకు సేవ చేయడం సాధ్యమా? మీలోని పోట్లాటలే కదా కొనసాగుతాయి?" అని ఆయన ప్రశ్న.


"అదే మా ప్రజాస్వామ్యం గొప్పదనం. శాసనసభకు వెళ్ళినతర్వాత సహోదర భావంతో దేశక్షేమంపట్ల సభ్యులు శ్రద్ధ చూపాలనడమే మా ప్రజాస్వామ్యం మూల తత్త్వం. ఆ ఉన్నతలక్ష్యాన్ని పొందడం మూలంగా మా ప్రజాస్వామ్యం వర్ధిల్లు తున్నది" అని సమాధానం చెప్పిన వా పోయాయి. కళ్ళముందు మన లోక్‌సభలోను, శాసన సభలలోను జరిగే వాదోపవాదాల అల్లరి, కల్లోలం మొదలయిన దృశ్యాలు మెదిలి

(సశేషం)

—అనువాదం. తి. రా

(ఆనందవికటన్ సౌజన్యంతో



# దానిమ్మచెట్టు

**యస్. వివేకానంద**



రైలు దిగి బైటికొచ్చిన రంగనాథాన్ని రిక్షా వాళ్లంతా చుట్టూ ముట్టేరు.

జేబులో ఉత్తరం బైటికి తీసి ఎడ్రసు మరోమారు చూసుకుని రిక్షావాళ్ల బాధ భరించలేక అర్ధరూపాయికి బేరమాడి రిక్షా యెక్కేడు.

కథ చెప్పబోయే ముందు రంగనాథం గురించి కొంచెం సంగ్రహంగ చెప్పటం భావ్యం.

బి. ఏ. అయ్యాక వైజాగ్‌లో ఉద్యోగానికి కుదిరేడు. అందంగ ఆడపిల్లలా వుండకపోయినా అనాకారి మాత్రంకాదు.

చెయ్యి తిరిగిన జూనియర్ రచయిత రంగనాథం. అతని కథలు అడపా దడపా పత్రికల్లో అచ్చు అవుతుంటాయి.

పై కారణంగా పాఠకుల్లో కొందరు స్నేహితులయ్యారు.

అందరిలోకీ సన్నిహితురాలు శారద.

తరచు ఆమె వ్రాసే ఉత్తరాలను బట్టి తన రచనలకు ఆమె యెంతో విలువ నిస్తున్నట్టు తద్వారా ఆమె హృదయంలో ప్రత్యేక స్థానం ఇచ్చినట్టు అర్థం చేసుకున్నాడు.

ఘనాపాటీ రచయిత రంగనాథం శారదను స్వయంగా కల్సుకోవాలని అభిప్రాయపడి గుంటూరొచ్చాడు.

రిక్షా అరండల్‌పేట ఆరోలైన్‌లో ఆగింది.

'ఎన్నో' అడ్డరోడ్డుకు పోవాలి సార్....' రిక్షావాడి ప్రశ్న.

సమాధానం కోసం జేబులో వుంచిన కవరు బైటికి తీసి నిబంధనావళి వెతకసాగేడు.

మడిచిన ఉత్తరాన్ని జేబులో పెడుతూ అయోమయావస్థలో పడ్డ రంగనాథం 'ఎన్ని అడ్డరోడ్లున్నయి' రిక్షావాడి నడిగేడు.

'పదిహేనున్నయి సార్!'

మతి పోయింది రంగనాథానికి.

పెద్ద చిక్కే వచ్చిందనుకుని రిక్షా దిగి బండివాడికి డబ్బులిచ్చి పంపేడు.

రమ్మని వ్రాసిన శారద వివరంగా ఇంటి అడ్రసు వ్రాయలేదేం చెప్మా అనుకుంటూ నడుస్తున్నాడు.

వీధి రెండు వైపులా తీర్చి దిద్దినట్టున్న ఇళ్లను చూస్తూ పదిహేను అడ్డరోడ్లను దాటాడు.

సందు మొదటి నుండి చివరి వరకూ యెన్నిసార్లు పరకాయించినా శారద ఇల్లు ఆచూకీ దొరకలేదు.

రోడ్డు మొదటి కొచ్చి చెమటు ముఖాన్ని తుడుచుకుని యెదురుగా వున్న కోమల విలాసులోకి జొరబడి కాఫీకి ఆర్డరిచ్చాడు.

కాఫీ వచ్చేలోగా శారద లేటెస్టుగ వ్రాసిన జాబును మరోమారు చదివాడు. ఆమె ఇంటిముందు దానిమ్మచెట్టు వున్నదనే విషయం వుత్తరంలో చూసేకు హమ్మయ్య అనుకుని గట్టిగ శ్వాస పీల్చుకున్నాడు.

సిగరెట్ వెలిగించి మళ్ళీ గృహాన్వేషణలో లీనమయ్యాడు.

మళ్లీ పదిహేను అడ్డరోడ్లూ దాటి చివరి కల్లా వెళ్లి నిల్చున్నాడు.

పెద్ద చిక్కే వచ్చిందనుకున్నాడు.

ఖర్మ! ప్రతి ఇంటి ముందు ఓ దానిమ్మ చెట్టుంది.

ఉదయం ఎనిమిదింటికి రైలు దిగిన రంగనాథం పదిగంటలు కావస్తున్నా ఇంకా ఇల్లు వెతుకుతూనే వున్నాడు.

ఇహ లాభంలేదనుకుని లాటరీ వేసుకుని

ఇంటి ముందు వెళ్లి నిల్చున్నారు.

ఓ అదొక డాబా—చుట్టూ ప్రహరీ గోడ పెద్ద ఇనుపగేటు వాకిలి. లోపలగా దానిమ్మ

చెట్లు, రెండు కొబ్బరిచెట్లు మరి నాలుగైదు పూలచెట్లు వున్నాయి.

శారద వుత్తరాల్లో వ్రాసే ఇంటి వాతావరణాన్ని పోల్చి చూచుకుని ధైర్యంగా గేటు తోసుకుని లోపలి కెళ్లాడు.

కుక్క వున్నది జాగ్రత్త అనే బోర్డు వున్నదన్న మాటేగాని రంగనాథాన్ని చూసే సరికి కుక్క తల తిప్పుతు తోకాడిస్తూ లోని కాహ్వానించింది.

సెభాష్ అనుకుని బిడియపడుతూనే పంచలో నిల్చున్నాడు.

జనసంచారమేమీ కన్పించలేదు.

ఎన్నిసార్లు పిల్చినా యెవ్వరూ పలక్క పోయే సరికి పంచలో వున్న ఓ కుర్చీలో చతికిలబడ్డాడు.

సేద తీర్చుకుంటున్న రంగనాథానికి ఎదురుగ గోడకు వ్రేలాడుతున్న ఫోటోలు కన్పించాయి.

కూర్చున్న వాడల్లా లేచి ఓ ఫామిలీ ఫోటో దగ్గిర కెళ్లి పరీక్షగ చూస్తూ వుండిపోయాడు.

'ఏయ్ ఎవరు నువ్వు...' అనే టికర కంఠ ధ్వనికి ఉలిక్కిపడ్డ రంగనాథం వెనక్కు తిరిగాడు.

బలిష్ఠమైన నలభైయ్యేళ్ల కాయం కన్పించింది.

'ఎవరు కావాలి నీకు' మళ్లీ ప్రశ్న.

ఏకవచన ప్రయోగం చేయటంతో అంతరాంతరంలో ఫీలవుతూ 'మీరెవరు?' అడిగేడు.

'అయ్యగారి నౌకర్ని.'

'అంతేగదా! అయితే ఫర్వాలేదు. అయ్యగారి అయ్యవారిలాగ కేకలు పెడుతుంటే యెవరో అనుకున్నాను.'

'ఇంతకూ మీ కెవరు కావాలి?'

అమ్మగారు అనబోయి నాలిక్కరుచుకుని 'అమ్మాయి గారు కావాలి' అన్నాడు.

'ఏం? యేశాకోశంగా వుందా?!—'

'అది గాదయ్యా!.. ఇలారా!' అనేసి దగ్గరగా పిల్చి ఫ్యామిలీ ఫోటో ప్రక్కనే వున్న మరో సింగిల్ సైజు ఫోటోలో అమ్మాయిని చూపిస్తూ 'ఈ అమ్మాయి నీకు తెలుసా?' అడిగేడు.

'తెల్సు'

'అయితే ఇంకేం. ఆమే కావాలి. ఆమె కోసమే వచ్చాను.'

'మీకేమైనా మతిబోయిందా?'—

'చూడు. పిచ్చిగా వాక్కు. వెళ్లు. వెళ్లి నే వచ్చానని మీ అమ్మాయిగారికి చెప్పు.'

'మీకు నిజంగా పిచ్చే. కాకపోతే ఏం దండి ఆ ఫోటోలో అమ్మాయిగారు సచ్చి పోయి సంవత్సరం దాటింది. సరే కూర్చోండి. డాక్టరయ్య వచ్చాక ఆయనతోనే మాట్లాడుదురు.' అనేసి లోపలి కెళ్లాడు.

'చచ్చిపోయిందా...' అని మనసులో మరో మారు అనుకుని అయితే ఫోటోల్లో అమ్మాయి శారద అక్కగారే అయి వుంటుం దని ఊహించేడు.

ఇంతలో వాకిలి గేటు తోసుకుని ఓ యాభైయేళ్ల వ్యక్తి లోపలికి రావటం చూచి శారద తండ్రి ఐ వుండవచ్చునని కూర్చున్నవాడల్లా లేచి నిల్చుని 'నమస్కార మండీ!' అన్నాడు.

ప్రతినమస్కారంగా కళ్ల జోడులోంచి ఓరగ రంగనాథం కేసి ఎవరన్నట్టు ప్రశ్నార్థకంగా చూసేడు.

'నా పేరు రంగనాథం. విశాఖపట్నంనుండి వచ్చాను.'

'అలాగా! పాపం. చాలాదూరం నుండి వచ్చావ్. కూర్చో!'

'అవునండీ.'

'ఎంత సేపైంది వచ్చి...'

'ఇంతకు ముందేనండి. ఇల్లు వెతకటంలో కొంచెం కష్టమన్పించినా చివరికి కనుక్కోగలిగేను.'

'చాలా సంతోషం.'

'నేను మళ్లీ తిరిగి రాత్రి రైలుకే వెళ్లి పోవాలి...'

'అంత తొందరైతే యెట్లా?!—'

'వెళ్లాలండి. తప్పదు.'

'చూడు రంగనాథం. ప్రేమ విషయాన్ని పదిక్షణాల్లో తేల్చాలంటే కష్టం. నే లోపలి కెళ్లొస్తాను.' అనేసి ఇంట్లో కెళ్లారు.

ఓ పావుగంట మాటలు చెప్పుకున్నారు. ఒకరు చెప్పేది మరొకరికి అర్థం కావడం లేదు.

'అవునయ్యా! ప్రేమ విషయం అంత తేలికగాదు. పైగా ఆ లక్షణాలన్నీ నీలో వున్నయ్. అసలు నా హస్తవాసి నీకు తెలిస్తే ఇంత తొందరపడవ్.'

'మీరంటున్నది....' ఆయనగారి ధోరణి కర్థంగాక విస్తుపోయాడు రంగనాథం.

ఎంత సేపటికీ ప్రేమ విషయమంటూ గాని శారద విషయం హెచ్చరించడేవాడే రంగనాథం ప్రశ్న.

'విషయం మీకు అర్థమైందనుకుటాను...'

'తెల్సునయ్యా. తర్వాత నాకు మాట రాకూడదు. చూడు.. ప్రేమ పిచ్చి తగ్గాలంటే తొందరపడి లాభంలేదు. కష్టమైనా అంతదూరం నుండి కావాలని వచ్చేక పిచ్చి నయం గాకుండ వెళ్తానంటే యెట్లా? నువ్వు వెడతానన్నా పోనివ్వను.'

'చంపేశారు. నాకు పిచ్చేమిటి??'

'నా దగ్గరకొచ్చే వారంతా ఇలాగే అంటారు.'

'ఇంకా నయం. విషయం తొందరగానే చెప్పేరు. తమరు పిచ్చిడాక్టర్లా. క్షమించాలి. నేను పొరపాటు పడ్డాను. వస్తానండి!' అనేసి కూర్చున్నవాడల్లా లేవబోయాడు.

బలవంతంగా కూర్చో బెడుతూ వెళ్లేందుకు వీల్లేదని నిర్బంధించాడు.

'డాక్టరుగారూ. మీకో నమస్కారం. నాకు పిచ్చిలేదు. అసలు నే వచ్చిన పనివేరు. నా దారిన నన్ను పోనివ్వండి.'

'అదేం కుదరదు. నువ్వెక్కువగా మాట్లాడి ప్రయోజన ముండదు.'

'ఇదేం ఖర్మరా బాబూ! నేరకబోయి పిచ్చాసుపత్రి కొచ్చాను.' అంటూ వాపోయాడు.

డాక్టరు కేవిధంగా తన పరిస్థితి తెలిచెప్పి నమ్మించాలో అర్థంగాక సతమతమవుతునాడు.

'చూడబ్బాయి. ఎట్లాగూ వచ్చావ్ పని పూర్తికానిదే మాత్రం వెళ్లాలని ప్రయత్నిస్తే మాత్రం జాగ్రత్త!'హెచ్చరికతో బెదిరించి నౌకరును రంగనాథానికి కావలా వుంచి బైటికెళ్లిపోయాడు.

కుడితిలో పడ్డ యెలుక సామెతైంది రంగనాథం పరిస్థితి. తప్పించుకు పారిపోదామంటే యముడిలాంటి నౌకరు కాపలా వున్నాడు. వాడు కనుక చెయ్యి చేసుకుంటే వళ్లు హూనమవుతుంది.

ఏం చేయటానికి తోచకుండా వుంది.

నౌకరు తనకేసి చూడ్డం గమనిస్తూనే వున్నాడు. మంచితనంగా వాడిని లొంగదీసుకుని కాకా పట్టయినా తప్పించుకోవాలనే నిర్ణయాని కొచ్చాడు.

చి చిన్న పకిలింపు ధ్వనిచేసి 'ఇంతకూ పేరేమిటన్నావు?' అడిగేడు.

'యెంకాయండి.'

'భేష్. ఇనుము లాంటి మనిషివి. మరి.. నువ్వూ ఓ సిగరెట్ వెలిగించుకోవా...?'

'అయ్యగారొచ్చే తోగా రాదెయ్యండి.' అనేసి రంగనాథం కాళ్ళ దగ్గర చతికిల బడ్డాడు.

సిగరెట్ పొగను రింగులు రింగులుగా వదలటం చూచిన యెంకాయి కళ్ళు

## దానిమ్మచెట్టు

పెద్దవి చేసి నోరు చప్పరించటం గమనించిన రంగనాథం 'మరొక్కటి కాల్చు' మరోటి అందించేడు.

'నాకెందుకు బాబూ బీడీలు తాగేవాణ్ణి' నసుగుతూనే అందుకున్నాడు.

'అదిసరే... అయ్యగారు నీకే మాత్రం జీతమిస్తారు?'

'యెంతండీ నా మొఖం. కూడుబెట్టి నెలకో ఇరవై ఇస్తారు.'

'ముష్టి ఇరవై రూపాయలకి ఇంత వెట్టిచాకిరీ యెలా చేస్తున్నావోయ్.'

'ఏం చేస్తానయ్యా. అంతకంటే గతి లేదు.'

రంగనాథం బుర్రలో ఆలోచన మెరుపులా మెరిసింది. జేబులోకి చెయ్యి పోనిచ్చి ఐదు రూపాయల నోటు తీసి యెటో చూస్తున్న యెంకాయి కాళ్ళ ముందు పడేశాడు.

ఓ క్షణం గడిచాక యేదో పోయినవాడిలా అటూ ఇటూ వెతకడం ప్రారంభించేడు.

'ఏందయ్యా వెతుకుతున్నారు?

'ఐదు రూపాయల నోటు అగుపించ లేదోయ్...'

కాళ్ళముందు పడి వున్న నోటు తీసి చేతికిస్తూ 'ఇదిగో నండి ఇక్కడే పడ్డాది' అన్నాడు.

'తప్పదయ్యా.. నీ దగ్గర కెట్టా వచ్చిందోయ్.. పోన్లే పాపం.. అసలే డబ్బు లేదంటున్నావా... నీ నిజాయితీకి బహుమానంగా నువ్వే తీసుకో....'

యెంకాయి ముఖం ఆనందంతో విప్పారింది. నోటు వద్దు వద్దంటూనే తీసుకుని జేబులో దోపేడు.

ఓ మారు పళ్ళు నిలుచుకొని 'మాకూ నాకో సాయం చేసి పెడతావ్?'

'చెప్పండయ్యా. చిటికెలో చేసి పెడతాను.' ఆశ్చర్యపోయినవాడల్లా లేచి నిలబడ్డాడు.

'ఏమీ లేదు. ఆకలి దంచేస్తోందోయ్.. పొద్దున్నగా పట్టి కాఫీ తాగేను. అట్లా బజారెళ్ళి టిఫినేదైనా పట్రా.. వస్తూ.. నువ్వూ పొగాకు తెచ్చుకో—అనేసి మరో ఐదు రూపాయల నోటందించేడు.

'మీరిడే వుండండి. నేనిప్పుడే చిటికెలో వస్తా.' రోడ్డు మీదికెళ్ళేడు యెంకాయి—

బ్రతుకు జీవుడామనుకున్న రంగనాథం యెంకాయి గేటు దాటడం చూచి తనూ వెక్కసముగంతో రోడ్డు మీదికొచ్చి రిక్షా మాట్లాడేడు స్టేషనుకు.

రిక్షా బయల్దేరింది.

ఓ మారు వెనక్కు తిరిగి చూసేడు.

వీధి తిరువైపులా ఇళ్ళలో వున్న దానిమ్మచెట్లు రంగనాథంకేసి వెక్కిరిస్తున్నట్లు చూశాయి. ●

## వెన్నెల పువ్వులు

చీకట్ల పొదలలో చిన్నివెన్నెల పువ్వు
లిన్ని పోవులు కోసి యెవరు పోశారో!

గగనసుందరి కబరికాభరము నిండుగా
ఇన్నిపువ్వులు చూసి యెవరు ముడిచారో!

తెల్లకల్వలవరుస తెల్ల పూవు లమర్చి
ఇంత నేర్పుగ జడను ఎవ్వరల్లారో!

ఇన్ని పువ్వులనడుమ ఈ పెద్ద పూవేమో!
ఇంత చక్కని పూవు నెవరు తెచ్చారో!

పొద్దుతిరుగుడు పువ్వు! ముద్దబంతియొ! వింత
అందాలు చిందించు అది యేమిపువ్వో!

ఆ పూవు తేనెకై ఆశించి ఆ వడును
గుండు తుమ్మెద లెన్ని క్రమ్ముకొన్నాయో!

అంతదూరమ్ములో ఆ పూవు వికసించ
వింత తీయని వలపు తెరదనిండాయో!

ఆ పూవు నా తాకే కర్పించునా—రేయి
కిలకిలా చెలిమోము కలకలాయనదా?

కలువపువ్వుల జల్లు కానుకగ నీదా?
విలువునా నా యెదద పులకించిపోదా?

తరుణి నన్నాదరించి తను కరగిపోదా?
మనసు లే అమరసీమకా తేలిపోదా?

—వక్కలంక లక్ష్మీపతిరావు

# కొత్తనటి రత్నశ్రీ



నటనా రాణించాలనే ఉత్సాహం



నాట్యంలో మంచి ప్రవేశం

కొత్త తారలకు ఇవాళ పరిశ్రమలో మంచిస్థానం ఉన్నది. వారికి చక్కటి వేషాలు యిచ్చి ఉత్సాహపరుస్తున్నారు నిర్మాతలు. పాతవారినీ, కొత్తవారినీ కలిపి కొందరు చిత్రాలు తీస్తుంటే, మరికొందరు ప్రత్యేకంగా కొత్తవారితోనే తీస్తున్నారు. పాతవారితో పాటు కొత్తవారికీ ప్రోత్సాహం నేడు పుష్కలంగా లభిస్తున్నది.

దర్శకులు శ్రీయుతులు బి. ఎ. సుబ్బారావు, వి. మధుసూదనరావు గార్ల ద్వారా సినిమాలలో పైకి వచ్చేందుకు కుమారి రత్నశ్రీకి అవకాశాలు కల్పించబడినవి. ఇటీవల విడుదలయిన డాక్టర్ ఆనంద్, చిత్రములో లేడీడాక్టరు మిస్ ప్రేమగా నటించింది. ఉత్సాహంతో యీ వేషాన్ని చక్కగానే పోషించింది.

* * *

కుమారి రత్నశ్రీ 1947 ఏప్రిల్ 4న కాకినాడ దగ్గర గల తమ్మవరంలో జన్మించింది. బాల్యం నుంచీ సినిమాలు ఎక్కువగా చూస్తూ ఉండేది. సావిత్రి, జమున లన్నా, వారి నటన అన్నా యీ అమ్మాయికి అమితమయిన యిష్టం. నటనలో వారంత కావాలనే అభిలాష, పట్టుదల ఉన్నవి.

నృత్యాలు శ్రీ వెంపటి చినసత్యం వద్ద నేర్చుకున్నది. ఓరియంటల్, భరతనాట్యం, కథకళిలో మంచి ప్రవేశం ఉన్నది. అనేక నృత్యప్రదర్శనలు ఇవ్వడం, బహుమతులు అందుకోవడం పలువార్లు జరిగినవి.

ఏ తరహాకు చెందిన వేషం తనకు లభించినా, ఆ పాత్రకు న్యాయం చేకూర్చగలననే దీక్ష, నమ్మకమూ కుమారి రత్నశ్రీకి ఉన్నవి. పాత్ర పోషణలో గల వైవిధ్యాలను గురించి ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటుంది.

మోహినీ భస్మాసుర, అందంకోసం పందెం, భక్త ప్రహ్లాద, కృష్ణావతారం, మరి రెండు తమిళ చిత్రాలలోను రత్నశ్రీ ప్రస్తుతం నటిస్తున్నది. బరువయిన భూమికలు పోషించడం అంటే రత్నశ్రీకి యిష్టం. తెలుగు, తమిళ, హిందీ భాషలు చదువనూ, వ్రాయనూ, మాట్లాడనూ వచ్చును.

చిక్కని శరీరచ్ఛాయతో సన్నగా, పొడవుగా అందంగా ఉంటుంది. ఆకర్షణీయమయిన కళ్ళు, మనపై చక్కని చిరునవ్వు లాస్యం చేసే పెదవులు రత్నశ్రీకి అందానికి అలంకారాలు.

తీరికవేళల్లో డాన్స్ ప్రాక్టీసు చేయడం, సినిమాలు చూడడం, పుస్తక పఠనం కుమారి రత్నశ్రీకి అలవాటు. నటనలో రాణించాలని, బాగా చెయ్యాలనే ఉత్సాహం, వయసు గల రత్నశ్రీ లాంటి కొత్త తారలను ప్రోత్సహించడం ఎంతయినా ఉచితంగా ఉంటుంది.



ప్రోత్సాహంతో పైకి రావాలనుకుంటున్న ఆరాటం

వ్యాసం: మోహన్‌కుమార్
ఫొటోలు: ప్రభాకర్


Roopkala
త్వరలో చూడండి
రవీంద్ర ఆర్ట్సు ప్రొడక్షన్స్
డాక్టర్ ఆనంద్
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వి. మధుసూదన రావు
నిర్మాత: డి. వి. రెడ్డి
ఆంధ్ర: రాయల్ ఫిలిమ్స్—సీడెడ్: జయలక్ష్మి—నైజాం: యస్.యన్.పి.—VIJAYA



'అక్క రాణి' లో భారతి

# చిత్రలహరి

## యస్. వి. ఆర్. ఫిలిమ్స్

### ప్రారంభం:

అక్టోబరు 15 వ తేదీ ఉదయం 11 గం. ప్రాంతాన యస్. వి. ఆర్. ఫిలిమ్స్‌వారి తొలిచిత్రం వీనస్ స్టూడియోలో ప్రారంభించారు. శ్రీమతి లీలావతి రంగారావు విఘ్నేశ్వరపూజ జరిపిన అనంతరం ఆ చిత్ర దర్శకుడు, నటుడు శ్రీ యస్. వి. రంగారావు, ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న నటీనటులను, సాంకేతిక నిపుణులను పూల మాలలు వేసి సత్కరించారు. శ్రీమతి లీలావతి రంగారావు కెమెరా స్విచ్ ఆన్ చేయగా శ్రీమతి జమున క్లాప్ కొట్టింది. మొదటి షాట్ దేవునిపై తీశారు. ఈ షెడ్యూలులో రెండురోజులపాటు పరంధామయ్య (రమణారెడ్డి) యింటి సెట్టుపైన పని జరిగింది. ఇందులో జమున, రమాప్రభ, సూర్యకాంతం, రమణారెడ్డి, రాజబాబు పాల్గొన్నారు.

### పెరిబుల్ ప్లాస్టిక్:

ఈ సెట్లో ఆ మరునాటి రోజు దర్శకుడు శ్రీ యస్. వి. రంగారావు, కెమెరామన్ కమల్‌ఘోష్, తర్వాతి షాట్‌కి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇతరుల హాల్లో రాజబాబు, రమాప్రభ, నేనూ కూచుని ఉన్నాం. సూర్యకాంతం కూర్చునే కుర్చీని చూపిస్తూ "కుర్చీ బావుంది కదండీ.... గుడ్డకాదు ప్లాస్టిక్!" అన్నది రమాప్రభ. "కాదు, పెరిబుల్ ప్లాస్టిక్!" అన్నాడు రాజబాబు. "అదికాదు, పెరిప్లాస్టిక్" అన్నాను. "మీరనుకొంటున్నదేదీ కాదు! ఇది పెరిబుల్ ప్లాస్టిక్!". అంటూ సెట్ర్‌గా వచ్చి, ఆ కుర్చీలో కూచున్నది శ్రీమతి సూర్యకాంతం. నొల్లుమన్నారు అక్కడున్న వాళ్ళంతా.


### శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న

హాస్యనటుడు శ్రీ పద్మనాభం రేఖా అండ్ మురళి ప్రొడక్షన్స్ తరఫున నిర్మించనున్న "శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న" చిత్రానికి అక్టోబరు 15 న విజయాగార్డెన్స్‌లో రెండు పాటలు రికార్డ్ చేశారు. రికార్డు చేసినవి రెండూ యుగళ గీతాలు. ఒకటి మహేశ్ జేసుదాసు పాడిన 'వెన్నెల ఉంది వేడిమి ఉంది' అనేది మరొకటి "మంగిడీలు,


మరింగిపోయా— ఓ పూలదానా" సుశీల, పిఠాపురం నాగేశ్వరరావు పాడారు. పీటూరి రాసిన యీ రెండు గీతాలకూ చక్కటి బాణీలు అమర్చి, సంగీతం సమకూర్చినది కోదండపాణి. ఈ హాస్యరస పౌరాణిక జానపద చిత్రంలో నటించేందుకు యింతవరకు పద్మనాభం, గీతాంజలి, రాజనాల, ముక్కామల, రాజ్‌బాబు, బాలకృష్ణ, రామచంద్రరావు, ఎన్నుకోబడినారు. కెమెరా: సత్యం దర్శకుడు: కె. హేమాంబరధరరావు. రచన: పీటూరి. మాటలను నవంబరు నుంచి ప్రసాద్ స్టూడియోస్‌లో ప్రారంభమవుతుందని శ్రీ పద్మనాభం చెప్పారు.

## సత్యమేజయం

కోటలో చెరసాల ప్రాంగణం. దేవరాయలు కుమార్తె మాలా. మరణశీల మధ్య ఇనుప సంకెళ్ళతో బంధింపబడి ఉన్నది. రంగనాథ నాయకుడు ఉగ్రస్వరూపుడయి ఉన్నాడు. "మా నాన్నను వదలండి" అన్నది మాలా దుఃఖిస్తూ. రంగనాథ నాయకుడు నవ్వి "ఎందుకూ కుట్రలు కొనసాగించడానికా? నా కెదురు నిలిచిన వాళ్ళందర్నీ సర్వనాశనం చేస్తాను.. చూస్తూ రెం, కానివ్వండి!" అన్నాడు కటువుగా మీసం తిప్పుతూ. అతని ప్రతిమాటలోనూ అహం, అధికారమదం ద్యోతకం అవుతున్నవి. మాలా భీత హరిణేక్షణలా బెదురుచూపులు చూస్తున్నది. తండ్రికి ఏ అపాయం వాటిల్లుతుందోనని శోకిస్తున్నది. దుఃఖంతో పూడిపోయిన గొంతును పెకలించుకొంటూ "మహామంత్రీ! మీ ప్రయత్నాలకు అడ్డు తగిలింది నేను. నాకే శిక్షయినా విధించండి. కాని మా నాన్నను వదలి పెట్టండి!" అన్నది ప్రాధేయపడుతూ. ఈ ఆమె మాటలు అతడిని కదలించలేదు. అంతలో భటులు చొరరాని ఆ ప్రాంగణంలోకి అడుగిడిన తన సఖుడు ప్రాణప్రియుడు రాజాను చూడగానే ఆమె మనసు ఆనందోద్వేగాలతో నిండిపోయింది. "రాజా!" అన్నది ఆనందాశ్రువులు కళ్ళ నుండి రాలుతుండగా.... ఇందిరా రమణా పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న సాహసోపేత జానపద చిత్రం "సత్యమేజయం' లోనిదీ సన్నివేశం. గత 18 వ తేదీ రాత్రి 8 గం. లకు శారదా స్టూడియోలో చిత్రీకరించారు. రంగనాథ నాయకుడు ముక్కామల, దేవరాయలు గుమ్మడి, మాలాగా రాజశ్రీ, రాజా శోభన్‌బాబు. వచంబురుతో



'ఆమె ఎవరు?'లో జయలలిత, జగ్గయ్య



'భూలోకంలో యమలోకం'లో రాజశ్రీ

ఆంధ్ర అంతటా సురేష్ పిక్చర్స్ ద్వారా విడుదల అయ్యే యీ చిత్రంలో శ్రీ కృష్ణప్ప ఛాయాగ్రహణం ఒక ప్రత్యేకత. దర్శకుడు: పి. వి. రామారావు బి. ఏ., నిర్మాత: టి. సుబ్బన్న.

## మోహినీ భస్మాసుర

విష్ణు భక్తుండదర్శి భస్మాసురుడు పాత మార్గ్గం ప్రారంభించాడు. తన ముద్దుల చెల్లెని బుజ్జగించబోతే అనుకోకుండా భస్మమయినది. దానితో అంతులేని దుఃఖంలో మునిగిపోయాడు భస్మాసురుడు. నారదుడు దీన్ని అవకాశంగా తీసుకుని అక్కడికి ప్రవేశించాడు. ఉపశమన వాక్యాలు పలుకుతున్నట్లు నటిస్తూ "భస్మాసురా! శివాజ్ఞలేనిదే చీమ అయినా కుట్టదంటారు. శివుడు మృత్యుంజయుడు. అతని అధికారం లేనిదే చావురాదు. కనుక, శివుడు కావాలని చేసిన పని యిది. శివుడు, విష్ణువు ఒకటే. శివుడు కూడా తారకనామమే ధ్యానంగా జపిస్తూ ఉంటాడు!" అన్నాడు నారద మహర్షి. దానితో భస్మాసురుడు రెచ్చిపోయి, యీ సంగతేమిటో శివునితోనే తేల్చుకోవాలని కైలాసానికి వెళ్ళాడు... "ప్రియాతి ప్రియమయిన నా కుమార్తెను బ్రతికించు. బ్రతకాలి! నీ ఆజ్ఞ లేనిదే చావురాదు. నిన్ను క్రతు సంహారానికి అడిగాను గాని వరం—నా కుమార్తెను పాత మార్చుకోవడానికి కాదు!" అన్నాడు. పరమ శివుని వదనంలో ప్రశాంతత తాండవమాడుతున్నది. చిరునవ్వు లాస్యం చేస్తున్నది. మెల్లగా యిలా అన్నాడు: "చనిపోయిన వాళ్ళు బ్రతికిరావడమన్నది సృష్టికే అతీతమయినది. ఇనక యిది జరిగిన పని!" అని. భస్మాసురునిలో ఉద్రేకం కట్టలు తెంచుకున్నది. "అయితే నీ అంతే చూస్తాను!" అన్నాడు కసిగా. అతడివల్ల తనకు రాబోయే ప్రమాదాన్ని గమనించి పరమ శివుడు గాభరాతో ముందుకి లంఘించాడు. ఇది బి. ఏ. యస్. ప్రొడక్షన్స్‌వారు రసవత్తరంగా రూపొందించిన "మోహినీ భస్మాసుర" చిత్రంలోనిది. భస్మాసురుడు యస్. వి. రంగారావు, నారదుడు బాలయ్య, శివుడు రామకృష్ణ. పద్మిని, కె. రఘురామయ్య, ధూళిపాళ సత్యనారాయణ, అనూరాధ, కళ్యాణి మిగిలిన ముఖ్యపాత్రధారులు. పద్మనాభం, రమణారెడ్డి, అల్లు రామలింగయ్య, తమిళ హాస్యనటుడు నాగేష్— అతిథులుగా యిందులో కనిపిస్తారు. నిర్మాత, దర్శకుడు: బి. ఏ. సుబ్బారావు.

—మోహన్ కుమార్

# చిత్రలహరి



"పతంమేజయం"లో రాజశ్రీ

చిత్రసమీక్ష:

## ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్

వీనుల విందైన సంగీతాన్ని చక్కని కథను కలిపి వినోదాత్మకంగా రూపొందించిన టాడ్—ఏవో, డీలక్స్ కలర్ ఆంగ్లచిత్రం 'ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్'.

ట్వెంటియత్ సెంచరీ ఫాక్స్ వారిచే తయారు చేయబడిన ఈ చిత్రంలో సంగీతానికే కాకుండా మిగిలిన సాంకేతిక విషయాలకు కూడా ప్రాధాన్యత యివ్వబడింది. చక్కని ఛాయాగ్రహణం, ప్రతిభావంతమైన దర్శకత్వం ఈ చిత్రంలో ద్యోతకమవుతాయి. వాటికి మరింత వన్నె తెచ్చేట్లా జూలీ ఆండ్రూస్, క్రిస్టఫర్ ప్లమ్మర్‌లు అద్భుతమైన నటనను ప్రదర్శించారు.

చిత్రానికి సంగీతదర్శకుడు రిచర్డ్ రోడ్జర్స్, దర్శకుడు: రాబర్ట్ వైస్. ప్రస్తుతం మద్రాసులోని సఫైర్ (పికంపీ) థియేటర్‌లో ఈ చిత్రం ప్రదర్శింపబడుతూ ఉంది.



"శ్రీమతి"లో గీతాంజలి



"ప్రేమలో ప్రమాదం"లో జయంతి, రామకృష్ణ



"శ్రీమతి"లో వాసంతి

# పుస్తకాలు

## ప్రాణులు - ప్రభావము

బ్లూక్‌వర్త్, ఎండర్స్ రాసిన 'Nature of Living things'' అనే పుస్తకాన్ని, డా. గాలి బాలసుందరరావుగారు ఎంతో శ్రమతో తెనిగించిన, ''ప్రాణులు—ప్రభావం'' పుస్తకం చక్కగా ఉంది. చదవాలనీ, జ్ఞానం సంపాదించాలనీ అనుకొనే వాళ్ళందరు చదవదగినది. శాస్త్రీయ విజ్ఞానం మనభాషలో అరుదుగా ఉంది. విజ్ఞాన రంగం, సర్వతోముఖంగా వ్యాప్తి చెందుతున్న ఈ రోజుల్లో, మనభాషలో ఇంకా ప్రాథమిక విషయాలనే తెలుసుకోగల్గుతున్నాము. ఈ పరిస్థితుల్లో పుస్తకాలు అందరూ చదవగల్గే రీతిలో, చౌకగా దొరకాలి. పాఠకుల్లో అవి ఆసక్తిని కూడా కల్గించాలి. దీనికి తోడు పాఠకులు కూడా ఆ ఆసక్తిని పెంపొందింప చేసుకోవాలి. ఈ పుస్తకం ఆ ఆశయాల్ని కొంతవరకు నెరవేర్చిందని భావించవచ్చు.

రచయిత, డా. బాలసుందరరావుగారు, ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకు సుపరిచితులు. వారు ప్రఖ్యాత వైద్యులే కాకుండా ''శరీర ధర్మకాండ'' మీద, అనేక వ్యాసాలు రాసి, పాఠకుల విజ్ఞానాన్ని పెంపొందించారు. వారు కొంత సాహసంతో జంతుశాస్త్రం మీద కూడా పుస్తకాలు రాస్తున్నందుకు అభినందిస్తున్నాను.


ఇక పుస్తక విషయంలో నాకు తోచిన విషయాలు రాస్తాను. ఇవి సరిచేసుకుంటే పాఠకులకు ఇంకా ఆసక్తి జనకరంగా ఉంటుందని భావిస్తున్నాను. కొన్నివిషయాలు జంతుశాస్త్రానికే అన్యాయం చేసాయి. రచయిత వీటిని సహృదయంతో స్వీకరించి అవకాశం కల్గినప్పుడు సవరిస్తారని ఆశిస్తున్నాను.

1. పేరు విషయం. ''ప్రాణులు—ప్రభావము'' అన్నది మాతృకకున్న పేరుకు సరియైన అనువాదంకాదు. కాగా పుస్తకంలో చర్చించిన విషయానికి తగిందికాదు. బదులుగా ''ప్రాణులు—ప్రకృతి'' అంటే సరిగా ఉంటుంది. ''ప్రభావము'' అన్నప్పుడు దాని ఆశయము విస్తృతమవుతుంది. అనేక ఇతర విషయాలు ప్రస్తుతం పుస్తకంలో ఉన్న విషయాల ప్రాముఖ్యాన్ని తగ్గించి చర్చించవలసి వస్తుంది.

2. ఉపోద్ఘాత ప్రారంభంలోనే ''...చదవాలనే అభిమానం కలవారు కూడా రెండు మూడు పేజీలు చదవగానే.. అవి మానివేసే రీతిగా...'' ఉండకూడదని అంటూ రాసారు. ఇది నిజమే అయినా పారిభాషిక పదాల నుంచి మనం పూర్తిగా తప్పించుకోలేము. కాని తక్కిన పదాలు, వాక్యాలు సరళంగా ఉండాలి. ఈ పుస్తకంలో శైలి, ఈ విషయంలో కొరవడింది. సంస్కృత పదాలు, గంభీర పదాలు చాలా ఉన్నాయి. సామాన్యులు వాటి అర్థం (పారిభాషిక పదాల విషయంలో కాదు) ఏమిటా అని తడువుకోవలసి వస్తుంది ఉదాహరణగా, ''సూర్యాంవశ్యములైన'', ''పరిసార్వ పరిస్థితులు'', ''నిసుగులు'' మొదలైనవి. ఇలాటివి సరళంగా ఉంటే పాఠకులకు మరికొంత సులభంగా అర్థమయి, పఠనం ముందుకుపోతుంది.

3. బొమ్మలు అనేకం ఉన్నాయి. అవి ఎంతో ఉపయోగకరమైనవి. చక్కగా, రాసారు. కాని ఏ కారణంవల్లనో వివరణ ఇంగ్లీషులో ఉంది. దీనివల్ల అనేకమంది తెలుగు పాఠకులకు వీటి ఉపయోగంపోతుంది. వచ్చేసారయినా తెలుగులో వివరణ ఇస్తారని ఆశిద్దాం.

4. సాంకేతిక పదాలు యథాతథంగానే చాలమట్టుకు ఇచ్చారు. ఇది తప్పదు కూడా.




కాని కొన్నిసందర్భాల్లో మొప్పలకు "గిల్" అని, బొద్దింకకు 'కాక్‌రోచ్' అని అనవసరంగా వ్యవహరించారు. పైగా ఫైలమ్, క్లాసు మొదలైన పదాలకు పరస్పర విరుద్ధంగా అర్థాలు రాసారు. దీనివల్ల పరిస్థితి కొంత చిత్రంగా ఏర్పడింది... ఉదాహరణగా చూడండి. ఉపజాతులు (Species), ఉపజాతులు (Genus), ఉపజాతి (Sub—Kingdom,) జాతులు (ఫైలం), జాతి(కింగ్‌డమ్) తెగలు, (Genus), జీనస్ (శాఖ) గణములు (Species), స్పీషిస్ (వర్గము) మొదలైనవి!

5. ఇటువంటి ప్రామాణిక శాస్త్ర గ్రంథాల్లో ఈ క్రింది పదాలు, వాక్యాలు లాటివి చూడడం బాగుండదని నా అభిప్రాయం. ''పేకులాడడం'',(239)''కళయిక నానాగగ్గోలుగా జరిగి'' (234), ''మస్తుగాతిని తెగబలిసేవి, ''ఫలవంతము కాగానే విజృంభిస్తుంది'' (197), ''స్థనములు తమ పాలను పాపాయి నోటిలోకి పంపుతవి''(210) ఇలాటివి ఇంకా ఉన్నాయి!

6. అనువాదంలో కొన్నిపదాలు అసలు అర్థానికి దూరంపోయాయి. వాటిలో కొన్ని ఉదాహరణలు : Sexual అనే పదానికి సంబంధించి, 'జాతి' పదం వాడారుజాత్యమో, అజాత్యమో (Sexual or asexual), జాత్యంగములు (Sexual organs) జీవకణములు (Sexual cells). తరువాత Population కు ఈ సందర్భంలో ప్రజలు సరియైన అనువాదం కాదు. Segmented కు, ఖండఖండములుగా ఛేదిత, బహుభాగాత్మక శరీరనిర్మాణము, కూడా సరియైన పదాలు కావు. అలాగే, మాంసాహారులు (Cernivora), నరాశయము (Nervous system), గండుమీనులు (Dolphins) పూర్వదంతములు (Premolars) పరీహార శాస్త్రజ్ఞులు (Parasitologists) ఇంకా ఎన్నో ఇలాటివి సరియైన అనువాదాలు కాదు. జాతిభ్రష్టులు, గోత్రాభివృద్ధి కూడా ఈ మాదిరివే.

7. క్రిమి, కృమికి వేరువేరు అర్థాలు చెప్పారు. క్రిమి అంటె కంటికి కనిపించనిది (సూక్ష్మజీవి,) కృమి అంటె కంటికి కనిపించేది అన్నారు. ఇది మనభాషను బట్టిగాని, శాస్త్రీయంగా కాని, ఉచ్చారణ బట్టిగాని వీలుపడనిది. అలాగే Hibernation కు

Aestivation కు వ్యతిరేకం అన్నారు: అది కూడా సరికాదు.

8. కొన్నిచోట్ల అచ్చు పొరపాట్ల వల్ల అర్థాలు, విశదం కాకపోవడమో, వేరు అర్థాలు రావడమో జరిగింది. కొన్ని శాస్త్రీయంగా కూడా పొరపాట్లు. పత్రికలో ఎలా ఉన్నాయో, దాని అర్థం మారిందో ఏమో. ఇవి చాలా ఉన్నాయి. కొద్దిగా రాస్తాము. వీటి సందర్భం, సబ్జెక్టులో పరిచయం ఉన్నవారికి బాగా విశదం అవుతుంది.

1. కుందేలు వంటి స్తన్య జంతువులు స్థిరంగా రక్షపొందడానికి......

2. పక్షులు పాములు...సకశేరుకములు... వాటి శరీరాంతరాళములు నిండా ఏకజీవకణ శరీరులైన ఆదిమజీవులు, పాములు..

3. స్పాంజి జాతివృక్షములు.

4. ఎంటిరాన్ అంటే ప్రేగు.

5. ఈ జాతి జీవులను "మొలస్కా" అంటారు... వీటికే చెందినదయిన నక్షత్ర మీనము (Star fish)......

6. సంధి పదజాతికి... కళ్లలో కీళ్లుంటాయి........

7. కార్నికల్ అనే సత్తుజాతి జంతువులు.....

8. సముద్ర పక్షుల మలమును 'గ్వానో' అంటారు.... లక్షలాది పిల్లలు...ఈ దివ్య ప్రసాదమును గుమికూడి తెగదింటవి.

9. పక్షులూ, సకశేరుకములు... ఉష్ణ రక్తమును కలిగినవి.

10. పురాతన కాలపు వృక్ష, జీవ శరీరములు (Flora and Fauna)

11. ఈనాడు గుండ్రపాములు ఒక్క వాయుమండలములో తప్ప... ఈనాడు ప్రాణులన్నిటిలో సరీసృపములే (పాములు) అధికసంఖ్య గలవిగా ఉన్నది. ఒక్క ఎడారి ప్రదేశములలో తప్ప మిగతా జలభూ....

12. అందుకనే మన జీవజాతిని వెర్టె బ్రాటా అనకుండా కార్డేటా అనవలసి వచ్చింది. కార్డేటాకు చెందిన జంతువులకు వెన్నెముక ఉండదు.......

13. తర్వాత దాని నోటి దగ్గర మీసో జోరం అనే రెండవ జీవకణముల పొర.....

14. జీర్ణనాళము దీనినే ఏలిమెంటరీ కెనాల్ అంటారు—ప్రధానంగా మీసోడెరం నుండి ఏర్పడింది...

15. మహాడువచ్చని రంగుగా ముడతలు

# పుస్తకాలు

పడ్డ ఆకుపచ్చని శరీరగింజలు...(ఈ ప్రయోగ ఫలితాలు తప్పుగా రాసారు.)

ఇంకా ఇలాటివి ఉన్నాయి. భాష ఎలా ఉన్నా అశాస్త్రీయంగా గ్రంథ విషయాలు ఉండడం మంచిదికాదు. ఇటువంటి పొరపాట్లన్ని పుస్తకం నుంచి తీయడానికి ప్రయత్నించి, పాఠకులకు రక్తి కల్గించేట్లు చేస్తారని ఆశిస్తున్నాను.

—జమ్మి కోనేటిరావు.

## పలనాడు

పద్య కావ్యము. రచన: శ్రీ బెల్లంకొండ సూర్యప్రకాశరావు, క్రౌను 86 పుటలు. వెల: 2 రూ. ప్రాప్తిస్థానం: శ్రీ బెల్లంకొండ సూర్య ప్రకాశరావు, నాగార్జునసాగర్.

'పలనాడు' అనే పేరు గల యీ పుస్తకంలో సుప్రసిద్ధమైన పల్నాటి వీరుల గాథ సంగ్రహంగా కూర్చబడింది. ఈ కథను శ్రీనాథమహాకవి మొదలు కొని యిప్పటి వరకూ ఎంతో మంది కవులు గద్య కావ్యాలుగను, పద్య కావ్యాలుగాను, గేయాలుగానూ, నాటకాలుగానూ కూడా రచించి ఉన్నారు. రామాయణ మహాభారతాలవలె ఇది కూడా తెలుగుదేశంలో బహుళ ప్రచారాన్ని పొందిన యితివృత్తం.

దీని పీఠికలో శ్రీ స్ఫూర్తిశ్రీ పలనాటి యుద్ధ గాథను సంగ్రహముగా ఇచ్చి, ఆ యీ చిన్న పుస్తకములో విభిన్న సన్నివేశాలతో నాటక పద్ధతిలో ఎలా కూర్చబడినదీ వివరించారు. పీఠిక చివరి పేరాలో "ప్రతి సన్నివేశమును రసానుకూలమగు వాతావరణమును సృజించుకొనుట కవి కర్తవ్యము. అట్టిది ఖండకావ్య విషయమున కష్టసాధ్యము. అయినను శ్రీ సూర్యప్రకాశరావుగారు తమ శబ్దార్థ చమత్కృతి సాహాయ్యమున, భావనా సామర్థ్యమున ఆ యౌదాత్త్యము సంతరించి పెట్టిరి." అని కవిగారియొక్క రచనా వైశిష్ట్యాన్ని మెచ్చుకున్నారు. ఇందలి ఛందో వ్యాకరణ విషయాలను గురించి ప్రస్తావిస్తూ "ఛందో వ్యాకరణ విషయమున అందు అవాంఛనీయమైన సడలింపు కొంత కని పించుచున్నది. దానిని పరిహరించుట యుక్తము. దోషము లేకుండుట ఉత్కృష్టకు హేతువు కాక పోవచ్చును. దోషము లేనంత మాత్రమున ఒక వ్యక్తిని గొప్పవాడని యనము, ఒక గొప్పవాని యందున్న దోషము వాని యపకర్షకు హేతువగుట లోకసిద్ధము. కావ్య లోకమున గూడనంతే!" అనుచు ఇందులోని కొన్ని దోషాలను చూపారు.

ఈ పుస్తకాన్ని ఆమూలాగ్రంగా పరిశీలిస్తే, రచయితకు రచనా పటిమ వున్నట్లు తెలుస్తోంది. కాని గ్రంథ రచనకు అది మాత్రమే కాకుండా తగిన భాషాజ్ఞానం, వాఙ్మయంలో తక్కువ ప్రవేశం, రచన కవసరమైనంత ఛందో వ్యాకరణాది పరిజ్ఞానం కావాలి. అవి యీ రచయితలో తక్కువగా కానవస్తాయి. శ్రీ స్ఫూర్తిశ్రీ చూపినవే కాకుండా ఎన్నో లోపాలు స్థూలదృష్టికి ఇందు గోచరమవు తున్నవి. కథారంభంలోనే అలరాజు, బాలచంద్రుల వాగ్యుద్ధమూ, ద్వంద్వ యుద్ధమూ తగినంత కారణం లేకుండానే కూర్చబడినవి. అవి యేవిధంగానూ కావ్యానికి ఘనత కూర్చలేవు. అవి లేకుండా ఉంటే ఎంతో మేలు.

'దేవళమ్మది' అనే దానికి బదులు 'దేవలమ్మది' 'పిలిచిన — అనడానికి 'పిలచిన' 'కర్మముకాలె' అనుటకు 'ఖర్మముకాలె' అని వుండుట అచ్చు తప్పులేమో అని సర్దుకోవచ్చును. కాని 'నిన్ను కీర్తించిన, నిన్ను పూజించక' అనుటకు బదులుగా (పుట 1) 'నిను కీర్తన సేసిన, నిన్ను పూజ సేయని రింపక అనడమూ, 'నా జీవితము ధన్యమయ్యె, ప్రణుతు లర్పించుకొనెను. అనడానికి మారుగా 'నా చరితము ధన్యమయ్యె, ప్రణుతులు పలుకు కొనెను (పుట.2) అనడం సరిగా లేదు. పద్యాలు కుదరడానికి యీ మార్పులు వచ్చినట్లు కానవస్తుంది. ఈ రీతినే క్రిందివి కూడా సరిగా లేవని గ్రహించవచ్చు.

పు. 7. జాగొనరించుకుంటిమన్. (జాగొనరించుకుంటిన్ అనుటకు) పు. 10. నూరేండ్లనుండె (నూరేండ్లనుండి అని భావమేమో!) పు.11 దండశ్వరమాధరేంతునిన్—అనగా అభిప్రాయము? 15 పొంసత్వముల (పుంస్త్వముల— అనుటకు పు. 19 'నిజాజ్ఞను చాటెడువాడొకరుండులేడు. (సత్య సత్యములను వెల్లడించువాడు లేడనుటకు.) పు. 21 పలారము (ఫలహారము) పు. 23 'మహాడు పంపలకడిగిన వాడికయు' (అడిగిన వానికి— అని యుండవలెను. ఇట్లు మార్చిన యిడల యతి భంగము) 26 పు. 'అభ్యంతరమానతిక (అభ్యంతరము చెప్పక) పుట. 36 'రాజాసదా, ప్రజాలదా? (రాజాదా, ప్రజలదా? అని అభిప్రాయమేమో!) 39. 'ఇతడేమిటన్ మనమయ్యె?' (ఇతడెట్లు మరణించెను?) న్యాయమిదేనా? (న్యాయమేమి? సమణి సలియేనా?) పు. 47. సంధి యుద్ధము సంధి — అనుటకు అర్థమేమి?) పు.52 స్వతంత్రమునకై (స్వాతంత్ర్యమునకై) పు. 54. అరివైరులు (పునరుక్తపదము) పు.67 ప్రాణముండిన బలిసికు బాగుపడును. (ప్రాణాలుంటే బలుసాకు తినియైనా బ్రతుక వచ్చుననేది సామెత. ఆ అభిప్రాయాన్ని పై వాక్యం వెల్లడించలేదు.) ఇలాంటివింకా లేకపోలేదు.

పు. 17 'ఉన్నదిటుల నక్కలు కిన్నమదాను' కెంతో భంగం! పు. 21. జయుతు మలిదేవ!'— సంబోధనలో మధ్యమ పురుష ఉండడం వల్ల 'జయ' అనవలెను. 'జయుతు' ఉండకూడదు. పు. 75 'వినిపెకుపుమ, బ్రహ్మన ఎదుటవాడు' యతి తప్పినది.

"నాటకవిన్యాసంలో నొర్చిన 'పలనాడు' లోని 'అపార్థాలని చక్కగా సరిదిద్ది పరిష్కరించిన శ్రీమాన్ ధనకుధరం వేంకటాచార్యులవారికి నా కృతజ్ఞతాపూర్వక నమస్సులు' అని రచయిత కృతజ్ఞత చెప్పుకున్నారు. కాని యిందులో చాలా 'అపార్థాలు' అలాగే ఉండి పోయాయి, ఎందుచేతనో?

రచయిత భాషావాఙ్మయాల్లోనూ, లక్షణాల్లోనూ పరిశ్రమచేసి, రచనలు సాగిస్తే మంచి పుస్తకాలు వ్రాసే అవకాశం ఎంతయినా ఉన్నది.

— ఆంగీరస

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S.Sambhu Prasad.